# అలనాటి ఆణిముత్యాలు



సంకలనం :

**శ్రీమతి ముట్లూరు లలితపద్మజ్యోతి**

దేవీ! నీవు పురాణశక్తివి!
భవద్దివ్య ప్రభావంబు, మాయా విశిష్టాత్మ
గ్రహింపనేర కటులన్య భ్రాంతి వర్తించితిన్
గావంగాదగు నీదు భక్తుల కరుణన్
గాయత్రి సావిత్రియున్ నీవే ఆత్మవటంచు
నేడెరిగితిన్ నిక్కంబు కాత్యాయనీ !!

*       *       *

అమ్మ! పరేశ శక్తి! పృథగాత్మ ధరించె విసృష్టి
నాద రూపమ్మున వాణియయ్యె!
విభవంబున ఇందిరయయ్యె!
భోగభాగ్యమ్మున గౌరియయ్యె!
పరమామృత మూల తపస్వరూప
చోద్యంబున సర్వహేతు ఉమయయ్యె!
తదంబ భజింతు నిత్యమున్

# అలనాటి ఆణిముత్యాలు

*సంకలనం :*

**శ్రీమతి ముట్లూరు లలిత పద్మ జ్యోతి**

ప్రథమ ముద్రణ : 2012

ప్రతులు : 100

వెల : అమూల్యము

ప్రాప్తిస్థానము :

**శ్రీమతి ముట్లూరు లలితపద్మజ్యోతి**

C/o. **శ్రీ ఆకుండి నారాయణమూర్తి**

49-34-5, ఫ్లాట్ నెం. 301,

గీతా మేన్షన్స్ - 2, విశాఖపట్నం - 530 016.

ఫోన్స్ : 0891-2556960, 9948094043.

ముద్రణ :

ఎక్సేలియన్ ప్రింటింగ్ స్కూల్

43-11-24, సుబ్బలక్ష్మీనగర్,

విశాఖపట్నం - 530 016.

☏ 0891 - 2747320, 984 807 5132.

# ముందు మాట

మన పూర్వీకుల అసంఖ్యాకమైన అపురూప భక్తి ప్రసూనాలలో కొన్నింటిని సేకరించితిని. ఒక్కొక్క ప్రసూనము ఒక్కొక్క ముత్యమే; ఒక్కొక్క మాణిక్యమే.

సంప్రదాయ గృహిణులు వేకువ జామునే లేచి భగవంతుని మేలు కొలుపుతూ పాడుకొనే పాటలు, ఏకాదశి, ద్వాదశి లాంటి పర్వదినాల్లో పాడుకొనే భజన గీతాలు, నిత్యపూజలో పాడుకొనే స్తోత్రాలు, శివరాత్రి, వైకుంఠ ఏకాదశి లాంటి మహా పర్వదినాల్లో స్తుతించే గోవింద, పరమేశ్వర నామావళులు మంగళ హారతులు– ఇలా అనేకం.

వెలకట్టలేనిది యీ అమూల్య సాహిత్యం. భగవంతుని భక్తిలోని మాధుర్యం విని ఆనందించాలే కాని మాటలతో చెప్పలేము.

బుఱ్ఱకథ అన్నది యీ రోజు ఇంచుమించు అస్తమించిపోతున్న కళ. ఈ కాలం వారికి బుఱ్ఱకథ అంటే ఏమిటో, దాని అందమైన సంగీత, సాహిత్యాలు, కమ్మని రాగం, పాడే తీరు, పాడేవారి వేషధారణ, వారి వాద్య పరికరాలు, శ్రోత లను తన్మయులను గావించే విధానం తెలియదు.

గత అర్ధశతాబ్దం వరకు తెలుగు జాతిని పరవశింపజేసిన యీ విశిష్ట కళను అంతరించి పోకుండా నావంతు చేస్తున్న చిన్న ప్రయత్నమే యీ 'గయోపాఖ్యానం', 'భగవద్గీత బుఱ్ఱ' కథలు. భగవద్గీతను బుఱ్ఱకథ రూపంలో హాయిగా పాడుకొని గీతాపారాయణ చేసిన ఫలితాన్ని పొందవచ్చును.

మా అమ్మమ్మ (ఓలేటి రమణమ్మ) పాడుకొనే యీ పాటలు నా మనసుపై ఎంతో ప్రభావాన్ని చూపాయి. ఒక్క "గుమ్మడి పాట" చాలు, మనమే యశోద, మన బిడ్డే గోపాలకృష్ణుడు అన్నంత ముద్ర వేస్తుంది.

ఈ రోజు మనమంతా పూర్వపు సంప్రదాయాన్ని, ఆనాటి పాటల్ని, "అట్లతద్ది" వంటి ఆహ్లాదకరమైన నోములని మరచి పోతున్నామన్న బాధ మనందరికీ ఉన్నది. ఈ బాధను కొంచెమైనా ఉపశమింప చేసుకోవాలన్న తాపత్రయమే యీ చిన్న ప్రయత్నం.

ఇందులో అలనాటి పాటలే కాక మా అమ్మగారు (ఆకుండి శకుంతల) తన పిన్న వయసులో సేకరించి నేర్చుకున్న పాటల్ని కూడా చేర్చటం జరిగింది.

మా అమ్మ, అమ్మమ్మల తియ్యటి జ్ఞాపకాలను యీ చిన్ని పుస్తక ప్రచురణ ద్వారా నిలుపుకొనుటకు, మా పిల్లలకు నేర్పించుటకు ఉద్దేశించబడినది. మా అమ్మ అమ్మమ్మల కివే నా జోహార్లు. ఇందుకు సహకరించిన వారందరికీ సాదర ప్రణామములు.

డల్లాస్, U.S.A. **ముట్లూరు లలిత పద్మజ్యోతి**

23-3-2012

**గమనిక :**

*ఈ పుస్తకంలోని పాటలు, బుఱ్ఱకథలు రాగయుక్తంగా నేర్చుకొన ఆసక్తి కలవారు ఈ వెబ్ సైట్‌ను www.sanskrutionline.com చూడవచ్చును.*

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | మేలు కొలుపులు | ......... | 7 |
| 2. | భజన గీతములు | ......... | 12 |
| 3. | మానస పూజ పాటలు | ......... | 25 |
| 4. | అవతారముల పాట | ......... | 29 |
| 5. | గుమ్మడి పాట | ......... | 30 |
| 6. | భక్త రామదాసు కీర్తనలు | ......... | 34 |
| 7. | శ్రీ వేంకటేశ్వర దండకము | ......... | 37 |
| 8. | గోవింద నామాలు | ......... | 38 |
| 9. | శ్రీరామకృష్ణ స్తోత్రమణి రత్నమాల | ......... | 40 |
| 10. | శ్రీ పరమేశ్వర స్తవ రత్నమాల | ......... | 42 |
| 11. | గయోపాఖ్యానము | ......... | 47 |
| 12. | భగవద్గీత | ......... | 75 |
| 13. | మంగళ హారతులు | ......... | 118 |
| 14. | తులసి పాట | ......... | 126 |
| 15. | తులసి స్తోత్రము | ......... | 127 |

# 1. మేలుకొలుపులు

(1. కేశవాది నామములతో)

1. కేశవ యని మిమ్ము వాసిగ భక్తులు వర్ణింపు చున్నారు లేరా!
వాసవా వందిత వసుదేవు నందనా! వైకుంఠ పురవాస లేరా,
॥ కృష్ణా తెల్లవారవచ్చేను ॥

2. నారాయణ మిమ్ము నమ్మిన వారికి కరుణ బ్రోవవేగ లేరా!
శరణన్న విభీషణుని గాచి నట్టి బిరుదు నీకున్నది లేరా! ॥ కృష్ణా తె ॥

3. మాధవ యని మిమ్ము యాదవులందరు మన్నింపు చున్నారు లేరా!
మందర గిరిధారా మణి భూషానాధుడ సుందర కారుడా లేరా!
॥ కృష్ణా తె ॥

4. గోవిందా యని మిమ్ము గోపిక లందరు గొల్లవాడందురు లేరా!
చల్లని చూపుల తెల్లని నామము నల్లని నా స్వామి లేరా ! ॥ కృష్ణా తె ॥

5. విష్ణు రూపముచేత విభవము తెలియగ విష్ణుస్వరూపుడ లేరా!
దుష్టుల సంహారించి దురితము లెడబాపుదీనదయాత్పర లేరా! ॥ కృష్ణా తె ॥

6. మధుసూదన లేరా! మగువలతో కూడి! మరిచి నిద్రించేవు లేరా!
అతివెల కందరికి ఐదోతనమియవాలి ఆనందనందన లేరా! ॥ కృష్ణా తె ॥

7. త్రివిక్రతి వినుతమ చక్రమనోహర చక్రతీయుధార లేరా!
శుక్రాది గ్రహములు సుందరచూపులు చూడగోరున్నారు లేరా!
॥ కృష్ణా తె ॥

8. భూమేశుడవని భూదాన మడగిన పుండరీకాక్షుడ లేరా!
క్రమమొప్ప వామన నామము దాల్చిన వామనావతార లేరా! ॥ కృష్ణా తె ॥

9. శ్రీధర, గోవింద, రాధా మనోహర, యాదవ కుల తిలక మేలుకో!
రాధా వధూమణి రాజిల్కా నంపింది పొడచూతువుగాని మేలుకో! ॥ కృష్ణా తె ॥

10. హృషీకేశ భూమందు ఉత్తము లందరు వచ్చినిలచున్నారు లేరా!
వచ్చిన వారికి వరము లియవాలి వసుదేవ నందన లేరా! ॥ కృష్ణా తె ॥

11. పద్మనాభలేరా! పద్మనాభుల కూడి బాగాదులడిగేరు లేరా!
పరమపావనమైన తారక నామము కోరిక దొరికిందిలేరా! ॥ కృష్ణా తె ॥

12. దామోదర నీ నామమే గతియని దాసులొచ్చున్నారు లేరా!
కశ్యస్వరూపుడ ఖగరాజ గమనుడ కరుణ కటాక్షుడ లేరా!॥ కృష్ణా తె ॥

13. స్వామి నీదు సంకర్షణ నామమే గతియని సురలు దాల్చి నారు లేరా !
నీ దివ్య భువనములు మంగళంబులు వెలుగు సంగీతంబులు పాడలేరా
॥ కృష్ణా తె ॥

14. వాసుదేవ భక్త వనజన పోషక వసుదేవ నందన లేరా!
నందనందన లేరా! బృందావనమందు సంచరించవలె లేరా!
॥ కృష్ణా తె ॥

15. ఖర్జూరఫలములు కాళింది తెచ్చింది కానుక లియవాలి లేరా!
ఖర్జూర ఫలములు కానుక లియవాలి ప్రద్యుమ్న నాభుడ లేరా! ॥ కృష్ణా తె॥

16. అనిరుద్ధయని నిన్ను అబ్జభవాదులు అనుసరింప వచ్చె మేలుకో !
అండజ వాహన అబ్దిసంహరణ దర్భశయన వేగ మేలుకో ॥ కృష్ణా తె ॥

17. పురుషోత్తమ లేరా పుణ్యచరిత్రము భూమెల్ల వెలసింది లేరా!
మిత్రబింద నీకు ఉత్తరము వ్రాసింది ఉత్తరము చూడవాలి లేరా!
॥ కృష్ణా తె ॥

18. అధోక్షయ లేరా అఖిలజంతువులకు ఆహారమియవాలి లేరా!
అఖిల జంతువులకు ఆహారమియవాలి ఆనందనందన లేరా!
॥ కృష్ణా తె ॥

19. నారసింహ లేరా! నాగకన్యక లొచ్చిరి! నాతుల రక్షింప లేరా!
పద్నాల్గు భువనములు పాలింప వేళాయే! వేళాలాయెను వేగలేరా!
॥ కృష్ణా తె ॥

20. అచ్యుతయని నిన్ను సత్యముగ వ్రతవిధులు కొనియాడ వచ్చిరి మేలుకో!
పచ్చని చేలమూ అచ్చంగ దాల్చిన లక్ష్మీమనోహరా మేలుకో ! ॥ కృష్ణా తె॥

21. జనార్ధన లేరా! జగతిలో వార్తలు జనులంతా చెప్పవచ్చిరి లేరా!
రుక్మిణి దేవమ్మరుక్క వ్రాసింది రుక్క చూడవాలి లేరా! ॥ కృష్ణా తె ॥

22. ఉపేంద్ర లేరా! ఉవిదలతో కూడి ఉచితము కాదింక లేరా!
నీదివ్య భువనములు మంగళంబులు వెలుగ సంగీతంబులు పాడలేరా!
॥ కృష్ణా తె ॥

23. హరిలేరా మేల్కోర! అఖిల పాంచాలికి ఆపద వచ్చింది లేరా!
పాంచాల్ని రక్షించి పాండవుల్ని కరుణించ వేళాలాయెను వేగలేరా!
॥ కృష్ణా తె ॥

24. శ్రీరామయని మునులు స్థిరభక్తితో మిమ్ము సేవించుచున్నారు మేలుకో!
తాటకీ సంహార ఖరదూషణాంతక కాకుత్సకుల రామా మేలుకో !
॥ కృష్ణా తె ॥

25. తెల్లవార వచ్చె దిక్కులు తెలుపొందె నల్లని నాస్వామి మేలుకో!
వేళాయె గోవుల మందకు పోవలె గోపాలబాలుడా మేలుకో !
॥ కృష్ణా తె ॥

26. రామకృష్ణ లేరా! లక్ష్మితో మేల్కాంచి జలకములాడవాలిలేరా!
ఉదయక బింబము ఉదయము లాయెను వైకుంఠపురవాస లేరా!

॥ కృష్ణా తె ॥

* * *

## 2. శ్రీ సీతారాముల నామములతో

వైకుంఠవాసుడా వరలక్ష్మివల్లభుడా! సీతాసమేతుడా! మేలుకో ॥

వాల్మీకి మునులంతా నీదరిశనము కోరి నిరీక్షించి యున్నారు మేలుకో ॥

అత్రి వశిష్టాది మునులు మీకృపగోరి పాత్రులై యున్నారు మేలుకో ॥

వెల్లటేనుగు వచ్చి వాకిట యున్నాది నల్లని నాస్వామి మేలుకో ॥

కల్లాకాదుర జగము లెల్లా ఏలెడు రఘువల్లభ యికనిద్ర మేలుకో ॥

పరమ భక్తులు నిన్ను ప్రార్థించుచున్నారు । పన్నగాధిపతల్ప మేలుకో ॥

తూరుపు దిశయంత తెలుపెక్కియున్నాది భానుడుదయించెనె మేలుకో ॥

దేవేంద్రాదులు దేవతలందరు తెలివొందిరి స్వామి, మేలుకో ॥

రాజ్యాభి రాముడా! రాజీవదళనేత్రా॥ రఘురామ చంద్రుడా మేలుకో ॥

పుత్రుల సతితోను పుండరీకాక్షుడా! పురుహూత మిత్రుడా మేలుకో ॥

పారమేశ్వర బ్రహ్మ సరస్వతులు లేచిరీ పాలసముద్రశయన మేలుకో ॥

సీతాతోగూడుకు సింహాసన మెక్కి ప్రజల పాలింపగ మేలుకో ॥

మేలుకో శ్రీరామా! మేలుకో రఘురామా! మేలుకో జయరామా మేలుకో ॥

సీతాతోగూడుకు సింహాసన మెక్కి ప్రజల పాలింపగ మేలుకో ॥

* * *

## 3. శ్రీ పార్వతీ పరమేశ్వరుల నామములతో

శ్రీరామ చంద్రులచేత పూజలుగొన్నా । మధుర సుందరనాథ మేలుకో॥

జంబునేరెళ్ళ క్రిందను వెలసిన జంబుకేశ్వర లింగ మేలుకో ॥

మరితిరుచురాబల్లిలో వెలసిన మాతృ భూతేశ్వరుడా మేలుకో ॥
తీరుగా కావేరి తీరమందున వెలసిన కుంభకర్ణేశ్వరుడా మేలుకో॥
మరి మరి కోరిక లిచ్చునట్టి కంస వరదరాజ స్వామి మేలుకో॥
తీరుగా కాళహస్తి తీరమందున ఉన్న వాయులింగేశ్వర మేలుకో॥
జగములకెల్లను తేజరిల్లు శ్రీ తేజోలింగేశ్వర మేలుకో॥
ముప్పయి మూడు కోట్ల మునులు మీ దర్శనము కోరి నిరీక్షించి యున్నారు మేలుకో॥
తీరుగా శివకాశి పురమందు వెలసిన కాశీవిశ్వేశ్వరుడా మేలుకో॥
అరవయి కోట్ల అమరేంద్రాదులు నిలిచియుండిరి స్వామి మేలుకో॥
తెల్లవారవచ్చే తొలికోడి కూసింది తపములకు వేళాయె మేలుకో॥
తల్లి శ్రీత్రిపురాంబ జగదాంబ భ్రమరాంబ మేలుకో॥
మహిషాసురుబట్టి మర్ధించితివమ్మ మాణిక్యాంబ తల్లి మేలుకో॥
రాజరాజేశ్వరి రమణి శ్రీ విశ్వేశ్వరి అన్నపూర్ణ తల్లి మేలుకో॥
సోమశేఖరుని రాణి త్రిపురసుందరి తల్లి భూతనాధుని తోడ మేలుకో ॥
బ్రహ్మసరస్వతి మిము ప్రార్థింపుచున్నారు పార్వతి దేవమ్మ మేలుకో॥

చక్కని వాడు సర్వగుణ సంపదలుం గలవాడు భక్తిచే
చిక్కెడువాడు లోకముల చిక్కెడ లించెడువాడు దీనులన్
మిక్కిలి బ్రోచువాడు కననేర్చిన కన్నడువాడు గాన నీ
వక్కరపాటు తోడ మనసా హరిపాదము లాశ్రయింపుమా ॥

# 2. భజన గీతములు

## 1.

1. ఎందుబోయెనో కృష్ణుండెందు బోయెనో ।
ఎందుబోయే, ఇందిరేశూడు, ఇందాకా ఇందందే యుండి ।
ఎందుబోయే ఇందిరేశూడు ఇందాకా ఇందందే యుండి
మంద పశువుల కాయబోయెనో లేక మధురాపురికేగెనో ।
తెంచెను కృష్ణుడెందుబోయెనో ॥

2. కరిరాజు మకరి చే చిక్కి కావుమని వేడగానే ॥ కరి ॥
కరుణించుటకేపోయెనో । లేక మకరిని ద్రుంచనే గెనో, ॥ కరు ॥
తెంచెను కృష్ణుండెందుబోయెనో ॥

3. సభలోకి ద్రౌపదిని పిలచి దుశ్శాసనుడవమానము చేయ ॥ సభ ॥
అక్షయం బియబోయెనో లేక శిక్షించుటకేగెనో, ॥ అక్ష ॥
తెంచెను, కృష్ణుండెందుబోయెనో॥

4. భక్తులైన పాండవులు రారమ్మని పిలువగానే ॥ భక్తు॥
విందుకుడువనె బోయెనో లేక విదురుని ఇంటికేగెనో । ॥ విందు ॥
తెంచెను కృష్ణుడెందుబోయెనో ।

5. రుక్మిణితో సౌఖ్యమంది సత్యభామతో సరసములాడి । ॥ రుక్మిణి ॥
లక్ష్మి ఇంటికే పోయెనో లేక రాధ ఇంటికేగెనో । ॥ లక్ష్మి ॥
తెంచెను కృష్ణుండెదుబోయెనో ॥ ॥ ఎందుబోయే ॥

## 2

కౌస్తుభమణిహార! కనకాంబరాధరా తీర ॥ కౌస్తు ॥

1. కరమున మురళీని ధరించి ప్రవిమలాత్మజా కృష్ణా ॥ కర ॥
కనుల కానరావదేమి కారణంబురా కృష్ణా ॥ కనుల ॥ ॥ కౌస్తు ॥

2. నిన్ను కన్న దేవకి తానెన్ని నోచెనో కృష్ణా ॥ నిన్ను ॥
మున్ను వసుదేము డెంత పుణ్యమూర్తియో కృష్ణా ॥మున్ను॥ ॥ కౌస్తు ॥

3. నందుడు మిముకని యెంతో నందుడాయెనో కృష్ణా ॥ నందు ॥
పెంచి ముద్దాడ యశోద ఎంత నోచెనో కృష్ణా ॥ పెంచి ॥ ॥ కౌస్తు ॥

4. నాధునిగా బడయుట కా సాధ్వి రుక్మిణి కృష్ణా ॥ నాధుని ॥
మాధవ ఏవిధమున నిన్ను మదిని తలచెనో కృష్ణా ॥మాధవ॥ ॥ కౌస్తు ॥

5. పతియగుటకు ముని సత్యావ్రతము సల్పెనో కృష్ణా ॥ పతి ॥
సోదరుడగు బలరాముని భాగ్యమేమియో కృష్ణా ॥ సోద ॥ ॥ కౌస్తు ॥

6. రాధమున్ను చేసినట్టి పూజలెట్టివో కృష్ణా ॥ రాధ ॥
సాధురక్షకుండు తన నాధుడాయెగా కృష్ణా ॥ సాధు ॥ ॥ కౌస్తు ॥

7. కూరిమి చెలికాడగుటకు ఆ కుచేలుడూ కృష్ణా ॥ కూరిమి ॥
మేలిమి బంగారు పూల పూజ సల్పెనో కృష్ణా ॥ మేలిమి ॥ ॥ కౌస్తు ॥

8. గోపిక లోపిక చేసిన పుణ్యమేమిటో కృష్ణా ॥ గోపిక ॥
గొల్లల రేపెల్ల కెంత ఘనత కల్గెనో కృష్ణా ॥ గొల్లల ॥ ॥ కౌస్తు ॥

9. తప్పులన్ని క్షమియింప తరుణ మిదేరా కృష్ణా । ॥ తప్పు ॥
సదమలాత్మ మహాలక్ష్మి హృదయమెరుగవా । కృష్ణా ॥ సద॥ ॥ కౌస్తు ॥

## 3

కంటినే జగన్నాధుని । గోపాలుని । కంటినే జగన్నాధుని ।
కంటినే జగన్నాధుని కన్నుల కరవు తీర ।
వింటినే జగన్నాధుని । వీనులకింపుగ ॥ కంటినే ॥

1. అల తామర బోలు మెరయ కన్నుల వాని ॥ అల ॥
అలరు తుమ్మెద బోలు ముంగురుల వాని ॥ అలరు ॥

మెరయగ చందనము మేన నలదెడు వాని ॥ మెర ॥
లేత తులసీ వనమాలతో తులతూగెడు వాని ॥ కంటినే ॥

2. తీరైన నవరత్న దివ్యకిరీటము వాని
సొగసైన మకర కుండలధారుని । ॥ తీరైన ॥
వెలువంపు బంగరు శాల్వ గట్టిన వాని
బలువైరి గర్వము భంగపరచెడు వాని ॥ కంటి ॥

3. బలభద్రుని తోడ పెయ్యెలుగాచిన వాని
మెరయ శంభోయని యాడు వాని ॥ బల ॥
వలనొప్పు నీలి మేఘమువలె శోభిల్లు వాని
కలకల నవ్వు ముఖారవిందము వాని ॥ కంటి ॥

4. వక్షస్థలమందు శ్రీలక్ష్మియున్నవాని
పక్షివాహన మెక్కి బరగువాని ॥ వక్ష ॥
కుక్షిలో జగములన్ని కూర్చిదాచిన వాని ॥ కుక్షి ॥
అక్షయ వలువలు పాంచాలి కొసగెడువాని ॥ కంటి ॥

5. క్షీరసాగరమందు నోలలాడెడువాని
కాలచక్రము చేత వ్రేల జిమ్మెడువాని ॥ క్షీర ॥
రాళ్లవానకు కొండ గొడుగు పట్టిన వాని ॥ రాళ్ళ ॥
నీలాచలమందు నిలచియుండెడు వాని
నీలాచలమందు నిలచియుండెడువాని ॥ కంటినే ॥

## 4

తీపోయమ్మ తీపి శ్రీ కృష్ణనామమే తీపి ॥ తీ ॥

1. జన్మాంత ఫలమున దేవకెరిగిన తీపి
వాంఛతోడుత వాసుదేముడెరిగిన తీపి
నడుమ పెంచినట్టి నందుడెరిగిన తీపి
ఎత్తుకు ముద్దాడ యశోదెరిగిన తీపి ॥ తీ ॥

2. కూడి చదివినట్టి కుచేలుడెరిగిన తీపి
క్రూహక మెరుగని కుబ్జఎరిగిన తీపి
అరమర లేనట్టి అర్జునుడెరిగిన తీపి
అతిభక్తితోడనే అక్రూరుడెరిగిన తీపి ॥ తీ ॥

3. ముద్దు మోముయందు మురళి ఎరిగిన తీపి
ముక్తి మార్గమందు మునులు ఎరిగిన తీపి
లక్షణమ్ముగాను లక్ష్మి ఎరిగిన తీపి
రతికేళి మోహమున రాధ ఎరిగిన తీపి ॥ తీ ॥

4. పేరుపెట్టమ్మెదురు పెట్టుదురు పైకము
బెల్లము తీపని ప్రేమతో కొందురు
పనస ద్రాక్ష తేనె ఫలరసముల కన్న
నల్లని శ్రీకృష్ణ నామమెంతో తీపి ॥ తీ ॥

5. సాధుభావమందు సాధువులెరిగిన తీపి।
సద్భక్తి మార్గమున సజ్జనులెరిగిన తీపి
బుద్ధి మంతులైన పురుషులెరిగిన తీపి।
భువిలోన యీ తీపి పుణ్యాత్ములెరుగుదు ॥ తీ ॥

## 5

వద్దురా పోవద్దురా । రద్దులూ మన కొద్దురా ।
ముద్దులయ్య నేను చెప్పిన బుద్ధులూ వినియుండరా ।
ముద్దులయ్య నేను చెప్పిన బుద్ధులూ వినియుండరా ॥ వద్దు ॥

1. ఏమిరా గోపాలకా ఇంత దుడుకులు ఏలరా ।ఏమిరా।
ఎవరు చెప్పిన మానవూ। నేనేమి చేతును బాలకా ॥ ఎవరు ॥ ॥ వద్దు ॥

2. వెన్నముద్దల దొంగవూ । ఎవరికైనను లొంగవు ॥ వెన్న ॥
బయలు పడే దొంగవూనా భావమెరిగి యుండవు ॥ బయ ॥॥ వద్దు ॥

3. ఆటకైనను నీవు వెళితే రోటికి నిను కడుదునూ ॥ ఆట ॥
గొల్లభామల ఇండ్ల కేగి కోరికా లిమ్మంటివి ॥ గొల్ల ॥ ॥ వద్దు ॥

4. నీతులే పోకొడితివి । నిందలా పాలైతివి ॥ నీతులే ॥
కాని పనులకు పోతివి । నాకడుపున చెడపుడితివి ॥ కాని ॥ ॥ వద్దు ॥

5. సృష్టిపరిపాలకా । దుష్టసంహార కారకా ॥ సృష్టి ॥
షష్టి ఘడియలు మెలుకో నే కష్టపడితిని బాలకా ॥ షష్ఠి ॥ ॥ వద్దు ॥

## 6

వీడేనమ్మ కృష్ణమ్మ ॥ వీడేవీడే కృష్ణమ్మ ॥
వీడే అల్లరి కృష్ణమ్మ వీడే నల్లని కృష్ణమ్మ ॥ వీడే ॥

1. పొన్నలు ఎక్కే కృష్ణమ్మ వెన్నలు మెక్కే కృష్ణమ్మ ॥ పొ ॥
వేణువునూదే కృష్ణమ్మ గోవుల కాచే కృష్ణమ్మ ॥ వేణువు॥ ॥ వీడే ॥

2. కాళ్ళ గజ్జెలు చూడండి మొల్లో గంటలు చూడండి ॥ కాళ్ళ ॥
మెళ్లో హారం చూడండి తల్లో పింఛం చూడండి ॥మెళ్లో॥ ॥ వీడే ॥

3. సుందర వదనము చూడండి । మందహాసం చూడండి ॥ సుంద ॥
శ్యామల దేహం చూడండి । కోమల గాత్రం చూడండి ॥శ్యా॥ ॥ వీడే ॥

4. అలికిడి చేయక నడవండి । అల్లరి కృష్ణుని పట్టండి ॥ అ ॥
పట్టండి, పట్టండి । పట్టినపట్టు విడకండి ॥ పట్టండీ ॥ ॥ వీడే ॥

## 7

పెరుగు చిల్కేద రారా । నాకృష్ణయ్యా
వెన్న పెట్టెద రారా ॥ పెరుగు॥

1. కనుల కాటుక పెట్టి కాళ్ళ గజ్జెలు చుట్టి ।
కనుల కాటుక పెట్టి కాళ్ళ గజ్జెలు చుట్టి ।
ముంగురులును దువ్వి మురళి నీచేతికి నిచ్చి
ముంగురులును దువ్వి మురళి నీచేతికి నిచ్చి ॥ పెరుగు ॥

2. మనసు భాండము కాగా ప్రేమ కవ్వము కాగా।
మనసు భాండము కాగా ప్రేమ కవ్వము కాగా।
అనురాగ రసము చే మదియించి మదియించి ।
అనురాగ రసము చే మదియించి మదియించి ॥ పెరుగు ॥

## 8

గోపాల బాలకృష్ణా । మము కాపాడ రావేలా ॥ గోపాల ॥

1. గోపీక లందరివి కోకాలెత్తుక పోయి, పొన్నాచెట్టెక్కినావా ॥ గోపిక ॥
మర్యాద నీకు లేదు మానసంరక్షణావు ॥ మర్యాద ॥
ఆ మోహమురళీని వాయించరా । ఆ । ॥ గోపాల ॥

2. గోవర్ధన పర్వతంబు గోటితో నెత్తినట్టి గోపాల బాలకృష్ణా ॥ గోవర్ధన ॥
గోపాల బాలకృష్ణ మమ్ము కాపాడుటకు ॥ గోపాల ॥
వేవేగ రావయ్య ఓ దేవా ॥ గోపాల ॥

3. కరుణా సముద్రడవు కనికార రుద్రుడవు శ్రీ వేణుగోపాలా ॥కరుణా॥
ఆలస్యమేలనయ్యా రుక్మిణి దేవితోడ
వేవేగరావయ్య ఓ దేవా ॥గోపాల॥

## 9

కృష్ణా । పిలచి తౌయీా । నిలచి పలుకవోయీా ।
తలచుచుంటినోయి । పారి పోకుమోయి । పార్ధసారధి । ॥ కృష్ణా ॥

1. ఆగమాది వినుత నిన్ను ఏపగిదిని పిలువవలెను ॥ ఆగ ॥
చెప్పుకొంటె తప్పు కాదటోయి। చప్పున రావోయి ఒప్పులకుప్ప ।
చప్పున రావోయి ఒప్పుల కుప్ప ॥ కృష్ణా ॥

2. ప్రేమ మూర్తి వనుచు నిన్ను ప్రేమతోనె పిలిచితిని । ప్రేమ॥
పలికి నను బ్రోవవోయి పలికినను బ్రోవవోయి ।
పరుగున రావోయి పంకజాక్ష ॥ పరు ॥ ॥ కృష్ణా ॥

3. నీలవర్ణ నిన్ను విడచి । నిముషమైన నిలువజాల ।  ॥ నీల ॥
ముద్దుమోము ఇటు చూపగదోయి । మురయుచునాతో
పలుకవోయి । మురళి మోహన ముందు నిన్ను
మురళి మోహన ముందు నిన్ను  ॥ కృష్ణా ॥

4. కమల నయన నీతో మేము కలసి యాడకోరుచుండ ।  ॥ కమల ॥
అసదృశుడవు కావటోయి పశులకాపరి పలుకవోయి ।
పశులకాపరి పలుకవోయి ।  ॥ కృష్ణా ॥

5. తప్పులన్ని క్షమియింప తరుణ మిదే కదా । దేవ । ॥ తప్పు ॥
సరసిజాక్ష జలజనయన, సమయము మించిన దొరకవోయీ ॥సరసి॥  ॥కృష్ణా॥

## 10

కృష్ణ మురారి । గోప విహారి । గోవర్ధన గిరిధారి ॥
గోపాల కృష్ణ మురారి ॥  ॥ కృష్ణ ॥

1. నవనిత చోర । నంద కుమార । బృందావన సంచారా  ॥ నవ ॥
సుందర మందిర రూప । ఇందిర మానస చోర ॥ సుందర॥  ॥ కృష్ణ ॥

2. గోపీ మానస చోర। తాటక వృధి సంచారా  ॥ గోపీ ॥
భవహరణా। నుతచరణా పరమాకృప కరసుగుణ ॥ భవ ॥  ॥ కృష్ణ ॥

3. కామేశ్వర మందిర వాస । నేమదినే మరువక పూజించుదునా॥ కామే ॥
సుమముల పూజించుదుమా। సురనుతనీ పొగడుదుమా ।సుమ। ॥ కృష్ణ ॥

## 11

రావోయి చిన్ని కృష్ణ నీ లీలగన వశమా  ॥ రా ॥

1. బృందావన విహారీ। మురళీ గాన విలోలా  ॥ బృ ॥
గోకుల బాలాగోపాలా! వేగమే ఇటు రావా  ॥ గో ॥

2. మందర గిరి ధారీ ! మోహన సుందర రూపా ॥ మంద ॥
నారద వందిత నగధర ధీరా! తులసీ వనమాలా ॥ నా ॥

3. నీనామము నా మదినీ నిరతము దలతును కృష్ణా ॥ నీ ॥
గోకుల బాలా గోపాలా నీవొక కంటను కనుమా ॥ గోకుల ॥ ॥ రావో ॥

## 12

జై కృష్ణ జై కృష్ణ యనుచు పాడరా ॥ జై ॥
వెలలేని మా జన్మ సార్థకము చేయరా ॥ జై ॥

1. శ్రీదేవి సతి కడుపున లీలగ జన్మించి ॥ శ్రీ ॥
ఆ యశోద వడిలోన హాయిగా నిదురించి ॥ ఆ ॥
ఎత్తుకున్న గోపికలను ఎంతో మురిపించి ॥ ఎత్తు ॥
మా నోములు పండాయని ముద్దాడిరి ముదమందారలు ॥మా॥ ॥ జై ॥

2. అందమైన బృందావని నావుల మేపించి ॥ అంద ॥
కాళిహా పడగలపై వింతగ నర్తించి ॥ కాళి ॥
వెన్నదొంగ లించి యా రే పెల్లను విహరించి ॥ వెన్న ॥
కరుణా సాగరుడై మన భద్రుని పాలించాడట ॥ కరు ॥ ॥ జై ॥

## 13

వేయబోవని తలుపు తీయమంటు పిలుపు రాధకెందుకో ।
నవ్వు గొలుపు ॥ వేయ ॥
నీలోన నాలోన, నిదుర పోయే వలపు ॥ నీలోన ॥
మేలుకొంటే లేదు తలుపు ॥ మేలు ॥ ॥ వేయ ॥
విశ్వమంతా ప్రాణ విభుని మందిరమైన ॥ విశ్వ ॥
వీధివాకిలి ఏదె చెల్లెలా ॥ వీధి ॥ ॥ వేయ ॥
విశ్వవిభుడే రాధ వెంటనుండి రాగా ॥ విశ్వ ॥
పిలుపేదె తలుపేదె చెల్లెలా ॥ పిలు ॥ ॥ వేయ ॥

## 14

ఇడుగో ఇడుగో రాముడు । ఇడుగో మేఘశ్యాముడు ।
ఇడుగో మంగళధాముడు । ఇతడే కోదండ రాముడు ॥ ఇతడే ॥

1. పీతాంబరము చూడండి । తాపత్రయమును తరుమండీ ॥ పీతా ॥
పాదంబులను పట్టండీ పరమాత్ముని పరికించండి ।పాద। ॥ ఇడుగో ॥

2. వక్షంబున వనమాలలతో ప్రక్కన లక్ష్మి దేవితో ॥ వ ॥
కస్తూరీ తిలకంబుతో కమల నాభుని చూడండి । కస్తూ । ॥ ఇడుగో ॥

3. శిరమున రత్నకిరీటంబు కరమున శంఖ చక్రములు ॥ శి ॥
అభయం బిచ్చెడి హస్తముతో । ఆనందమూర్తిని చూడండి ।
బ్రహ్మానంద మూర్తిని చూడండి ॥ అభయం ॥ ॥ ఇడుగో ॥

4. తమ్ములు సేవలు చేయగను తత్త్వంబు బోధించగను ॥ త ॥
హర్షముతో హనుమంతుండు । ఆనందాబుధి మునుగగను
బ్రహ్మానందాబుధి । మునుగగను ॥ హర్షము ॥ ॥ ఇడుగో ॥

5. చింతల నెల్ల బాసితిగా । సీతారాముల చూచితిగా ॥ చింత ॥
సంతసింపుచు నుంటినిగా। శాంతస్వభావుని గాంచితిగా ।సం। ।ఇడుగో।

6. చల్లగ రాముని చూడండి । మెల్లగ రాముని పట్టండీ ॥ చ ॥
ఉల్లాసముతో నుండండీ। పల్లవధరుని విడకండీ ॥ ఉ ॥
విడకండీ । విడకండీ। పట్టిన పట్టు విడకండీ ॥ విడ ॥ ॥ ఇడుగో ॥

7. లక్ష్మి వేడగా వచ్చెనుగా శిష్టజన పరిపాలకుడు ॥ లక్ష్మి ॥
కష్టంబులను దీర్చుటకు కరుణతోడ విచ్చేసెనుగా ॥ ఇడుగో ॥
కష్టంబులను దీర్చుటకు కరుణతోడ విచ్చేసెనుగా ॥ ఇడుగో ॥

## 15

రాతిరోచ్చిన సాంబశివుని నమ్మరాదె ఔనెఓ యమ్మ
మాయలవాడే ఔనె ఓచెలీ ॥ రాతి ॥

1. పూసుకొమ్మని పులుగు జవ్వాజి పూసుకొమ్మని తానిచ్చెనమ్మ ।
పూసి లేచి తెల్లవారి చూచితే కాశీలో వీభూతి పళ్ళాయెనమ్మ ॥ రాతి ॥

2. వేసుకొమ్మని చంద్రహారం వేసుకొమ్మని తానిచ్చెనమ్మ!
వేసి లేచి తెల్లవారి చూచితే కాశిలో రుద్రాక్షి పేరాయనమ్మ ॥ రాతి ॥

3. వేసుకొమ్మని తాంబూలం వేసుకొమ్మని తానిచ్చెనమ్మ।
వేసి లేచి తెల్లవారి చూచితే అడవిలో మారెడు దళములాయేనమ్మ॥ రాతి॥

4. చుట్టు కొమ్మని జరీ రుమాలు చుట్టుకొమ్మని తానిచ్చెనమ్మ
చుట్టి లేచి తెల్లవారి చూచితే పుట్టలో నాగేంద్రుడాయుండెనమ్మ ॥ రాతి ॥

5. కప్పుకొమ్మని శాలుజోడు కప్పుకొమ్మని తానిచ్చెనమ్మ
కప్పి లేచి తెల్లవారి చూచితే అడవిలో పులిచర్మమాయుండెనమ్మా ॥ రాతి ॥

6. ఎక్కుమాని వ్యాఘ్ర తేజం ఎక్కుమాని తానిచ్చెనమ్మ!
ఎక్కి లేచి తెల్లవారి చూచితే బిత్తరి చూపుల బెత్తాయెనమ్మ
నాలుగు కాళ్ల మహిషాయెనమ్మ ॥ రాతి ॥

## 16

శంభో దిగంబర సమయం బిదేర అంబర కేశవ ।
దిగంబర । మనోహర ॥ శంభో ॥

1. నంది వాహన రూఢ నాగకంకణధరుడా ॥ నంది ॥
కాలాగ్ని మ్రింగిన ఘనుడా శివాశివా ॥ కాలాగ్ని ॥ ॥ శంభో ॥

2. వెఱ్ఱివాడవైతివిరా! వెండికొండ దొరవి లేరా ॥ వెఱ్ఱి ॥
ఎద్దునెక్కి తిరుగుచుంటివా శివా శివా ॥ ఎద్దు ॥ ॥ శంభో ॥

3. అందరి కన్నా నీవు అందమైన వాడవని ॥ అందరి ॥
నాగులను ధరించు కొంటివా శివా శివా ॥ నాగులను ॥ ॥ శంభో ॥

4. పర్వత రాజ్యమున పార్వతి నేలుటకు ॥ పర్వత ॥
పరమేశ్వర ప్రభలు చుంటివా శివా శివా ॥ పర ॥ ॥ శంభో ॥

5. దాసుల పాలిట నీవు దయగల వాడవని ॥ దాసు ॥
దోసిలొగ్గి వేడు చుంటిరా శివా శివా ॥ దోసి ॥ ॥ శంభో ॥

## 17

ఓం హర శంకర ! హర ఓం హర శంకర ! ॥ ఓం ॥

1. వందనం దిగంబర ! వందితా పురంధర ॥ వందనం ॥
ఇందు ధర దురంధరా ! హిమాచలాగ్రమందిర ॥ ఓం ॥

2. అంగజ మద సంహారా ! ఆశ్రిత జన మందారా ! । అంగజ ।
గంగాధర ముదమరా! గౌరివర రాజ !
లింగ దృత సరంగ వృషమరంగ మంగళాకర ॥ ఓం ॥

3. అంజలిదే గైకోవరా । ఆశ్రిని బాపవదేరా ।
మంజుల భాష్య ష్యధరా। మాయసదా శివకరా ।
వంజచవను రంజ దైత్యభంజనా మనోహర ॥ ఓం ॥

4. కుండలి భూష మహేశా । సంజర ధను వినాశా ।
చండిక హృదయ నివాసా। ఖండిత ఖలుని పాశా ।
మండలంబు లెల్ల నిండి యుండినా పరాత్పర । ॥ ఓం ॥

## 18

వెండి కొండపై వ్యాఘ్ర చర్మమున కూర్చున్నావా । ~~ఈశా~~।
భక్తుని నను దయపాలించుటకై చనుదెంచేవ । శివా ।మహేశా। ॥ వెండి ॥

1. ఉరగములల్లన గళమున మెదలగ ॥ ఉర ॥
నెలబాలుడు వెలుగొందె మౌళి ।

నిజ భక్తుని కరుణా రస దృష్టి । ॥ నిజ ॥
తిలకింపుము మైపులకించె స్వామి ॥ తిల ॥ ॥ వెండి ॥

2. శైల తనయ నీ చరణము లొత్తగ ॥ శైల ॥
స్తోత్రపాఠములు పఠింపనలువ ॥ స్తోత్ర ॥
విఘ్నరాజ శర జన్ములు నిలిచి ॥ విఘ్న ॥
సలలితముగ వింజామరలూపగ । ॥ వెండి ॥

* * *

## 19

శంభో శంకర మహదేవా నీ చరణమె గతి యనుచు దేవా
॥ నీ చరణమె గతి యనుచు ॥

1. ఆదిదేవ నిన్నర్చించుటకు అర్ఘ్యమి చ్చెదనుగైకొనుమా । ॥ ఆది ॥
పరమ పురుష శ్రీ పన్నగ భూషణ పాద్యమిచ్చెదను గైకొనుమా ।పరమ। ॥ శంభో ॥
2 ఇంపుగాను జలకమ్ములు నాడగా సొంపుగా ననుదయ చూడమని। ।ఇంపు।
పాతకముల నెడ బాపెదవని నే పీతాంబరములను గట్టితిని॥ ।పాత। ॥శంభో॥

3 ఘనముగాను నీ నుదుటను విభూతి కుదురుగ మరినే పెడితినయా। ।ఘన।
పోషణ చేసె దైవము నీవని భూషణమ్ములను పెట్టితిని ।పోషణ। ॥శంభో॥

4 పసుపు నక్షంతలు కుంకుమతో నే పలు విధముల పూజిస్తిని । । పసుపు ।
చల్లదనమునకు గంధము పూసి వందనములు నే చేసితిని ।చల్ల। ॥శంభో॥

5 మల్లెమాలతీ మరువం దవనం మాలలు ఎన్నో నే వేసితిని । ।మల్లె।
తులసి మారేడు దళములతో నే పలు విధముల పూజిస్తిని ।తులసి। ॥శంభో॥

6 ఘుమఘుమ లాడే సాంబ్రాణి నే ఘనముగ ధూపము వేసితి నయా। ఘుమ।
పాపాలన్నియు పారద్రోలమని దీపారాధన చేసితినయా । పాపా । ॥శంభో॥

7 పంచామృతములు, పండ్లు, పాయసములు ఇంపుగ మరినే పెడితి నయా ।పంచా।
తాప నివారణ, తత్త్వశివాయని తాంబూలము నే నొసగితిని ।తాప। ॥శంభో॥

8 నీలకంఠ నానేరములెంచక నీరాంజన మిదె గైకొనుమా । ।నీల।
చింతలన్నియు బాపే దొరవని మంత్రపుష్పముల నందు మయా ।చిం।॥శంభో॥

9 ఛత్ర చామరము భక్తితో నొసగి భవ్య చరిత నిను వేడితిని । ।ఛత్ర।
కక్షవీడి నా పక్ష ముండుమని ప్రదక్షిణలను నే చేసితిని । కక్ష । ॥శంభో॥

10 హరహర గౌరీపతి నీవే యని మరువక స్మరణలు నే చేసితిని । । హర ।
సాంబశివా నీ పదముల చెంతను సాష్టాంగమ్ముల నొసగెదను ।సాంబ।॥శంభో॥

## 20

ఓం ఓం ఓం అనరా ఓంకారమ్మే ప్రణవమురా ॥ ఓం ॥
ప్రణవ నాదమే బ్రహ్మమురా
బ్రహ్మానందమే చెందుమురా ॥ బ్రహ్మ ॥ ॥ ఓం ॥

1. రాం రాం రాం అనరా రామనామమే రక్షణరా ॥ రాం ॥
రక్షణయే మోదంబగురా
మోక్ష ప్రాప్తిని కనుగొనరా ॥ మోక్ష ॥ ॥ ఓం ॥

2. శ్యాం శ్యాం శ్యాం అనరా శ్యామసుందరుడే విష్ణుడురా ॥ శ్యాం ॥
కృష్ణ ధ్యానము చేయుమురా
ధ్యానమే గమ్యము చేర్చునురా ॥ ధ్యాన ॥ ॥ ఓం ॥

3. శివ శివ శివ శివ యనరా
శివపరమేశుని కొలువుమురా ॥ శివ ॥
శివుని తలచిన వారే ధన్యులురా
ధన్యుల జన్మమే సార్ధకమురా ॥ ధన్యు ॥ ॥ ఓం ॥

* * *

# 3. మానస పూజ పాటలు

1

1. పుట్టబోయెడు బుల్లి బుజ్జాయి కోసమై ।
పొదుగు గిన్నెకు పాలు పోసి పోసి ।
కలికి వెన్నెల చలువ దోసిళ్ళతో ।
లతలకు మారాకు లతికి అతికి
పూలకంచాలలో రోలంపనులకు రేపటి భోజనము సిద్దపరచి పరచీ ।
తెల్లవారకుండ మొగ్గలలోన జొరబడి వింత వింతల రంగువేసి వేసి ।
తీరికే లేని యీ విశ్వసంసార మందు
అలిసిపోయితివేమో దేవాధిదేవా । దేవాధిదేవ ఒక్క నిమేషము
కనుమూయిదువుగాని రమ్ము రమ్ము ।
తెరచితిని మాకుటీరమ్ము తలుపులను ॥ ఆ... ఆ... ఆ... ఆ...
కూర్చుండ మాఇంట కురిచీలు లేవు ।
నా ప్రణయాంకమే సిద్ధపరచనుంటి
పాద్యమ్ము నిడ మాకు పన్నీరు లేదు
నా కన్నీటితో కాళ్ళు కడుగనున్నాను।
పూజకై మా వీటపుష్పాలు లేవు
నా ప్రేమాంజలులే సమర్పించనుంటి
నైవేద్యమిడ మాకు నారికేళములేదు ।
హృదయమే చేతి కందీయనుంటి
లోటు రానీయనున్నంతలోన నీకు, రమ్ము,
దయ సేయు మా  ఆత్మ పీఠమ్ముపైకి।
అమృతము ఝరికించు నీ పదాంకములయందు
కోటి స్వర్గాలు మొలకించుకొనుచు తండ్రీ ।

* * *

## 2

2. పరమాత్ముని మానసమున భావించితీ రామ ॥ పర ॥
వరపీఠమునందు వసియింప చేసితీ రామ । ॥ వర ॥
హరికి పన్నీట స్నానమమర బోసితీ రామ । ॥ హరికి ॥
పట్టూపీతాంబరములు మెరయ గట్టితీ రామ ॥ పట్టూ ॥
పరిమళ గంధంబు మేన బాగపూసితీ రామ । ॥ పరిమళ ॥
విరులదండలు హరికి చాల మెరయవేసితీ రామ ॥ విరుల ॥
అగరూ సాంబ్రాణి ధూప మమర వేసితీ రామ । ॥ అగరూ ॥
మురహరునకు దీపారాధనమే చేసితీ రామ ॥ మురు ॥
ఇష్టవస్తునివేదనలు చాల చేసితీ రామ । ॥ ఇష్ట ॥
విష్ణూనీరాజనము బాగా చేసితీ రామ ॥ విష్ణూ ॥
గోపాల దాసుమదిని కొని యాడితీ రామ । ॥ గోపాల ॥
ప్రాకటకముగ భజనచేసి పదములొత్తితీ రామ ॥ ప్రాకట ॥
రామ రామ రామ సీతా రామ రామ రామ రామ సీతా రామ ॥ రామ ॥

* * *

## 3

3. హరికి మానసమున కాహ్వానము చేసితీ ॥ హరి ॥
హేమ సింహాసనము పైన స్వామి నుంచితీ ॥ హేమ ॥
గంధే పావరదునిపై గంధమలదితీ ॥ గంధే ॥
రాజిత పుష్పాలితోడ పూజ చేసితీ ॥ రా ॥
నీల వర్ణునికి వందనములు నివేదించితీ ॥ నీల ॥
కపూరంపుహారతులను నొప్ప నొసగితీ ॥ క ॥
శ్రీరంగేషునకు ప్రదక్షణము చేసితీ ॥ శ్రీ ॥
నమస్థుతులు హరికి నేనాచరించితి ॥ నమ ॥

భవహర శ్రీరంగ యనుచు భజన చేసితీ ॥ భవ ॥
పాలితపట్టాభిరాముని పదము నమ్మితి ॥ పాలి ॥

* * *

## 4

చుంచు దువ్వి పించె కట్టెద గోపాల బాల ।

1. పొంచ నుండి పరుగు లేలరా ॥ చుం ॥
చుంచు దువ్వి పించ కట్టి, పంచదార పాలుపోసి ఎంచరాని
బొజ్జలో వేడి బువ్వ పెట్టి బజ్జోపెడుదు ॥ చుం ॥

2. ముద్దు చేతికి గొలుసులు పెట్టెద, పొద్దోయె వెన్నముద్ద నీ చేతిన
పెట్టెద, ముద్దు చేతికి గొలుసులు బెట్టి, వెన్నముద్ద చేతను బెట్టి
బద్ధకించక పదములు బట్టి బుద్ధిలో నిను కట్టవేతు ॥ చుం ॥

3. ముత్యాల హారమేసెదా, ముద్దుల కృష్ణా వచ్చినామదిలో నిలవరా
ముత్యాల హారమేసి, వచ్చినా మదిలో నిలచి అచ్యుత ఎపుడు కావరా॥ చుం ॥

4. పులిగోరు పతకమేసెదా, కలి మాయనాకు కలుగక ఎప్పుడు తీయరా
పులిగోరుపతకమేసి కలిమాయనాకు తీసి
నిత్యము మదిలో నిలచి, అచ్యుత ఎప్పుడు కావరా ॥ చుం ॥

5. బొజ్జకు పసడి గజ్జెలు కట్టెద, గోపాల కృష్ణ,
బుజ్జి భుజము త్రిప్పుచు నాడరా
బొజ్జకు పసిడి గజ్జెలు కట్టి, బుజ్జిభుజము త్రిప్పుచు నాడి,
బంగారు తొట్టె నామదిలో బాలకృష్ణ నిద్దుర పోరా ॥ చుం ॥

6. యజ్ఞమహాలక్ష్మి నేలరా ఏకాంత భక్తి ఎప్పుడు నీవునాకు ఈయరా,
యజ్ఞమహాలక్ష్మి నేలి ఏకాంతభక్తి నాకు ఇచ్చి
అజ్ఞాన రహిత ఆనందంలో ప్రజ్ఞనీవునాలోనిల్పురా । ॥ చుం ॥

5

4. ప్రేమ ముదిత మనసే కహెూ రామ రామ రామ్ ।
శ్రీరామ రామ రాం, శ్రీరామ రామ రాం ॥ ప్రేమ ॥

పాప్ కటె దుఃఖ్ మిటే లేతే రామనామ్ ॥ పాప్ ॥
భవసముద్ర సుఖదనావ్, ఏక్ రామ్ నామ్ ॥ భవ ॥ ॥ ప్రేమ ॥

పరమశాంతి సుఖనిదాన్, దివ్యరామ్‌నామ్ ॥ పరమ ॥
నిరాధార్‌కో ఆధార్ ఏక్ రామ్‌నామ్ ॥ నిరా ॥ ॥ ప్రేమ ॥

పరమగోప్య పరమ దివ్య మంత్రరామ్‌నామ్ । పరమ ।
సంత్ హృదయ, సదాబసత్ ఏక్‌రామ్‌నామ్ ॥ సంత్ ॥ ॥ ప్రేమ ॥

మాతపితా, బంధు, సఖా, సబ్‌హి రామ్‌నామ్ ॥ మాత ॥
భక్తజన జీవన ధన్ ఏక్ రామ్‌నామ్ ॥ ప్రేమ ॥

* * *

కైలాసే కమనీయ రత్నఖచితే, కల్పద్రుమమూలే స్థితమ్
కర్పూర స్ఫటికేందు సుందర తనుం, కాత్యాయనీ సేవితమ్
గంగా తుంగ తరంగ రంజిత జటాభారం కృపాసాగరమ్
కంఠాలంకృత శేష భూషణ మజం మృత్యుంజయం భావయే
ఆగచ్ఛమృత్యుంజయ చంద్రమౌళే వ్యాఘ్రాజినాలంకృత శూలపాణే
స్వభక్త సంరక్షణ కామధేనో ప్రసీద విశ్వేశ్వర పార్వతీశ

* * *

శివుని యందు ప్రకృతి గౌరిగా అర్ధశరీరమై యుండును. అనగా లయమైనప్పుడు దేవునియందే ప్రకృతి లీనమై సగముగ నాక్రమించి యుండును.

# 4. అవతారముల పాట

1. మల్లె పూల దండవేయవే! ఓయమ్మ నన్ను మత్స్యావతారుడనవె!
మల్లెపూల దండవేసెదా। నాతండ్రి నిన్ను మత్స్యావతారుడనెదా।

2. కుప్పికుచ్చుల జడలు వేయవే। ఓయమ్మ నన్ను కూర్మావతారుడనవే ।
కుప్పికుచ్చుల జడలు వేసెదా । నాతండ్రి నిన్ను కూర్మావతారుడనెదా ॥

3 వాయువేగ రథములియ్యవే । ఓయమ్మ నన్ను వరహావతారుడనవే।
వాయువేగ రథములిచ్చెదా । నాతండ్రి నిన్ను వరహావతారుడనెదా॥

4 మూల్యమైన నగలు పెట్టవే । ఓయమ్మ నన్ను నరహరి రూపుడనవే ।
మూల్యమైన నగలు పెట్టెదా। నా తండ్రి నిన్ను నరహరి రూపుడనెదా॥

5 వరములిచ్చి దీవించవే । ఓయమ్మ నన్ను వామనావతారుడనవే।
వరములిచ్చి దీవించెదా । నా తండ్రి నిన్ను వామనావతారుడనెదా॥

6 పాలుపోసి బువ్వ పెట్టవే । ఓయమ్మ నన్ను పరశురామావతారుడనవే।
పాలుపోసి బువ్వ పెట్టెదా। నాతండ్రి నిన్ను పరశురామావతారుడనేదా॥

7 రాజులలో మేటి యనవే । ఓయమ్మ నన్ను రామావతారుడనవే॥
రాజులలో మేటి యనేదా। నాతండ్రి నిన్ను రామావతారుడనేదా॥

8. కంటి నిండ కాటుక పెట్టవే। ఓయమ్మ నన్ను కృష్ణావతారుడనవే॥
కంటి నిండ కాటుక పెట్టెదా। నాతండ్రి నిన్ను కృష్ణావతారుడనేదా॥

9. బుజ్జగించి బువ్వపెట్టవే। ఓయమ్మ నన్ను బుద్ధావతారుడనవే ।
బుజ్జగించి బువ్వపెట్టెదా । నా తండ్రి నిన్ను బుద్ధావతారుడనెదా॥

10. కల్కి నా దొరా యనవే । ఓయమ్మ నన్ను కల్క్యావతారుడనవే ॥
కల్కి నాదొరా యనేదా। నాతండ్రి నిన్ను కల్క్యావతారుడనెదా ॥

11. దశవిధా రూపుడనవే । ఓయమ్మ నన్ను దశావతారుడనవే ॥
దశవిధా రూపుడనెదా । నాతండ్రి నిన్ను దశావతారుడనెదా ॥

* * *

# 5. గుమ్మడి పాట

1. రాణించు ముత్యాల రావిరేకయు బొట్టు
కురు వెంట్రుకలపైన గునిసియాడుచు నుండ
బాగైన ముత్యాల పాజు కొమ్ములు చూడ
చెక్కిళ్లపై మెరగు చేయుచు నుండగ
వక్షస్థలమ్మున వరుస వక్షులు రెండు
ఒప్పుగాధమలోన నొప్పుచుండ
రంగారు బంగారు రసినా కలాపంబు
పసియాడు నడుమన పసలు చూప
మేటి పటుత్రాడు కవ్వమున మించ జుట్టి
వల్లెవాటున కొంగు ఉయ్యాల లూగ
కరమునను కంకణమ్ముల రవము చెలగ
తరుణి ఒయ్యారమ్మున పెరుగు తరుముచుండె
ఘుమ్మ ఘుమ్మున పెరుగు తరవగ కోరివిని ప్రార్థించె కృష్ణుడు
అమ్మవెన్నాయనుచు కవ్వము నణచిపట్టగను ॥
వామహస్తము నణచి పాదము వసుధలోపలకాలు ఎత్తుకు
పూని నడవగ నవయవమ్ములు బొజ్జదొంగా ను
కోమలీ కంబైన చక్కని గునిసియాడెటి నడుము వంచుకు
ప్రేమ వెన్నకు చేయి చాచెను పెరుగు తరవగనూ ॥

నమ్మరా కృష్ణమ్మ పెరుగులో నడుమ గుమ్మడు తిరుగులాడును
నమ్మకుంటె ఘుమ్మ ఘుమ్మను నాద మిటువినుమా ॥ కృష్ణా అన వినరా ॥
ఆడబోయిన వారి పాపడు కడవలోపల చేయిముంచెను
తుటుబోవగ కరచె గుమ్మడు
తొలగి పోవగను । మాటలేటికి విడువు కవ్వము

అన్న ! నీకును వెన్న పెట్టెద ! ఏటికీ ఇందున్న గుమ్మడు
ఎగిరి కరచెడి నీ ! కృష్ణా ॥ గుమ్మడిడుగో ॥

గుమ్మడే డే గోపిదేవి గుమ్మడే డే కన్నతల్లి
గుమ్మణ్ణి పొడచూప గదవే అమ్మగోపమ్మ । అమ్మా ॥ గుమ్మ డే డే ॥

1. మృచ్చు తనమున వేదములు గొని, తెచ్చి వెరచుచు జలధిలోపల
జొచ్చియున్న వాని వెంబడి జొచ్చి జలనిధిలో
మత్స్యమై సోమకుని ద్రుంచితి అఖిల చదువులు బ్రహ్మకిచ్చితి
ఆక్షణమున గుమ్మడనియెడి మాటనేనేరుగ॥

2. సురలు నసురులు జలధి తరువగ సరగునను భూధరము క్రుంగెను
అల్ల సురవరులెల్ల పొగడగ వారికిష్టముగ,
గిరికి కుదురుగ కూర్మమైతిని క్రిందిలోకమందు గుమ్మని
తరచుగా ఒక నాటికైనను తల్లి నేనెరుగ ॥

3. చారు భూమి చరాచరమ్ములు చంకబెట్టుకు హేమ నేత్రుని
వరినిధిలో జొచ్చినంతనే వాని వెను తగిలి
కోరి వరాహ రూపమైతిని రక్కసుని రణభూమి చంపితి
వరి భూముల లోన గుమ్మని పేరునే నెరుగ ॥

4. జగములన్నియు విష్ణుమయమని చదువ బాలుండిందు గలడని
సరగునను తాట్టించి స్థంభము పగులజేయగను,
సగము మృగమై హేమ కాశ్యపు చంపి దానవ సుతుని గాచితి
మగువరో అందున్న గుమ్మని మాటనే నెరుగ ॥

5. ఒడుక బ్రాహ్మణ వేషమున బలి నడిగితిని దానం బిమ్మని,
పుడమిలో మూడడుగులిచ్చెను పొంగి వేడుకతో ।
అడుగునను బ్రహ్మాండ భాండములన్నియును నేనపుడు నింపితి
అడుగు క్రిందను గుమ్మడనగా అరసినేనెరుగ !!

6. వరుస లెరుగక కార్త వీర్యుడు వచ్చి యాసుర ధేనుకై వడ
పరగనా జమదగ్ని చంపిన పగకు నోర్వగనూ,
వరుస నిరువది యొక్క మారులు వెంబడి బడి భూపతులచంపితి
వరిభూములలోన గుమ్మడి పేరునే నెరుగ !!

7. పరగ రాక్షసుల బాధకు విభుద దేవతలెల్ల శరణని
కోర దశరధ రాజ సుతులై అవని జన్మించి!
జలధి బంధన చేసి రావణు చంపితిని రణభూమిలోపల
బలిమిగల ఆగుమ్మడని యెట్టి మాటనేనెరుగ !!

8. సొంత తమ్మున రామకృష్ణులు సదయులై రేపల్లె వాడలో
ఇంతులందరు ఉండుచోట నె మంతనమ్మునను।
అమ్మ గుమ్మా డనెడి మాట అరసినే నెరుగ !!

9. బుద్ధ యోగము నందు భూమి నుద్ధరింప నహింస నిల్పితి
బుద్ధ యోగములోన గుమ్మడి మాటనేనెరుగ !!

10. మేది నియు మిన్నొక్కటగుచును మెండు జగములు దిశలు మునుగగ,
మొదమలరగ నుంటినే మొదటి రూపమున
ఆదరమ్మున తిరిగి జగమున అమ్మనే జగమెల్లనిండితి,
వెదకితిని జగమెల్ల వేమరో గుమ్మడిని నేనెరుగ !!

11. మర్మమెరుగక కలియుగమ్మున మార్తులై నీచులును మించిన
నిర్మలాశ్రవ మెక్కి వారల నణచె మోదమున,
ధర్మ దేవతలనెడి రాజుల ధరణిలో నిలుపంగ వెడలితి,
ధర్మయుద్ధములోన గుమ్మడి మాటనేనెరుగ ।

ఇందుగలడాగుమ్మడంటివి ఎందుగలడో చూపుమాయని,
వందనంబిడి, చెప్పితన తిరువాకు తెరువగనూ !!

నందనందన నోటిలోపల నాతిపొగడ చరాచరమ్ములు
చంద్ర సూర్యులు మొదలుగా గల సకల దేవతల్
కన్న బలిమిని గుమ్మడంటిని కరుణ చూడుము దేవమనినను
చిఱుతలను వెఱపించు చందము చేస్తినో తండ్రీ।
వెఱవ వలెనని గుమ్మడంటిని వెఱచితిని తిరువాకు మూయుము
కరుణతో మమ్మేలు కొమ్మా కాకుళాధీశా !!

*   *   *

వెదకితి పుణ్యక్షేత్రముల వేదము లన్ని కలంగ జూచితిన్
ముదముతొ సన్యసించితిని మోహము వీడితి ముక్తి కోసమై
తుదకెటు గానలేక మది తొంగియు జూచితి నంతలోనెనా
హృదయము నందె దేవ! కనుపించితివె గద! సత్తు చిత్తువై !!

# 6. భక్త రామదాసు కీర్తనలు

1

పలుకే బంగార మాయెనా కోదండ పాణి
పలుకే బంగారమాయెనా ॥ పలుకే ॥

1. పలుకే బంగారమాయె । పిలచినా పలుకవేమి ।
కలలో నీ నామస్మరణ మరువ చక్కని తండ్రి ॥ ॥ పలుకే ॥

2. రాతినాతిగ చేసి భూతలమున ప్రఖ్యాతి
చెందితివని ప్రీతితో నమ్మితి తండ్రి ॥ ॥ పలుకే ॥

3. ఇరువుగ యిసుకలోన పొరలిన ఉడుత భక్తికి
కరుణించి బ్రోచితివని నెఱనమ్మితి నిన్నే తండ్రి ॥ ॥ పలుకే ॥

4. ఎంతో వేడిన గాని సుంతైన దయరాదు
పంతము సేయ నేనెంతటివాడను తండ్రి ॥ పలుకే ॥

5. శరణాగత త్రాణ బిరుదాంకితుడవుగావ
కరుణించు భద్రాచల వరరామ దాసపోషక ॥ పలుకే ॥

* * *

2

2) గరుడగమన రారా నను నీ కరుణనేలుకోరా ॥ గరుడ ॥
పరమపురుష ఏ వెరపు లేక నీ మఱుగు జొచ్చితి అరమర సేయక ॥గరుడ॥

1. పిలువగానే రమ్మి అభయము తలపగానే యిమ్మీ
కలిమి బలిమి నాకిలలో నీవని పలవరించితిని నలువను కన్నయ్య

2. పాలకడలి శయనా, దశరథబాల, జలజనయనా
పాలముంచినను నీటముంచు నీ పాలబడితినిక జాలముసేయక ॥గరుడ॥

3. ఏల రావు స్వామీ, నను నిపుడేలుకోవదేమీ
ఏలువాడవని, చాలనమ్మితిని ఏలరావు కరుణాలవాల హరి ॥ గరుడ ॥

4. ఇంత పంతమేలా, భద్రగిరీశ వర కృపాలా
చింతలణిచి శ్రీరామదాసున అంతరంగ పతివై రక్షించుము ॥ గరుడ॥

* * *

3

ఏ తీరుగ నను దయచూసెదవో ఇనవంశోత్తమ రామా ।
నా తరమా । భవసాగరమీదను నళిన దళేక్షణ రామా ॥ ఏ ॥

1. శ్రీ రఘునందన సీతా రమణా శ్రితజన పోషక రామా
కారుణ్యాలయ భక్త వరద నిను కన్నది కానుపు రామా ॥ ఏ ॥
2. క్రూర కర్మములు నేరక చేసితి నేరము లెంచకు రామా ।
దారిద్ర్యము పరిహారము సేయవే దైవ శిఖామణి రామా । ॥ ఏ ॥
3. గురుడవు నామదిదైవము నీవని ఉరుశాస్త్రంబులు రామా
గురుదైవంబని యెరుగక తిరిగెడు మూఢుడనైతిని రామా। ॥ ఏ ॥
4. వాసవనుత రామ దాస పోషకా వందనమయోధ్య రామా ।
దాసార్చిత మాకభయ మొసంగవే భద్రాద్రీశ్వర రామా ॥ ఏ ॥

* * *

4

ఇక్ష్వాకు కులతిలక ఇకనైనా పలకవే రామ చంద్రా ।
నీవు రక్షింపకున్నను రక్షకులెవరింక శ్రీ రామచంద్రా ॥

1. సీతమ్మకు చేయిస్తి చింతాకు పతకము రామచంద్రా । ॥ ఇ ॥
ఆ పతకమునకు పట్టె పదివేల వరహాలు రామచంద్రా ॥
2. లక్ష్మణునకు చేయిస్తి ముత్యాల పతకము రామచంద్రా ।
ఆ పతకమునకు పట్టె మొహరీలు పదివేలు రామ చంద్రా॥ ॥ ఇ ॥
3. కల్కితురాయి నీకు పొలుపుగా చేయిస్తి రామచంద్రా ।
నీవు కులుకుతు తిరిగేవు ఎవడబ్బా సొమ్మని రామచంద్రా॥ ॥ ఇ ॥

4. నీ యబ్బ దశరథ మహారాజు పెట్టెనా రామచంద్రా।
లేక నీ మామ జనక మహారాజు పంపెనా రామచంద్రా ॥ ॥ ఇ ॥
5. అబ్బ! తిట్టితినని ఆయాస పడవద్దు రామచంద్రా ।
ఈ దెబ్బలకోర్వక అబ్బ! తిట్టితినయ్యా రామచంద్రా॥ ॥ ఇ ॥
6. కౌసల్య తనయుడ దశరథ పుత్రుడ రామచంద్రా।
కావు భద్రాద్రి గిరి వాస శ్రీరామచంద్రా రామచంద్రా ॥ ఇ ॥

* * *

పాలను ద్రావనెంచి యొక భక్తుడు పాలు తనింట లేమిచే
పాలు సమృద్ధిగా గలుగు పావన శీలు దయా విశాలు గో
పాలుని యింటి కేగెనట, పాలు లభించుట డుండ జన్మ జ
న్మాలను ద్రావుచున్న చను బాలును ద్రావుట తీరె బాపురే !!

* * *

ఇంతి గాదది భక్త వేదాంతి గాని
పాట గాదది బ్రహ్మంపు బాటగాని
తెలుగు గాదది కృష్ణులో వెలుగు గాని
గీత గాదది యోగి సంగీత గాని !!

# 7. శ్రీ వేంకటేశ్వర దండకము

శ్రీ వేంకటేశా! మహాపాపనాశా! సదాభక్త పోషా! లసత్ ప్రేమ హృత్కోష! పద్మావతీ మానసాంభోజపూషా! త్రిలోకేశా! శేషాద్రివాసా! నినుంపూజగావింపన్ నేనెంత వాడన్ దొరా! ఇష్టకామ్యార్థముల్ దీర్చి మమ్మేలు మయ్యా పరంధామ। శ్రీలక్ష్మీ భూనీళలం గూడి శేషాచలంబందు భాసిల్లు విశ్వాత్మ। ఇక్కాలమందున్ ప్రజల్ చేయు పాపంబులం బాపి ప్రత్యక్షదైవంబవై యాశ్రితాళిదయాదృష్టితో బ్రోచు శ్రీశ్రీనివాసా ఇవే నా ప్రణామంబులీశా! ఏదో నేను గావించునాదౌ సపర్యలన్ వెసంగొమ్ము స్వామీ నినున్ గొల్చి భక్తాగ్రగణ్యుల్ మునుల్ ధన్యులైనారు। నీ దర్శనం బీయవే। ప్రేమతో బ్రోవవే। పాపముల్ బాపవే। కోరికల్ దీర్పవే। నీదు దాసాను దాసుండ మూఢుండ, విజ్ఞానమున్ ప్రజ్ఞయున్ నాకు గల్పించి సర్వజ్ఞునించేయవే। దుష్టవాంఛల్ ననుంబొందగా నీక నిత్యంబు నీపాద పద్మమ్ములే నాదు చిత్తంబులో ధ్యానమున్ చేయునట్టుల్ వరంబీయవే। రెండు హస్తంబులన్ శంఖమున్ జక్రమున్ దాల్చి ఇంకొక్క హస్తంబుతో ఆశ్రయంబిచ్చు నీపాద పద్మంబులన్ జూపుచున్ వేరొక్క హస్తంబుతో భద్ర మౌనంచు దీవించుచున్నట్టి బ్రహ్మేంద్ర వంద్యా భృగుండాత్మ గోపించి నీ వక్షమందెంతయున్ దన్నగా వాని నేరంబు సైరించినావో ప్రభూ। తొండమాన్ చక్రవర్తిన్ దయ జూచితో భక్త చింతామణి। దుష్టులన్ దున్మగా శిష్టులన్ బ్రోవగా వేంకటాద్రిన్ నివాసంబుగావించు శ్రీనాయకా మాదు రోగంబులన్ బాపిసౌఖ్యంబులన్ గూర్చి గ్రీకంటి చూపుప్రసారించి రక్షించు మో దివ్య మూర్తి నమస్కారముల్ చేయు నీభక్తులన్ పుణ్యచారిత్రులన్ జేయు ఓ రామనాథస్తుతా దీనబంధూ। కృపాసాగరా। దేవతా చక్రవర్తీ। విశేషప్రభావా। నమస్తే। నమస్తే। నమస్తే। నమః ॥

# 8. గోవింద నామాలు

1. హరినారాయణ గోవిందా
2. అర్జున సారధి గోవిందా
3. పురాణ పురుషా గోవిందా
4. మహానుభావా గోవిందా
5. సంకట భంజన గోవిందా
6. సదానందమయగోవిందా
7. దోషనివారణ గోవిందా
8. దయాజలనిధీ గోవిందా
9. అక్షయమంగళ గోవిందా
10. విశాలవక్షా గోవిందా
11. సారసలోచన గోవిందా
12. సదయమానస గోవిందా
13. ప్రధానమూర్తి గోవిందా
14. పూజిత చరణ గోవిందా
15. తేజోజ్వలిత గోవిందా
16. దీనజనాశ్రయ గోవిందా
17. భవభయహరణ గోవిందా
18. నిరామయాహర గోవిందా
19. స్వయంప్రకాశ గోవిందా
20. దయారసానన గోవిందా
21. పాప నివారణ గోవిందా
22. పంకజనాభ గోవిందా
23. నిర్వకల్పపర గోవిందా
24. సర్వశుభాకర గోవిందా
25. చతుర్భుదాంచిత గోవిందా
26. జగదభిరామ గోవిందా
27. సుగుణాంభోనిధి గోవిందా
28. సనకాదిస్తుత గోవిందా
29. మునిజనపూజిత గోవిందా
30. ముక్తిదాయకా గోవిందా
31. చక్రధారిహర గోవిందా
32. దీనబాంధవా గోవిందా
33. జ్ఞాన స్వరూపా గోవిందా
34. ధరోద్ధారహరి గోవిందా
35. పరమ దయాంబుధి గోవిందా
36. సాధు జనాశ్రయ గోవిందా
37. సర్వేషాహరి గోవిందా
38. కరుణాంభోనిధి గోవిందా
39. నిర్విశేషహరి గోవిందా
40. నిష్కళంక గుణ గోవిందా
41. పురుషోత్తమ హరి గోవిందా
42. అమృత స్వరూపా గోవిందా
43. నిరంజనాచ్యుత గోవిందా
44. పరంజ్యోతి హరి గోవిందా
45. ఉత్తమ చరితా గోవిందా
46. నిగమ గోచరా గోవిందా
47. సద్గురు రూపా గోవిందా
48. సదానందనిధి గోవిందా
49. కరుణా సాగర గోవిందా
50. శంఖ చక్రధర గోవిందా
51. జనార్ధనాభవ గోవిందా
52. జగత్పానహరి గోవిందా

53. పంకజనయన గోవిందా
54. శక్తి ప్రదాయక గోవిందా
55. గోకుల విహార గోవిందా
56. నిర్మలోజ్వల గోవిందా
57. శోకనివారణ గోవిందా
58. శాంతమూర్తి హరి గోవిందా
59. పరాత్పరాప్రభు గోవిందా
60. పావనతారక గోవిందా
61. యదుకుల భూషణ గోవిందా
62. ఆనందామృత గోవిందా
63. ఆశ్రిత రక్షక గోవిందా
64. వేదకల్పనిధి గోవిందా
65. దీనదయాళు గోవిందా
66. ధీనుత భావా గోవిందా
67. సచ్చిదానంద గోవిందా
68. నిశ్చలమూర్తి గోవిందా
69. మందరగిరిధర గోవిందా
70. సుందర వదనా గోవిందా
71. అంతర్యామి గోవిందా
72. అమృత వీక్షణ గోవిందా
73. సంతాపక్షయ గోవిందా
74. సత్యసాగరా గోవిందా
75. నిత్యానందా గోవిందా
76. తత్త్వ స్వరూపా గోవిందా
77. యోగనృపాల గోవిందా
78. జ్యోతినిరామయ గోవిందా
79. పీతాంబర ధర గోవిందా
80. సత్త్వగుణాలయ గోవిందా
81. ఆగమవినుతా గోవిందా
82. అవ్యయ విభవగోవిందా
83. మోక్షదాయకాగోవిందా
84. దామోదర హరి గోవిందా
85. సుందర చరణగోవిందా
86. రోగనివారణ గోవిందా
87. వరప్రదాయక గోవిందా
88. యోగి మునిస్థిత గోవిందా
89. కామధ్వంసక గోవిందా
90. భవ్యప్రకాశ గోవిందా
91. విశ్వసేవితా గోవిందా
92. పరంధామహరి గోవిందా
93. సర్వభూతనుత గోవిందా
94. నిర్వికార హరి గోవిందా
95. జ్ఞానామృతదధి గోవిందా
96. భూరిదివ్యగుణ గోవిందా
97. సుగుణవిహారా గోవిందా
98. విగతదోషహర గోవిందా
99. పావన తారక గోవిందా
100. పాపవినాశ గోవిందా
101. జీవన పోషక గోవిందా
102. శాశ్వత మాధవ గోవిందా
103. ప్రణవాక్షరహరి గోవిందా
104. పరాత్పరాక్షర గోవిందా
105. ద్వారక నిలయ గోవిందా
106. చారుసుఖాంబుధి గోవిందా
107. నిరుపమ తేజా గోవిందా
108. నిత్యమంగళా గోవిందా

# 9. శ్రీ రామకృష్ణ స్తోత్రమణి రత్నమాల

1. అయోధ్యవాసీ రామ నమో
2. ద్వారక వాసీ కృష్ణ నమో
3. రఘుకుల దీపక రామ నమో
4. యదుకుల దీపక కృష్ణ నమో
5. దశరథనందన రామ నమో
6. వసుదేవ నందన కృష్ణ నమో
7. కౌసల్యాసుత రామ నమో
8. దేవకీసుత కృష్ణ నమో
9. భరతాగ్రజశ్రీ రామ నమో
10. బలరామానుజ కృష్ణ నమో
11. తాటకాంతకా రామ నమో
12. పూతనాంతక కృష్ణ నమో
13. మునిసవనావన రామ నమో
14. జనకావన శ్రీ కృష్ణ నమో
15. సతిశాపాపహర రామ నమో
16. శకటమదాపహ కృష్ణ నమో
17. హరిచాప హర రామ నమో
18. మురళీధరశ్రీ కృష్ణ నమో
19. సీతాధవ శ్రీ రామ నమో
20. రుక్మిణీధవ కృష్ణ నమో
21. పిత్రాజ్ఞావన రామ నమో
22. శత్రునిబర్హణ కృష్ణ నమో
23. వనవాస ప్రియ రామ నమో
24. వనజాస ప్రియ కృష్ణ నమో
25. భరతానుగ్రహ రామ నమో
26. భక్తానుగ్రహ కృష్ణ నమో
27. ఖరసురాంతక రామ నమో
28. గోసంరక్షక కృష్ణ నమో
29. మారీచహర రామ నమో
30. ఘోరాఘహరా కృష్ణ నమో
31. కాకమదాపహ రామ నమో
32. లోకముదావహ కృష్ణ నమో
33. కబంధసంహార రామ నమో
34. భవభంధహర కృష్ణ నమో
35. శబరీఫలాస రామ నమో
36. కబరీవిలాస కృష్ణ నమో
37. హనుమత్సేవిత రామ నమో
38. మునిగణసేవిత కృష్ణ నమో
39. సుగ్రీవ సఖా రామ నమో
40. ఉగ్రప్రియసఖ కృష్ణ నమో
41. వాలీమర్దన రామ నమో
42. కాళియమర్ధన కృష్ణ నమో
43. వానర సేవిత రామ నమో
44. వల్లవసేవిత కృష్ణ నమో
45. వారధి బంధన రామ నమో
46. వారధి శయన కృష్ణ నమో
47. అరిశరణప్రద రామ నమో
48. ద్విరదవరదశ్రీకృష్ణ నమో
49. కదనవిహారా రామ నమో
50. దధిఘృత చోరా కృష్ణ నమో
51. రాక్షసహరణా రామ నమో
52. దుష్ట శిక్షణా కృష్ణ నమో

53. రావణాంతకా రామ నమో
54. కంసాంతక శ్రీకృష్ణ నమో
55. సీతానుగ్రహ రామ నమో
56. భీతానుగ్రహ కృష్ణ నమో
57. భూపాలక శ్రీరామ నమో
58. గోపాలక శ్రీ కృష్ణ నమో
59. సామగాన ప్రియ రామ నమో
60. వేణుగాన ప్రియ కృష్ణ నమో
61. అబ్జజాదినుత రామ నమో
62. కుబ్జానందిత కృష్ణ నమో
63. సద్భక్తావన రామ నమో
64. మృద్భక్షణ శ్రీ కృష్ణ నమో
65. త్రిజగత్పాలన రామ నమో
66. త్రిజగన్మోహన కృష్ణ నమో
67. పావనాత్మ శ్రీ రామ నమో
68. పరమాత్మ శ్రీ కృష్ణ నమో
69. దశవిధరూపా రామ నమో
70. తతబహురూపా కృష్ణ నమో
71. సరసిజలోచన రామ నమో
72. కరుణాలోచన కృష్ణ నమో
73. సుగుణోపేతా రామ నమో
74. శత్రిగుణాత్మక కృష్ణ నమో
75. ఆర్తావనధీ రామ నమో
76. పార్థసారథి కృష్ణ నమో
77. శస్త్ర ప్రవీణ రామ నమో
78. వస్త్రాపహరణ కృష్ణ నమో
79. నిరుపమచరిత రామ నమో
80. నిగమసన్నుత కృష్ణ నమో
81. శ్యామసుందరా రామ నమో
82. ప్రేమ మందిరా కృష్ణ నమో
83. అరిదరకళశ్రీ రామ నమో
84. గిరిధర శ్రీ కృష్ణ నమో
85. దుర్జన భంజన రామ నమో
86. అర్జున రంజన కృష్ణ నమో
87. కుశలవజనక రామ నమో
88. కుశుమశర జనక కృష్ణ నమో
89. శ్రీనివాస శ్రీ రామ నమో
90. జ్ఞాన భాసశ్రీ కృష్ణ నమో
91. కనకాంబరధర శ్రీ రామ నమో
92. కౌస్తుభధర శ్రీ కృష్ణ నమో
93. నిరతానందా రామ నమో
94. హరిగోవిందా కృష్ణ నమో
95. ఓంకారాత్మక రామ నమో
96. సంకటనాశక కృష్ణ నమో
97. తారక నామా రామ నమో
98. తత్త్వనికామా కృష్ణ నమో
99. సర్వవ్యాపీ రామ నమో
100. సంసుప్త గోపీ కృష్ణ నమో
101. విశ్వవందితా రామ నమో
102. దేశసేవనుత కృష్ణ నమో
103. నరసింహార్చిత రామ నమో
104. నరకాసురహర కృష్ణ నమో
105. పాలయమాం శ్రీ రామ నమో
106. పాలయమాం శ్రీ కృష్ణ నమో
107. నమో నమ శ్రీ రామ నమో
108. నమో నమ శ్రీ కృష్ణ నమో

# 10. శ్రీ పరమేశ్వర స్తవ రత్నమాల

1. ఓంకారాక్షర నమోనమో
2. వరమునిసేవిత నమోనమో
3. అక్షయ ఫలదా నమోనమో
4. అఖిలాధారా నమోనమో
5. అగణిత గుణ గణ నమోనమో
6. ఆనంద నిలయ నమోనమో
7. ఆదికారణా నమోనమో
8. అర్ధనారీశ్వర నమోనమో
9. ఆదిదేవ హర నమోనమో
10. కామితార్ధ ప్రద నమోనమో
11. కపాల బిక్షుక నమోనమో
12. కారుణ్యాకర నమోనమో
13. కైలాస వాస నమోనమో
14. కరుణా సాగర నమోనమో
15. గణనాతీత నమోనమో
16. గజ చర్మాంబర నమోనమో
17. దేవ దేవ నుత నమోనమో
18. దక్షానుగ్రహ నమోనమో
19. సచ్చిదానంద నమోనమో
20. జటామకుట ధర నమోనమో
21. శాశ్వత ఫలదా నమోనమో
22. తత్త్వ నిరూపణ నమోనమో
23. నిత్యనిరంజన నమోనమో
24. త్రిగుణాతీత నమోనమో
25. త్రిపుర సంహారా నమోనమో
26. తత్త్వ స్వరూపా నమోనమో
27. దూర్జటి శంభో నమోనమో
28. దురిత వినాశన నమోనమో
29. నందివాహనా నమోనమో
30. నటరాజ శివ నమోనమో
31. నారద సన్నుత నమోనమో
32. నాగాభరణ నమోనమో
33. చిన్మయ రూపా నమోనమో
34. సరసర మునినుత నమోనమో
35. నాదబిందు కళ నమోనమో
36. నిటలాక్షహర నమోనమో
37. నిరుపమతేజ నమోనమో
38. నిత్యమంగళా నమోనమో
39. నిర్జర పాలక నమోనమో
40. నిర్వికల్పశివ నమోనమో
41. నతజనరక్షక నమోనమో
42. అతులిత వైభవ నమోనమో

43. పతితపావనా నమోనమో
44. పరమేశ్వర హర నమోనమో
45. పరంధామ శివ నమోనమో
46. పాపవిమోచన నమోనమో
47. పినాకపాణీ నమోనమో
48. భయహర శంకర నమోనమో
49. భక్త వత్సలా నమోనమో
50. పురాణపురుషా నమోనమో
51. భూతశరణ్య నమోనమో
52. ప్రమథనాయక నమోనమో
53. పరేతవాస నమోనమో
54. ప్రియ జన శుభకర నమోనమో
55. భస్మవిలేపన నమోనమో
56. భవభయ భంజన నమోనమో
57. పావన చరితా నమోనమో
58. కాశి విశ్వనాథా నమోనమో
59. వాంఛితార్థ ప్రద నమోనమో
60. మాధవ పూజిత నమోనమో
61. మహాదేవ హర నమోనమో
62. మంగళ దేహా నమోనమో
63. మీనాక్షిప్రియ నమోనమో
64. గానవినోద నమోనమో
65. మృగ ధర శంకర నమోనమో
66. మృత్యుంజయ శ్రీ నమోనమో
67. జగత్కారణ నమోనమో
68. మోక్షదాయక నమోనమో
69. సాక్షిస్వరూపా నమోనమో
70. మోదఖేదహర నమోనమో
71. ఆదికారణా నమోనమో
72. మోహన రూపా నమోనమో
73. శ్రాయరి ప్రియ సఖ నమోనమో
74. శాశ్వత ఫలదానమోనమో
75. మోహవిదూరా నమోనమో
76. ముక్త సంగశివ నమోనమో
77. యజ్ఞ సంరక్షక నమోనమో
78. యోగారూఢ నమోనమో
79. యమనుత నామా నమోనమో
80. ఢమరుక హస్త నమోనమో
81. తాండవ లోలా నమోనమో
82. లోక పాలనా నమోనమో
83. శ్రీకంఠాభవ నమోనమో
84. వాసుదేవ నుత నమోనమో
85. వానర వందిత నమోనమో
86. శంకర శుభకర నమోనమో
87. శశి ధర శంభో నమోనమో
88. శర్వ మహేశా నమోనమో

89. శివ శంకర భవ నమోనమో
90. శితిగిరినిలయ నమోనమో
91. శ్రిత జన బాంధవనమోనమో
92. చిదంబరేశ్వర నమోనమో
93. శ్రీకర శంకర నమోనమో
94. సంగమేశ్వర నమోనమో
95. శితకంఠాభవ నమోనమో
96. గంగాధర శివ నమోనమో
97. శాంత స్వరూపా నమోనమో
98. సాధుజనాశ్రయ నమోనమో
99. సకలాధారా నమోనమో
100. సుజన రక్షక నమోనమో
101. సుందర మూర్తి నమోనమో
102. సుజ్ఞాన ప్రద నమోనమో
103. సోమనాధ ప్రియ నమోనమో
104. హాటకేశ్వర నమోనమో
105. అంబరకేశ్వర నమోనమో
106. ఈశమహేశ నమోనమో
107. పాహి పాహి హర నమోనమో
108. పరమ దయాళు నమోనమో

* * *



బుఱ్ఱ కథను గానము చేయు బృందము



# 11. గయోపాఖ్యానము

## బుఱ్ఱ కథ

పరమపావనికి భారత మాతకు జైజైలనుడయ్యా

హాస్యం : జై భారత మాతకూ జై !!

కథ : వచ్చావా నాయనా ! అయితే యిక కార్యక్రమం సాగినట్లే !

హా : అసలు మీకిప్పుడున్న కార్యక్రమం ఏమిటో చెపుదూ?

కథ : ఏమయితేనేం? నువ్వు పోయేదాకా మేమురాంభజన చేయాల్సిందేగా !

హా : ఏడిశావులే మనం ఇదివరకటిలా వున్నా మనుకుంటున్నా వేమో. చాలా పెద్ద మనుషులుంగా మారిపోయాం.

కథ : అబ్బో! అదెప్పటినుంచిరోయ్!

హా : ఆ సంగతంతా తర్వాత చేప్తాలేగాని ముందు మీ కార్యక్రమం ఏమిటో చెప్పండి?

కథ : ఈ వాళ యిక్కడ పెద్దలంతా గయోపాఖ్యానం బుర్రకథ చెప్ప మన్నారు.

హా : సెభాష్ ! యింకేం ! నేను సమయాని కొచ్చానన్నమాట.

కథ : వస్తే వచ్చావు గాని లేని పోనిగందరగోళం మాత్రం చెయ్యకు.

హా : ఓ.యస్.

చవులూరించెడి గయుని చరిత్రం శ్రద్ధగ వినరండీ ॥ చ ॥

సకల సౌఖ్యములకాలవాలమై వెలయుచుండునట్టి
మహా నగరమౌ మణిపురమ్మున గయుడేలుచునుండె ॥ చ ॥

బుద్ధిలోన నాగయుడునిక్కముగ బృహస్పతియెబాబూ ॥ చ ॥

సుగుణములన్నియు నొక్కటై ఆతని చెంత చేరియుండె ॥ చ ॥

గయుని భార్య యౌ చిత్రరేఖయును చాలచక్కనిది ॥ చ ॥

సద్గుణాలలో భర్తకేమియును తీసిపోదు బాబూ ॥ చ ॥

అన్ని విధమ్ములననుకూలించిన ఆ భార్యను గూడి ॥ చ ॥

సుఖప్రదముగా గయుడు కాలమున్ వెళ్ళబుచ్చుచుండె ॥ చ ॥

హా : ఆల్‌రైట్. యింతవరకు బాగానే వున్నది. తర్వాత

కథ : ఇలా వుండగా ఒక రోజున గయునకు పద్మాసనుడ్ని దర్శించే నిమిత్తంసత్యలోకానికి వెళ్లాలని బుద్ధిపుట్టింది. అంతట అతడు తన మంత్రి అయిన పుష్పదంతుని పిలిచి తాను తిరిగి వచ్చేవరకూ రాజ్యాన్ని జాగ్రత్తగా చూస్తుండమనిచెప్పి బయలు దేరి వెళ్ళాడు. అది అక్కడకు అలా ఉండనీ. తర్వాత ఏం జరిగిందంటే..

హా. : ఏం జరిగింది ?

కథ : సిస్టర్ చెపుతుంది విను.

గయుడుత్సాహముతోడనూ సై

సత్యలోకముగనకేగ గా సై

కలహప్రియుడన చెల్లిన సై
నారదముని తావేగమే సై
ద్వారకనగరమ్మేగెను సై
అచ్చుట కృష్ణుండాతనిన్ సై
తగురీతిగ పూజించెయె సై
సంగతులేమని యడిగెను సై
అసలే కలహం కోరెడి సై
నారదుడంతట వానితో సై
చెప్పెనొక్క నేరమ్మును సై

హా : ఏమిటి బాబూ ఆ నేరం?

కథ : ఏముంది "కృష్ణా! గయునకు తనకన్నా వేదాంతులు లేరనే గర్వం మితిమీరిపోయింది. మరొక టేమంటే పాండవులు చేత కానివార నిన్నీ, నీ సహాయం వల్లనే వారు బ్రతుక గలుగుతున్నారనీ కౌరవు లకు దురభిమానం పట్టుకుంది. ఇదెంతవరకూ నిజమో త్రిలోక నాధుడవైన నీకే తెలియాలి. ఇంతకూ నా సంశయం తీరే మార్గ ముంటే చూపించు'' అన్నాడు నారదుడు. అంతట శ్రీ కృష్ణ పరమాత్మ "నారదా! యీ సంగతులు నాకూ ఆశ్చర్యకరంగానే వున్నాయి. నీ సంశయంతొలగించే సమయంకోసం చూస్తున్నా'' అన్నాడు. అపుడు నారదుడు సంతోషించి కృష్ణుని వద్ద శలవు తీసుకొని వెళ్లిపోయాడు. తర్వాత..

ఇట్లుండగా యమునా నదిలో యిల్లాండ్రను గూడి
జలకములాడగ శ్రీకృష్ణునకే బుద్ధిపుట్టినాదీ ॥ చ ॥

సంకల్పంబే కలుగుట తడవుగ రుక్మిణి సత్యలతో
సాత్యకితోడను బలరామునితో పరివారముతోడ ॥ చ ॥

యమునా నదికే బయలువెడలెనా వాసుదేవమూర్తి ॥ చ ॥

అత్యుత్సాహముతోడుత నాతడు పత్నులతో గూడి ॥ చ ॥
స్నానమాడెనుయమునాతటిలో తనివితీరగాను ॥ చ ॥
చిన్ననాటి తన చేష్టలన్నియును స్నానసమయమందు
సత్యభామకును రుక్మిణిదేవికి తెలియచెప్పెనతడు ॥ చ ॥
తమ ప్రాణేశుని ఘనకార్యమ్ములు వినియాభామినులు ॥ చ ॥
పట్టరానిదౌ ఆనందముతో పరవశులైనారు ॥ చ ॥
యీ విధమ్ముగా జలకములాడుట పూర్తియైన పిదప ॥ చ ॥
శ్రీకృష్ణుండును బలరాముడును తూర్పు వైపు తిరిగి ॥ చ ॥
సూర్యదేవునకు అంజలి మోడ్పగ దోసిలి చాచారు ॥ చ ॥
కళ్ళుమూసికొని ఆదిత్యుని వారు ప్రార్థించుచునుండ
జరిగెను బాబూ గయుని వల్లనొక తప్పిదమ్మునాడు ॥ చ ॥

హా : గయునివల్ల తప్పేమిటీ? అతడు ఎక్కడికో సత్యలోకానికి వెళ్ళా డన్నావు కదూ!

కథ : అవును. సత్యలోకంనుంచి తిరిగి వస్తూ దారిలో సరిగా యమునా నదిలో అతడు ఉమ్మివేసాడు. ఆ ఉమ్మి తిన్నగా వచ్చి సూర్య భగవానునకు పూజ చేసే నిమిత్తం దోసిలొగ్గిన శ్రీకృష్ణుని దోసిట్లో పడింది.

హా : అరే! గయుడు చాలా మంచివాడన్నావు, అలాంటి పాడు పనెలా చేశాడు?

కథ : గయుడు చాలా మంచివాడే, అయితే పైనుంచి తను ప్రయాణం చేస్తూ మామూలుగా అతడు ఉమ్మివేశాడుగాని క్రిందన ఎవరున్నారో చూడలేదు. చూస్తే వేసేవాడు కాదు.

హా : అదా సంగతి

కథ : ఆ.. ఆంతట

వెంటనే కృష్ణుడు బలరామునితో తందాన... తందాని... తందన...
తన దోసిట్లో యెవడో క్రూరుడు తందాన... తందాని... తందన...
ఉమ్మివేసెనని చెప్పెను బాబూ.. తందాన... తందాని... తందన...

అది వినగానే ఆ బలరామునకు తందాన... తందాని... తందన...
పట్టరాని ఆగ్రహము వచ్చెను. తందాన... తందాని... తందన...

యెవరా నీచుండనుచు నాతడు తందాన... తందాని... తందన...

కృష్ణ మూర్తినే అడిగాడండి ॥ తందాన... తందాని... తందన...

కృష్ణుండపుడే గగనవీధికి తందాన... తందాని... తందన...
చూసి గయుండని తెలిపెను బాబూ... తందాన... తందాని... తందన...

తెలియకుంటచే యీపొరపాటును తందాన... తందాని... తందన...
చెసె గయుండని కృష్ణుడెరుగును తందాన... తందాని... తందన...

అయినను నారదుడన్నమాటలన్ తందాన... తందాని... తందన...
వమ్ముచేయగా నెంచి యాతడు తందాన... తందాని... తందన...
కోపము బూనెను గయునిపైనను... తందాన... తందాని... తందన...

కథ : ఇలా నారదుని సంశయాన్ని నివారించాలన్న తలంపుతో శ్రీకృష్ణుడు గయునిపై కోపం వహించి " యెవరా గయునకు తోడువచ్చి అడ్డు పడినా సరే తప్పని సరిగా నా చక్రంతో ఆ గయుని చంపి తీరుతాను లేకపోతే నా తల్లిని నరికినట్లే'' అని శపథం పట్టాడు.

హా : అమ్మ బాబోయ్! అంతశాపమే!

కథ : ఆ, అప్పుడు బలరాముడు కృష్ణునితో " నీవు చంపకుండా వదిలినా నేను చంపితీరతా నన్నాడు. ఈ రీతిగా కృష్ణ పరమాత్మ అమాయకు డైన గయునిపై పగసాధించడానికి తలపెట్టాడు. జగన్నాధుడై అన్నీ తెల్సిన కృష్ణభగవానుడు యే అపరాధమూ చేయని గయునిపై నిష్కారణంగా పగబూనడం సాత్యకికి సందేహంగానే వున్నది.

అయినా మహానుభావుడైన ఆయన మాయలు తెలుసు కొనడం యెవరి తరమని తనకు తానే సమాధానం చెప్పుకున్నాడు. ఇలా ఉండగా...

సత్యలోకమునకేగి సుఖముగా తిరిగి వచ్చిన గయుడు ॥ చ ॥
తన యిల్లాలగు చిత్రరేఖను కల్సుకొనియె నండి ॥ చ ॥
నిత్యము నవ్వుచు కలకలలాడే చిత్రరేఖ మొఖము ॥ చ ॥
ఆరోజేలనో విచారమ్ముతో చిన్నబోయి యుండె ॥ చ ॥
ఆమెను గాంచుట తోడనే గయుడతి ఆందోళన చెంది
విచారమునకు గతమది ఏమో తెలియజెప్పుమనియె ॥ చ ॥
అంతట ఆయమ పల్కెను బాబూ.. అతనితోనిట్లు ॥ చ ॥
హేతువేమిటో ప్రాణేశ్వరనే చెప్పలేను గాని ॥ చ ॥
అదియే పనిగా నా కుడినేత్రము అదరుచుండె నేడు ॥ చ ॥
యెట్టి కీడు మనకేర్పడునోయని మనసు కుందుచుండె.. ॥ చ ॥

హా. : ఉహూ! ముందర సూచన కూడా కనబడిందన్నమాట

కథ : ఆ చిత్రరేఖ యిలా అనగానే గయడామెకు ధైర్యము చెప్పి ~~ఈ~~ మాత్రందానికింత భాదపడడమెందుకన్నాడు. కాని యింతలో ఏ జరిగిందంటే...

శ్రీ కృష్ణ లీలలో భాగమై యలరారు
గయుని చరితము మీరు వినరయ్యా

కలహమ్మునే భోజనము చేయునారదుండు
ఇంతలో గయుని చెంత కేగెనయా ॥ శ్రీ ॥

సత్యలోకమునుండి వచ్చినప్పుడు గయుడు
చేసియుండిన తప్పుచెప్పాడయా.. ॥ శ్రీ ॥

శ్రీ కృష్ణుడాతనిని వధియింప శపథమ్ము
పట్టెననుచు కూడా తెలిపేనయా ... ॥ శ్రీ ॥

ఆ వార్త వినగానే గయుడు యిల్లాలునూ
ఒక్కసారిగా నేలకూలారయా .. ॥ శ్రీ ॥

కొంత తడువయ్యాక భార్యయున్ భర్తయున్
లేచి మౌనికి అంజలిచ్చారయా ॥ శ్రీ ॥

గయుడప్పుడు మునితోడ తాను చేసిన తప్పు
తెలియకుండగ జరిగేనన్నాడయా ॥ శ్రీ ॥

యెటులైన నీగండమును దాటు మార్గమ్ము
చూపనారదుని తాకోరాడయా.... ॥ శ్రీ ॥

హా : అపుడు నారదుడేదేనా దారి చూపించాడా లేదా?

కథ : అయ్యో! చూపించక పోతే అతనికి కలహమెలా దొరుకుతుంది?

హా : ఏమిటాదారి?

క : అదిగో విను, నారదుడు గయునకు యేమని సలహా యిచ్చాడోయ్?

వినుమా గయుడా నా కొక మార్గం కన్పట్టుచునుండే ॥ చ ॥
యెవరు కోరినను యెవ్వరడిగినా వినడాకృష్ణుడు ॥ చ ॥
అన్ని విధములా వానికి నాప్తుడు అర్జునుండు సుమ్మ ॥ చ ॥
వాని మాటపై కృష్ణమూర్తికతి గురి కూడా కలదు ॥ చ ॥
కావున నీవాపాండు మధ్యముని ఆశ్రయించమేలు ॥ చ ॥
అతడే నిన్నీ సమయము నందున రక్షించెడి వాడు ॥ చ ॥
నిజము నకాతడే కాదని త్రోసిన నీకాపద పోదు
వెంటనె అర్జును నెట్లో పట్టుకు తాపత్రయపడుము

కథ : యీ సలహాయిచ్చినారదుడువెళ్లిపోయాడు. ఈ ఆపద సంగతి విన్నక్షణం నుంచి గయుని భార్య అయిన చిత్రరేఖ కంటి కీ మంటికీ యేకధారగా విలపించసాగింది. కొంత సేపు విచారించిన తర్వాత తన భర్తనెలా అయినా కాపాడు కోవాలన్న ఆదుర్దాతో ఆమె గయునకు కొన్ని సలహా లిచ్చింది.

హా. : ఏమిటా సలహాలు?

కథ : విను, "ప్రాణేశా! మనం యెక్కడైనా దాగి ప్రాణాలు దాచు కుందామా? "శ్రీకృష్ణుడు ఆకాశం మీదకు రాలేడు కదా? అంది చిత్రరేఖ. దానికి గయుడు "వెర్రి దానా! త్రిలోక నాధుడైన కృష్ణునకు ఈ గగనమొక లెక్కా? అన్నాడు. అంతట చిత్రరేఖ "మహాబలుడైన గంధవహుని దగ్గరకు గాని సర్వ భక్షకుడైన పావకుని చెంతకు గాని వెళ్లి ప్రాణాలు కాపాడుకుం దామా? అంది. అదీ లాభం లేదన్నాడు గయుడు. ఈ ప్రమాదం సంగతి తెలియగనే...

గయుని మంత్రి యౌపుష్పదంతుడు
భోరు భోరు మని విలపించాడు ..... తందానా తందాని తందన

అకటా సద్గుణ రాశియనదగు
గయునకు ఆపద కల్గిందేమి.... తందానా తందాని తందన

కలలో కూడా నెన్నడితరుల బాధింపగ లేదీ పూజ్యుండు
హరినే నిత్యము ధ్యానించును..... తందానా తందాని తందన

కాలముగడిపెడు గయునిపై హరికే
పగ కల్గినదిది ఎట్లు మాయునో.... తందానా తందాని తందన

అందులో కూడా శ్రీకృష్ణుండు
పూనిన శపథం ఘోరమైనది తందానా తందాని తందన

ఆ మహానీయుడె తుదకెటులైన
రక్షింపగ వలె దయయుండినచో తందానా తందాని తందన

కథ పుష్పదంతుడిలా విలపిస్తూండగా గయుడు ఆతని వద్దకు వెళ్లి "పుష్పదంతా'' మనం విచారించి ప్రయోజనం లేదు. నిజానిజాలు వాసుదేవునకే తెల్సు. యిది నేను తెలియకచేసిన అపరాధం కాని తెల్సిచేసినది కాదు. అయినా ఆ మహనీయుడు నన్ను వధిస్తానని

అంత ఘోరమైన ప్రతిజ్ఞ పట్టాడు. కనక ఏ మౌతుందో చెప్పలేం. ఏమైనా సరే ఇదుగో ఇప్పుడే నా పిల్లల్ని నీకు అప్పగిస్తున్నాను. నీ పిల్లల తో సమంగా పెంచి అభివృద్ధికి తెమ్మని నా కోరిక అన్నాడు. అప్పుడు పుష్పదంతుడు అతనితో "మహానుభావా! మీరు బాధపడ కండి శ్రీకృష్ణుడు దయామయుడు. భక్తుల్ని కాపాడే కరుణారస పూరితుడు. కనక ఆయన తప్పక మిమ్మల్ని రక్షిస్తాడని నా అంతరాత్మ చెపుతోంది. మీ పిల్లలకేభయము లేదు" అన్నాడు. అటు పిమ్మట గయుడు విచారిస్తున్న తన భార్య వద్దకు వెళ్లి ఏమన్నాడయ్యా..

పరమ పవిత్రపు వంశమునందున ప్రభవించితి వీవు ॥ చవు ॥

నా సుకృతమున నాకు భార్యగా లభ్యం బైనావు ॥ చవు ॥
నిత్యము సేవలు చేయుచు నన్నతి గౌరవించినావు ॥ చవు ॥

యిట్టి మనలకీ రోజుతోడనే తీరిపోయె ఋణము ॥ చవు ॥
నేనిక ప్రాణమ్ములతో వచ్చెడి ఆశ కానరాదు ॥ చవు ॥

కావున నాకై విచారమ్మునే పొందవలదు నీవు ॥ చవు ॥
తప్పక నీదగు మనసున తరచుగ తలచుచుండు నన్ను ॥ చవు ॥

చిత్రసేనునే మన రాజ్యానికి రాజుగా నొనర్చి ॥ చవు ॥
మంత్రి మాటలను మీరక చక్కగ రాజ్యమేలుమనుచు.. ॥ చవు ॥

హా. అబ్బా! ఎంత హృదయ విదారకంగా వున్నాయి ఆ మాటలు

కథ గయుడు ఇలా అంటూంటే చిత్రరేఖ ఆ బాధకు తట్టుకోలేక మూర్ఛపోయినది. కొంత సేపటికి తెలివి తెచ్చుకుని .. లేచి

ప్రాణేశ్వరా మీరు లేని ఈ భోగ భాగ్యాలు నాకెందుకు? నేనూ మీతోనే వస్తాను అని ఏడ్చింది. అంతట గయుడామెనోదార్చి "సాధ్వీ! పసిపిల్లలున్నారు. వార్ని పెంచి పెద్దచేయాల్సిన భారం నీపై వున్నది. అందువల్ల నీవు ఇక్కడే

ఉండు అని చెప్పాడు. తప్పని సరిగా చిత్రరేఖ అక్కడ వుండిపోయింది. తర్వాత...

తనప్రాణ రక్షణకు పార్థుడ్ని కోరంగ బయలుదేరెను గయుండాత్రమ్ముతో.. ॥ శ్రీ ॥

మార్గమధ్యమునందు కౌరవేశ్వరుడైన దుర్యోధనుండు కానబడెనండి॥ శ్రీ ॥

గయుని చూచుటతోడ ఆతడాప్యాయమ్ము గా నెవరు మీరంచు ప్రశ్నించెను॥ శ్రీ ॥

తా గయుడంచునూ తనకు కృష్ణుని వల్ల
ముప్పొచ్చి పడిపోయెనని యెంచును ॥ శ్రీ ॥

పల్కె యా గయుడు తా పార్థుచెంతకు బోయి
శరణు కోరగనుంటినని చెప్పెను ॥ శ్రీ ॥

దుర్యోధనుండపుడు పక పకా నవ్వుచూ
పల్కి నాడాగయునితో నిట్టుల ॥ శ్రీ ॥

ఏమిటయ్యా గయుడ వెర్రి వాడవు గాని
పార్థుండునిన్నెట్లు కాపాడును ॥ శ్రీ ॥

యీ లోకమందు నాకృష్ణార్జునులకేమి
భేదమ్ము లేదన్న మాటెరుగవా ॥ శ్రీ ॥

ఎప్పుడు చూసిన గాని యిద్దరొక్కటిగానే మసలుచూనుండిరి దిసత్యమ్మయా.. ॥ శ్రీ ॥

ఇంతియే గాక యుద్ధమ్మన్న పార్థునకు భయమన్న సంగతి నీవెరుగవా..... ॥ శ్రీ ॥

అని యిట్లు దుర్యోధనుడన్న మాటలతో చలించిపోయాగయుడంతట తన ప్రాణ రక్షణకు తగుమార్గమేదియని దుర్యోధనుని యాశ్రయించాడయా..

హా. : బలే! అర్జునుడ్ని ఆశ్రయిద్దామని బయలు దేరి దుర్యోధనుడ్ని ఆశ్రయించాడన్నమాట

కథ : చివరిదాకా ఆశ్రయించలేదులే. విను! గయుడు యిలా అడగగానే దుర్యోధనుడతనికి అభయమిచ్చి అతనిని రక్షించడానికి తను ఉపాయం ఆలోచిస్తానన్నాడు. కాని ఇంతలో నారదుల వారక్కడకు వెళ్ళారు.

హా. : అక్కడకూ తయారయ్యాడూ అగ్గిపుల్లగాడు!

కథ : ఆ అక్కడ నారదుడు దుర్యోధనుడ్ని ఏకాంత స్థలానికి పిలిచి ఏమన్నాడంటే :

హా. : ఏమన్నాడు?

కథ సిస్టర్ చెబుతుంది విను :

ఓ సుయోధనా మతిపోయినాదా .. తందాన తందాని తందన

గయునికోసమై నీవు స్వయముగా తందాన తందాని తందన
శ్రీహరితో పోరొనరించెదవా.. తందాన తందాని తందన

నిజముగ నీవిది సంకల్పించి నా తందాన తందాని తందన
గొర్రె పర్వతంతో ఢీ కొనుటే తందాన తందాని తందన
యిదిగాకను మరి యొక మాటయా తందాన తందాని తందన

గయుని పేరు పై కృష్ణార్జులకు తందాన తందాని తందన
పోరాటమే సంభవించినన్ తందాన తందాని తందన

నేలకూలునా పార్థుడు తప్పక తందాన తందాని తందన
అప్పుడు సంగర మందున మీరు తందాన తందాని తందన

పాండు పుత్రులన్ అతి తేలికగా తందాన తందాని తందన
గెల్తురు నమ్ముము నాదు మాటను తందాన తందాని తందన

ఇంకొక విషయం బేమిటన్నచో తందాన తందాని తందన
ధర్మాచరణము నందున తమతో తందాన తందాని తందన

సరియగు వారలు లేరటంచునా తందాన తందాని తందన
పాండు పుత్రులకు గర్వమున్నది తందాన తందాని తందన
కావున నీవీగయుని విడచిన తందాన తందాని తందన
ఆ సంగతియును తేలిపోవును... తందాన తందాని తందన

హా : ఓరి వీడితస్సాదియ్యా! యెలాటి లంకెపెట్టాడురా!

కథ : నారదుడు దుర్యోధనుని తోయిలా చెప్పి గయుని విడిచి పెట్టమన్నాడు

హా : వెంటనే దుర్యోధనుడు విడిచిపెట్టేశాడన్నమాట.

కథ : లేదు, లేదు అంతలోనే విడిచిపెడతాడా? "శంఖంలో పోస్తేనేగాని తీర్థమవదన్నట్లు ఆ మాట ఆయన మామయైన శకునినోటి వెంటరాందే ధుర్యోధనుడికి తృప్తిగా ఉండదు. అంచేత వెంటనే శకునిని సలహా అడిగాడు. శకుని కూడా నారదుడు చెప్పినదే బాగున్నదన్న తరువాత దుర్యోధనుడు గయుని దగ్గరకు వెళ్ళి గయుని తన దారిన తనని వెళ్ళిపొమ్మన్నాడు. దుర్యోధనుడిలా ఆడిన మాట తప్పి అసలే బాధలో ఉన్న తనను యింకా బాధ పెచ్చినందుకు గయుడు బాధపడుతూ ద్వైతవనానికి వెళ్ళి అక్కడ అర్జునుడు వచ్చేదారిలో కూర్చుని విలపించ సాగాడు.

ఆ మార్గమ్మున వచ్చుచుండిన పాండవ మధ్యముడు ॥ చ ॥
విచారమ్ముతో ఆర్తనాదముల్ చేయు గయునిచూచి ॥ చ ॥

అయ్యా యెవ్వరు మీరలు మీకే ఆపద కల్గినది
చెప్పగోరెదను తప్పని సరిగా అని ప్రశ్నించాడు ॥ చ ॥

గయుడంతట తన నిజ వృత్తాంతము చెప్పకుండా దాచి
తనదు విపత్తును మాన్పేవారీ ధరణిని లేరనెను ॥ చ ॥

అంత ఫల్గుణుడు నవ్వుచు తానె తప్పక కాపాడదెననియె
అభయంబిచ్చుచుంటిని గాన తెలుపుమనుచు అడిగె ॥ చ ॥

అయితే శరణం ఇచ్చిన యట్టుల ధైర్యము కుదిరినచో
తన వృత్తాంతము చెప్పెదననుచు గయుడు పలికినాడు ॥ చ ॥

శరణం ఇచ్చితి తిరుగేలేదని పార్థుడు పలికినాడు
మాట తప్పితే గురుద్రోహమొనరించినట్టులనియె ॥ చ ॥

అంత గయుడు తన వృత్తాంతమును యీరీతిగ చెప్పె
మహాను భావా పాండవ మధ్యమ నా సంగతి వినుమా
మణిపురమేలే రాజును నేనే గయుడందురు నన్ను ॥ చ ॥

సత్యలోకమునకేగి వచ్చుచును దారిలోన నేను
ఆకాశమ్మననుండి చూడక ఉమ్మి వేసినాను ॥ చ ॥

అయ్యది యమునా తటిలో నర్ఘ్యమునిచ్చుచున్న యట్టి
శ్రీ కృష్ణునిదౌ దోసిలిలోపల పొరపాటున పడియే ॥ చ ॥

అంతట కృష్ణుడునన్ వధియింపగ ప్రతిజ్ఞ పట్టాడు
కావున నీవే ఈ సమయమ్మున నన్ను కావవలెను ॥ చ ॥

అని గయుండు తన వృత్తాంతమ్మను వెల్లడించగానే
ఆశ్చర్యమ్మతో ఆందోళనతో అర్జునుడిట్లనియె ॥ చ ॥

ఏమిటి గయుడా నీ వృత్తాంతము ముందు చెప్పలేదు
విషయము నెరుగకయె అభయమిచ్చి నేనిపుడు స్వయముగాను
మాకు పూజ్యుడౌ శ్రీకృష్ణునితో పోరు తెచ్చుకుంటి ॥ చ ॥

హా. : బాగుంది తర్వాత

కథ : అర్జునుడిలా అనగానే గయుడు మహానుభావా ముందుగానే ఈ సంగతంతా చెపితే మీరు నాకభయమీయరన్న భావంతో ఇలా చేసాను నా తప్పు క్షమించి నన్ను ఈ ఆపదనుంచి రక్షించండి అన్నాడు. అంతట అర్జునుడు ఒక్క క్షణం ఆలోచించి దీనికి మా అన్న గారేమంటారో అన్నాడు ఏమన్నా ఏమైనా సరే నన్ను రక్షించే

భారం మీదే అంటూ గయుడు విలపించసాగాడు. అప్పుడు ఫల్గునుడు ఏమన్నాడంటే

ఇంత స్వల్ప మాత్రానికే ॥ ॥ సై ॥

విలపించగ పనియేమయా ॥ ॥ సై ॥

యిదిగో తెల్పుచునుంటిని ॥ ॥ సై ॥

నా సోదరులేకినిసినా ॥ ॥ సై ॥

భార్య సుభద్రయు యలిగినా ॥ సై ॥

శ్రీకృష్ణుండే వచ్చినా ॥ ॥ సై ॥

నిన్ను కాపాడెదను తప్పకన్ ॥ ॥ సై ॥
తిరుగు లేదీ మాటకు ॥ ॥ సై ॥

యిక ఏమాత్రము కూడను ॥ ॥ సై ॥

భయపడబోకుము ఓ గయా ॥ సై ॥

హా. : భేష్! వీరుడనవలసిన మాటలన్నాడు

కథ : అనడమే కాదు అలా చేశాడు కూడా అందుకే " అర్జునుడు మహా వీరుడన్నారు'' సరేలే దానికేంగాని ఫల్గునుడు యిలా ధైర్యం చెప్పి గయుడ్ని కూడా తీసుకుని తన అన్నగారైన ధర్మరాజు దగ్గరకు వెళ్లాడు. ధర్మరాజు అర్జునుడి ముఖ కవళికలు చూడగానే " ఏం పార్థా! ఏదో ఆందోళనగా వున్నట్లున్నావు'' అని అడిగాడు అప్పుడు అర్జునుడు

ఏమని తెల్పుదునోయి అగ్రజా తందానా తందాని తందనా
తెచ్చితి నేడొక ముప్పును నేను తందానా తందాని తందనా

గయుడను ఈతడు భయభ్రాంతుడై తందానా తందాని తందనా
శరణు వేడగా అభయమిచ్చితి తందానా తందాని తందనా

విషయము ముందుగ నాకు తెలియదు తందానా తందాని తందనా
అయితే కృష్ణుండీతని బట్టి తందానా తందాని తందనా

వధియిస్తానని పగబూనెనట తందానా తందాని తందనా
తీరా అభయం బిచ్చిన పిమ్మట తందానా తందాని తందనా

గయుని విడుచుటది ధర్మ విరుద్ధం తందానా తందాని తందనా
కావున కర్తవ్యమ్మదియేమో తందానా తందాని తందనా

యోచనసేయుము నీవు వెంటనే తందానా తందాని తందనా

కథ అర్జునుడీ సంగతి చెప్పగానే ధర్మ రాజుకూడా చాలా విచారించాడు కౌరవులు తమకెటు వంటి అపకారాలు చేస్తున్నాతమనురక్షిస్తున్న శ్రీ కృష్ణుని విషయంలో ఇటువంటి సమస్య వచ్చినందుకతడెంతో కుమిలి పోసాగాడు ఇంతలో అక్కడకు భీమసేనుడు కూడా వచ్చాడు జరిగిన సంగతంతా విని శ్రీకృష్ణునితో వైరమెలా తెచ్చుకొనడమా అని అతడూ పరితపించాడు. అయితే కొంత సేపైన తర్వాత భీముడిలా అన్నాడు.

అన్నా ధర్మజ వినుమొక మాటనుగయుడుచేసినట్టి ॥ చ ॥
పొరపాటయ్యది తెలియని తనమని కృష్ణుండెరుగనిదా ॥ చ ॥

అన్నియు నెరిగిన అతడెగయుడ్ని క్షమించకుండగను ॥ చ ॥
కలహమ్మునకే దిగినచో లోకము వానిని నిందించు ॥ చ ॥

అట్లు గాక మనమీ గయునిప్పుడు విడిచిపెట్టి తేను ॥ చ ॥
అధర్మవాదుల మను వాక్యమ్మదిమనకు తగిలి తీరు ॥ చ ॥

యింతే గాకను మరియొక విషయంకూడా వినుమయ్య ॥ చ ॥
ఆ శ్రీకృష్ణుడు బలరాముండును లేక యున్నయెడల ॥ చ ॥

పాండవులందరు పిరికిపందలే అనునిందయు కలదు ॥ చ ॥
అందువల్ల నా కృష్ణుతొకూడా యిపుడు పోరు సలిపి

మనదు బలమ్మును లోకమ్మునకే తెలియచేయువలయు ॥ చ ॥
కావున యుద్ధమే కర్తవ్యమ్మనితోచుచుండెనాకు ॥ చ ॥

హో. : హోయి హోయి అద్భుతంగా మాట్లాడాడు.

కథ : భీమసేనుడు చెప్పిన మాటలు ధర్మరాజుకు కూడా నచ్చాయి ధర్మరాజుకొక్కడికే కాదు అర్జునుడికీ నకులసహదేవులకు కూడా యుద్ధమె నచ్చింది. అందరూ కలసి ఏమైనా సరే గయుని రక్షించి తీరాలి గాని విడిచి పెట్టకూడదన్నారు. ఇది యిలా ఉండగా ఏంజరిగింద అంటే.

హో : ఏం జరిగింది?

కథ : మన సిస్టర్ చెబుతుంది విను,

ఈ కలహానికి ముఖ్యుండైన
నారదడంతట ద్వారకకేగె తందాన తందాని తందన
అచ్చుటకృష్ణుండా నారదుని తందాన తందాని తందన
సముచితరీతినె గౌరవించియే తందాన తందాని తందన

సంగతులేమని అడిగెను బాబూ తందాన తందాని తందన
అంత నారదుండాతనితోడ తందాన తందాని తందన

గయునకు పార్థుండ భయమిచ్చిన తందాన తందాని తందన
వృత్తాంతమును తెలిపాడండీ తందాన తందాని తందన

ఆ మాటలువిని శ్రీ కృష్ణుండు తందాన తందాని తందన
అమితాశ్చర్యము పొందెను బాబూ తందాన తందాని తందన
మౌనితోడ నిట్లని పలికె తందాన తందాని తందన

ఏమి నారదా నిక్కముగానే తందాన తందాని తందన
నా ఆప్తుండౌ ఆ ఫల్గునుడు తందాన తందాని తందన
గయునికిచ్చెనా అభయహస్తమూ తందాన తందాని తందన

కానిమ్మయితే ఇప్పుడే నేను తందాన తందాని తందన
గయుని విడువగా వానికోరుచూ తందాన తందాని తందన
వర్తమానము పంపి చూచెద తందాన తందాని తందన

పాండవులంతట సక్రమమ్ముగా తందాన తందాని తందన
గయుని విడిచిన బాధయెలేదు తందాన తందాని తందన
లేదా తప్పదు యుద్ధము మాకు తందాన తందాని తందన

కథ ఇలా చెప్పి శ్రీ కృష్ణుడు అక్రూరుని పిలిచి "అక్రూరా! నీవు ద్వైత వనంలో వున్న పాండవుల దగ్గరకు వెళ్ళి నేను చంపుతానని ప్రతిజ్ఞ పట్టిన గయుని రక్షించడానికి అర్జునుడు అభయమివ్వడం ఆశ్చర్యంగా ఉన్నదన్నాననీ నా స్నేహం కావలిస్తే వెంటనే గయుని విడిచిపెట్ట మన్నాననీ లేకపోతే నాతో వైరం తప్పదని కూడా వారితో చెప్పు" అన్నాడు. అక్రూరుడు ఆ ప్రకారంగానే ద్వైత వనానికి బయలుదేరి వెళ్ళాడు.

ద్వైత వనమ్మున నా యక్రూరుడు పాండవులను చూచి ॥ చ ॥
సంతసమ్ముతో ధర్మజు చెంతకు చేరినాడు బాబూ ॥ చ ॥

పాండవులందరు ఆప్యాయమ్ముగా వాని నాదరించి ॥ చ ॥
బంధుమిత్రుల క్షేమమ్ములనే అడిగినారు బాబూ ॥ చ ॥

శ్రీ కృష్ణుని కుశలమ్మునడిగిరి అతి ఆత్రముతోడ ॥ చ ॥
కుశల ప్రశ్నలు అతిథి పూజలున్ పూర్తి యైన పిదప ॥ చ ॥

అక్రూరా పనియేమిటంచునా ధర్మాత్ముండడిగె ॥ చ ॥
అక్రూరుండపుడా ధర్మజునితో నీ రీతిగ పలికె ॥ చ ॥

మీదు బావ శ్రీకృష్ణుని పనుపున వచ్చినాడ నేను ॥ చ ॥
గర్వముతో నాగయుడు కృష్ణుని దోసిలందూడ్చెసె ॥ చ ॥

దానితో వానిని చంపగ కృష్ణుడు ప్రతిన బూనినాడు ॥ చ ॥
అట్టిగయునకే మీ సోదరుడు ఫల్గుణుండు తాను ॥ చ ॥

అభయమిచ్చి తన చెంతను చేర్చుకు ఆదరించసాగె ॥ చ ॥
ఇది తగదంచును కృష్ణుడు మీతో చెప్పగోరినాడు ॥ చ ॥

శ్రీకృష్ణుండును మీరలు మిక్కిలి ఆప్తవరులు మరియు ॥ చ ॥
నిత్యము మీ కా కృష్ణుడు సాయం చేయుచునున్నాడు ॥ చ ॥

వాని మేలునే మరచుట మీకది న్యాయము కాబోదు ॥ చ ॥
కావున తప్పక గయుని వెంటనే విడిచి పెట్టవలయు ॥ చ ॥

ఈ విషయమునే కృష్ణుడు మీతో వచించమన్నాడు ॥ చ ॥
గయుని విడనిచో కదనము తప్పదటంచు పలికినాడు ॥ చ ॥

మహామహుండౌ ఆ శ్రీ కృష్ణుడు స్వయముగా తానిట్లు ॥ చ ॥
ప్రార్థించుటయే మీ సుకృతమని మీరలు గ్రహించి ॥ చ ॥

వాని మాటపై నడవగోరెదను పాండు పుత్రులంతా... ॥ చ ॥

హా : ఊ! అక్రూరుడు రాయభారం బాగానే నడిపాడు ॥ చ ॥

కథ : అంతట ధర్మరాజు అక్రూరునితో ఏమన్నాడయ్యా అంటే అక్రూరా నీవు చెప్పిన విషయాలన్నీ తెలిశాయి అయితే శ్రీకృష్ణునితోనేనిలా అన్నానని చెప్పు''

హా : ఏమిని?

కథ : నాకంటెను ఆవాసుదేవుడు తందాన తందాని తందన
పిన్నవయస్కు డగుటచేతను తందాన తందాని తందన
నే వందనములు చేయగరాదు తందాన తందాని తందన
కావున బ్రతిమాలితిననుమయ్యా తందాన తందాని తందన
తన కృపచేతనే మాకీ భువిని తందాన తందాని తందన
అంతులేని యశమొచ్చినదనుము తందాన తందాని తందన

అయితే ముందుగ అభయంబిచ్చి తందాన తందాని తందన
యిప్పుడు గయునే వెడలగొట్టుట తందాన తందాని తందన
అపనిందల పాలగుటయెననుము తందాన తందాని తందన

మాకు చెడ్డదౌ కీర్తిదెచ్చుట తందాన తందాని తందన
వానికి తగదని చెప్పుమునీవు తందాన తందాని తందన

మేమెల్లప్పుడు వాసుదేవునే తందాన తందాని తందన
నమ్మినారమనికూడా పలికి తందాన తందాని తందన

తన జన్మములో మా పల్గునుడు తందాన తందాని తందన
చేసిన తప్పిది యొకటేననుము తందాన తందాని తందన

ఏ విధముగానైనను గాని తందాన తందాని తందన
పార్ధుని తప్పుకు తాక్షమియించి తందాన తందాని తందన
గయుని రక్షణము సేయమంచును తందాన తందాని తందన
మేము కోరినామంచు చెప్పుము తందాన తందాని తందన

హా. : సెబాష్. ధర్మరాజు సమాధానం చాలాచక్కగాచెప్పాడురా!

కథ : తర్వాత భీమసేనుడు అక్రూరునితో తన మాటలుగా శ్రీకృష్ణునికిలా చెప్పమన్నాడు " అక్రూరా ఇంతవరకూ ఎన్నడూ మేము బావ గారైన శ్రీకృష్ణుని మాటదాటలేదు. అయితే నీతి మార్గాన్ని తప్పి చరించడం మాకు చేతకానిపని. ఇప్పుడు గయుని విడిచిపెట్టడం అవినీతి, అధర్మం, అక్రమం మాత్రమే గాక అపఖ్యాతికి కూడా మూలకారణం కనుక యీ విషయంలో యెలా అయినా సరే దయచూపించి అర్జునుడ్ని గయుడ్నీ కాపాడ వలసిందని నేను ప్రార్థించినట్లు కృష్ణునితో చెప్పు అన్నాడు. తర్వాత అర్జునుడేమన్నాడంటే.

అక్రూరా మా బావకూ ॥ సై ॥ వందనమ్ములే చెప్పుమా ॥ సై ॥
కృష్ణుండు దైవంబన్నిది ॥ సై ॥ లోకమెరింగిన సత్యమే ॥ సై ॥

మాకా పూజ్యుడు చేసిన ॥ సై ॥ మేలు మరచిపోమంచునూ ॥ సై ॥
వాసుదేవునకు చెప్పుము ॥ సై ॥ అయితే ప్రస్తుతమందున ॥ సై ॥

వినలేమాతని మాటనూ ॥ సై ॥ ఏమ నన్యాయమ్ముగా ॥ సై ॥
మేమెన్నడును నడువమూ ॥ సై ॥ కావున యీ విషయమ్ములో ॥ సై ॥
పట్టు విడువగాచెప్పుమూ ॥ సై ॥

కథ : ఆ తర్వాత నకులుడేన్నాడంటే

నాదు మాటగా చెప్పుము కృష్ణునకీ మాటను నీవు ॥ చ ॥

సుగుణ రాశియు నిరపరాధియౌ ఆ గయునిపై పగను ॥ చ ॥
సాధించుటకే సంకల్పించుట తనకు తగనిదనుము ॥ చ ॥

ఆకాశమ్మున పోవు గయుడు తాచూడకుండగాను ॥ చ ॥
పొరపాటుగ ను మ్మివేసెను కృష్ణుని దోసిటలోపలను ॥ చ ॥

ఇంతమాత్రముకే ఆసుగుణునిపై పగన్యాయముకాదు ॥ చ ॥

గయుడా కృష్ణుని పరమభక్తుడే యిక అర్జునుడన్న ॥ చ ॥

ప్రేమ పాత్రుడౌ స్నేహితుండు మా బంధువుండుకూడా ॥ చ ॥

గాననిద్దరిని కాపాడుట తన కర్తవ్యమ్మనుము ॥ చ ॥

హా : బేష్ బాగుంది.

కథ : అటు పిమ్మట సహదేవుడు కూడా తన అన్నగార్ల అభిప్రాయమే తన అభిప్రాయంగా కృష్ణ పరమాత్మకు తెలియచేయమన్నాడు. అంతట అక్రూరుడు వారితో ఆ ప్రకారంగానే కృష్ణునకు చెప్ప గలనని చెప్పి అర్జునునితో "అర్జునా నీ భార్య సుభద్రా దేవి నీకోసం

వేచి వున్నది అన్నాడు. సుభద్రాదేవికూడా వచ్చినదని తెలియగానే అర్జును డామె వద్దకు వెళ్ళి ఎందుకొచ్చావని అడిగాడు అప్పుడు సుభద్ర భర్తతో ఇలా అన్నది.

మా యన్న కృష్ణుండు అక్రూరుచేతనే
పంపియుండిన వార్త విన్నారుగా ॥ శ్రీ ॥

సర్వజ్ఞుడును పూజ్యుడైనట్టివానితో
మనకు శతృత్వమ్ము సరికాదుగా ॥ శ్రీ ॥

నిత్యమ్ము మన కెన్నో యుపకృతులు చేసేటి
నా సోదరుని మాట పాలించుడీ ॥ శ్రీ ॥

లేనిచో లోకాననపకీర్తి కలుగును
మనకతని యండయున్ లేకుండును ॥ శ్రీ ॥

కథ : యీ మాటలు విన్నాక అర్జునుడు భార్యతో ఏమన్నాడంటే "వెర్రిదానా! నీ అభిప్రాయం గ్రహించాను. పుట్టింటిపై నీకున్న అభిమానం కూడా నాకు తెలియకపోలేదు. అయితే నువ్వు దూరమాలోచించ కుండా యిప్పటి నీ సుఖాన్నే దృష్టిలో పెట్టుకుని యిలా అంటున్నావు. ఏమైనా సరే యీ విషయంలో నేను శ్రీ కృష్ణునికి జడిసి గయుని విడవడం మాత్రం జరగదు" అనగానే ఇక మారు మాటాడ లేక సుభద్ర పుట్టింటికి అక్రూరునితో కలసి వెళ్ళిపోయింది. అక్కడ

అక్రూరుని ఆగమనము గాంచిన ఆ శ్రీకృష్ణుడు ॥ చ ॥
పాండవులందరి యోగ క్షేమాల్ అడిగి నాడు బాబూ ॥ చ ॥

అంతట అక్రూరుండీ రీతిగా పలికెను కృష్ణునితో ॥ చ ॥
పాండవులందరు క్షేమము గానే మసలుచునున్నారు ॥ చ ॥
మీ మాటలునే చెప్పితి వారికి తేటతెల్లముగను ॥ చ ॥
సావధానముగ వినియా పిమ్మట ధర్మజుడిట్లనియె ॥ చ ॥

తెలియని తనమున పార్ధుడుగయునకు అభయంబిచ్చినాడు ॥ చ ॥

యిదివరకెన్నండిట్టి తప్పులను తాచేయగలేదు ॥ చ ॥
యిటుపై కూడా పొరపాటేమియు చేయడర్జునుండు ॥ చ ॥

యిప్పుడుగయునే కావకున్నచో లోక నిందకలుగు ॥ చ ॥
కావున ఫల్గున గయులనెట్టులో కృష్ణుడే కాయాలి ॥ చ ॥

ఈ విధమ్ముగా ధర్మజుడాడిన మాటను సోదరులు
ఒక్కమ్మడిగా బలపరచారో కృష్ణ పూర్తిగను ॥ చ ॥

కథ : అక్రూరు డిలా చెప్పగానే బలరాముడు కృష్ణునితో చూశావా తమ్ముడా! నీవు ప్రత్యేకంగా కబురుచేసినా కూడా పాండవులు లెక్క చేయకుండా నిన్నే తిరస్కరించి పొగరు బోతు తనంగా ప్రవర్తించారు'' అన్నాడు. అప్పుడు కృష్ణుడు సుభద్రను పిలిచి చూశావా తల్లీ నీ భర్త ఎలా చేసాడో'' అన్నాడు.

అంత సుభద్రయు శ్రీ కృష్ణుడ్ని తందాన తందాని తందన
బ్రతిమాలెను తన భర్తను గావ తందాన తందాని తందన

లోక నిందకే వెరచి పాండవుల్ తందాన తందాని తందన
యిట్లొనరించి రటంచు పలికెను తందాన తందాని తందన

ఎన్ని చెప్పినను శ్రీకృష్ణుండు తందాన తందాని తందన
తన పంతమ్మును మానగలేదు తందాన తందాని తందన

వేరుదారియే లేక సుభద్ర తందాన తందాని తందన
రుక్మిణి దేవిని చేరి ఆమెతో తందాన తందాని తందన
విషయములన్నియు వివరించినది తందాన తందాని తందన

తనదు భర్తనే కావమన్నది తందాన తందాని తందన

రుక్మిణి కూడా ఆ మాటలతో తందాన తందాని తందన
యెంతో కలతను చెంది వెంటనే తందాన తందాని తందన

తన ప్రాణేశుని ప్రార్థించినది తందాన తందాని తందన

అప్పుడు కూడా శ్రీ కృష్ణుండు తందాన తందాని తందన
పట్టిన పట్టును విడవగలేదు తందాన తందాని తందన

హా : అయితే యుద్ధానికి దిగాడన్నమాట!

కథ : ఆ పాండవులతో ముఖ్యంగా పార్థునితో యుద్ధంచేయడానికి శ్రీకృష్ణుడు సర్వసన్నద్ధుండై వెంటనే బయలుదేరి వెళ్ళాడు. సంగతి తెలియగానే పాండవులు కూడా యుద్ధానికి సన్నద్ధులయ్యారు. ద్వైతవనానికి రాగానే శ్రీ కృష్ణుడు అర్జునితో ఏమన్నాడోయ్.

ఓ ఫల్గుణుడా దూరాలోచన లేశమైన లేక ॥ చ ॥
నాతో పోరునకీతీరుగనే సంకల్పించావా ॥ చ ॥

మనస్నేహమ్మును మన బంధుత్వమును మరచిపోయినావా ॥ చ ॥
మీకెల్లరుకును నే నొనరించిన మేలు మరచినావా ॥ చ ॥

ఏదోరణమున శివుని జయించిన గర్వమ్మును బూని ॥ చ ॥
నాతో పోరుకు సిద్ధంబైతే పతనము కాగలవు ॥ చ ॥

యిప్పటికైనా గయుని విడువుమా యీ సమరము మాని ॥ చ ॥
అని ఈ రీతిగ ఆ శ్రీకృష్ణుడు వచియించుటతోనే ॥ చ ॥

పార్థుడు వానికి వందనాల నే సలిపి యిట్టులనియె ॥ చ ॥
ఓ శ్రీకృష్ణా నీకెన్నడు నేనెదురు తిరగలేదు ॥ చ ॥

బలవంతుడనను గర్వమొకింతయు ప్రదర్శించలేదు ॥ చ ॥
మనస్నేహమ్మును బంధుత్వమ్మును మరువగ లేదయ్యా ॥ చ ॥

అయితే ధర్మము విడువలేకయే యిట్లు సిద్ధమైతి ॥ చ ॥
సమరోత్సాహముతో నేనిప్పుడు పోరుకు రాలేదు ॥ చ ॥

నీతో సమరం బేమిటంచు నేకుమిలిపోవుచుంటి ॥ చ ॥

కథ : అంతటట కృష్ణుడు అర్జునితో "ఈ కల్లి బొల్లి కబుర్లకేంలే పార్థా నిజంగా నాపై నీకాదరాభిమానాలుంటే నామాట యిలా త్రోసిపుచ్చవు. అదీ గాక ఆనాడు నిండు కొలువులో దుశ్శాసనుడు ద్రౌపది వస్త్రాలు అపహరించే టప్పుడూ కౌరవులు లక్కయింటిని కాల్చేటపుడు, దుర్మార్గులు భోజనంలో విషం కలిపి పెట్టేటప్పుడు నా అవసరం వచ్చింది. ఈ నాడు మీకు అవసరం లేదు కనుక యిలా కయ్యానికి సిద్ధమవుతున్నావ్ అన్నాడు.

యీ విధమ్ముగ పార్థ శ్రీకృష్ణులిద్దరికి
వాగ్యుద్ధమే జరిగెతీవ్రమ్ముగా ॥ శ్రీ ॥

ఏది ఏమైనా గయుని విడువంగ తా
అంగీకరించలేదా పార్థుడు ॥ శ్రీ ॥

అంత శ్రీ కృష్ణుడు తన విశ్వరూపమ్ము
పాండు మధ్యమునకు చూపించెను ॥ శ్రీ ॥

తనివి తీరగ చూచి దానితో పార్థుండు
తన జన్మ తరియించెనని చెప్పెను ॥ శ్రీ ॥

ఇకనైనా నా గయుని విడిచి పుచ్చు మటంచు
తుదిసారి కోరెనా శ్రీ కృష్ణుండు ॥ శ్రీ ॥

అందులకు మాత్రమా అర్జునుండెంతకును
లొంగకయె పట్టుతో తానుండెను. ॥ శ్రీ ॥

అంత సమరమ్ములో నను గెల్తువాయంచు
ప్రశ్నించె పార్థునా శ్రీకృష్ణుడు ॥ శ్రీ ॥

అంత నా పార్థుండు వానితో ఓ కృష్ణా యుద్ధ ఫలిత మెట్లు
గ్రహింతును ॥ శ్రీ ॥

నీతో పోరులో గెల్చినను ఓడినను
నా జన్మనిక్కముగా తరియించును ॥ శ్రీ ॥

హా. : బాగానే మాట్లాడాడు అర్జునుడు

కథ : ఇలా మాటకు మాట సమాధానం చెప్పడమే గాని యెంతకూ తను చెప్పిన దానికంగీకరించనందువల్ల పార్థుని పై శ్రీకృష్ణునికి చాలా ఆగ్రహమొచ్చి కాలితో తన్నాడు.

హా. : తన్నడమే!

కథ : అవును అయితే అప్పుడర్జునుడతనితో "ఓ కృష్ణ పరమాత్మ! నిజంగా ఈ వాళ నా జన్మ తరించింది. బలిచక్రవర్తి , కాళీయుడు మొదలైన వారు దేనినైతే తమ శిరస్సుల మీద ధరించి పావనులయ్యారో ఆ పవిత్ర పాదములు నా శిరస్సును కూడా అలంకరించాయి. అయితే గట్టిగా నున్న నా శరీరాన్ని తన్నడం వల్లన నీ పాద పద్మాలు నొప్పి పెట్టివుండవచ్చు. దయచేసి యిలాయిప్పిస్తే పాదాలొత్తగలను అన్నాడు.

హా : బలే అంతకోపంలోనూ హాస్యంగా కూడా మట్లాడాడన్నమాట

కథ : హాస్యం కాదు అది భక్తి. అక్షరాలా నిజం అర్జునుడిలా అనగానే కృష్ణుడు చేతకానివాడా యుద్ధం చేయడానికి భయపడి పాదాలిమ్మని ఆశ్రయిస్తున్నావా అన్నాడు దాంతో ఏం జరిగిందయ్యా?

బలాధికుండగు పార్థునకప్పుడు ఆగ్రహమ్ము కలిగె ॥ చ ॥
శ్రీ కృష్ణునిపై ఘాటగు మాటలు వాడి నాడతండు ॥ చ ॥

కృష్ణుడు కూడా పాండు మధ్యముని గట్టిగ తిట్టాడు ॥ చ ॥
మాటలయుద్ధం నిజయుద్ధంగా మారిపోయెనంత ॥ చ ॥

శ్రీ కృష్ణుడు తన సుదర్శనమును చేత బూనినాడు
ఫల్గుణుండు తన గాండీవమ్మును ధరియించెను బాబూ .. ॥చ॥

కృష్ణుండంతట యీ విధమ్ముగా ప్రతిజ్ఞ బూనాడు ॥ చ ॥
జగన్నాథుడను నేనే అయినచో నా సుదర్శనమ్ము ॥ చ ॥

నేడీ పార్థుని శిరమును తప్పక త్రుంచుదెబ్బలోన ॥ చ ॥
అంతట పార్థుడు మారు శపథమె పట్టినాడుయిట్లు ॥ చ ॥

నేనత్యుత్తమ స్త్రీకి జన్మించిన వాడనె అయియున్న ॥ చ ॥
న్యాయవర్తనుడు ధర్మజుకే సోదరుండనేని ॥ చ ॥
శ్రీహరి పాదమ్ములనేనిత్యము నమ్మియుంటినేని ॥ చ ॥

నా గాండీవము సుదర్శనమును అడ్డుకొనును నేడు. ॥ చ ॥

హా. : భేష్, భేష్! యిద్దరూ సరైన ప్రతిజ్ఞలు పట్టారు. ॥ చ ॥

కథ : అంతట అర్జునా యింతటితో నీవు అంతమొందినట్లే అంటూ శ్రీ కృష్ణుడు సుదర్శన చక్రం, అర్జునుడు "కృష్ణా కాచుకో అంటు పాశు పతాస్త్రం విడిచిపెట్టబోయారు సరిగా ఆ సమయానికి ఏం జరిగిందో తెలుసా?

హా. : ఏం జరిగిందంటే !

కథ : మూడు కన్నులతో వెలిగే దేవుడు పులితోల్ ధారుండు ॥ చ ॥

తలచిన వారిని కాచేపూజ్యుడు ఆ పరమేశ్వరుడు ॥ చ ॥

చట్టున నచ్చట కొచ్చి యిద్దరకు మధ్య నిలిచినాడు. ॥ చ ॥

ఆగుమర్జునా ఆగుము కృష్ణా అని పలికాడతడు ॥ చ ॥

కృష్ణుండంతట శంకరుతో నాపార్థుడెదోషియనెన్,
శ్రీ కృష్ణునిదే పొరపాటనుచు అర్జునుండు పలికె. ॥ చ ॥

హా : బలే బాగుంది. అయితే మధ్య వర్తి అయిన పరమశివుడేమన్నాడు?

కథ : వారిద్దరూ ఇలా తప్పునుఒకరిమీద ఒకరు తోసుకుంటుంటే శివుడు కలగచేసుకుని ఇలా అన్నాడు

హా : ఎలా అన్నాడు?

కథ : సిస్టర్ చెపుతుంది విను.

వినుమా పార్థా విను శ్రీకృష్ణా తందానా తాన తందనా
క్రిందికి చూడక ఉమ్మివేయుట తందానా తాన తందనా
మొట్టమొదట నా గయునితప్పయా తందానా తాన తందనా
తెలియక చేసెనటంచు నెంచక తందానా తాన తందనా
శపథముపట్టుట కృష్ణుని తప్పు తందానా తాన తందనా
రెంటిని కూడా తెలియకుండగా తందానా తాన తందనా
అభయమిచ్చుట పార్థుని తప్పు తందానా తాన తందనా
ఈ విధముగా ముగ్గురి లోపం కలదీ విషయమందు తందానా తాన తందనా
కావున సంధియే యిప్పుడు అత్యుత్తమము.

కథ : శంకరుడిలా చెప్పగానే శ్రీ కృష్ణుడు అర్జునుడు కూడా శాంతించారు. ఎవరి శపథాన్ని వారు ఉపసంహరించుకున్నారు కూడా.

హా : బలే బాగుంది

కథ : తర్వాత శ్రీ కృష్ణ పరమాత్మ ఏంచెప్పాడో తెలుసా?

హా : ఏమన్నాడు

కథ : ఓ మహాదేవా ఒక్కమాటనే వినుమా నీవిపుడు ॥ చ ॥

నేనీ నాటక మాడుటలోనొక కారణము కలదు ॥ చ ॥

గయుడు నిత్యము నన్నే కొలిచెడి పరమభక్తుడగుట ॥ చ ॥

వానిని పరీక్షచేయుట కొరకే శపథము పట్టాను.

పోతే నాదు సహాయము లేనిచో ఈ పాండవులంతా ॥ చ ॥

బ్రతుకజాలని అసమర్ధులనే లోకనింద కలదు. ॥ చ ॥

అది తుడిచిపెట్టుటకొరకే పార్ధునితో పోరుకు దిగితి. ॥ చ ॥

రెంటిలో కూడా సంపూర్ణంబగు ఫలము కానిపించె. ॥ చ ॥

హా : అదా దొంగ కృష్ణుని ఎత్తు.

కథ : మరేమనుకున్నావ్, అంతట గయుడు, పాండు పుత్రులకు, శ్రీకృష్ణునకు, పరమశివునకు అంజలి ఘటించి సంతోషంగా తన రాజ్యానికి వెళ్లిపోయి హాయిగా కాలం గడప సాగాడు. పొరపాటున ఆవేశంతో తామన్న మాటలకు క్షమించమని పాండవులంతా కృష్ణుని ప్రార్ధించారు. శంకరునికి కూడా వారు అంజలి సమర్పించారు. అంతట పరమేశ్వరుడు తన లోకానికి వెళ్లిపోగా కృష్ణార్జునులు ఎప్పటివలె ఆప్తమిత్రులై సంచరించసాగారు.

హా : అద్భుతంగావుంది

కథ : పదండి. కథ కంచికి మనమింటికి.



# 12. భగవద్గీత

**(బుఱ్ఱ కథ)**

1. అధ్యాయము

## అర్జునుని విషాద యోగము

భగవద్గీతా గానమూ పావనగంగాపానమూ

ధర్మక్షేత్రమై యొప్పెడూ....... సై
కురుక్షేత్రమున గూడినా ........ సై
పుత్రులు దుర్యోధనాదులూ ......... సై
పాండు రాజ తనయాదులూ ......... సై
ఏమి చేసిరో చెప్పు మా విందును నేను సంజయా ॥ భ ॥

వ॥ ఇట్లు ధృతరాష్ట్రుడడుగగా సంజయు డేమన్నాడంటే...
రాజ రాజ మహరాజా కౌరవ రాజా వినుమయ్యా...
పాండవ సైన్యము వ్యూహము మాదిరి పన్ని యుండుట చూచి
దుర్యోధనుడు వెంటనే వెళ్ళెను. ద్రోణ సమీపమునకు ॥ రా ॥

వ॥ వెళ్ళి ఏమంటున్నాడంటే.....

దేవ దేవ గురుదేవా రణజయ భావా వినుమయ్యా
సర్వసముద్భంబగు ఆ పాండవ సైన్యము చూచావా
ఆ దండన భీమార్జునసములై అలరుచున్నవారూ
దృష్ట కేతువూ మత్స్యవిభుండును ద్రుపదుడు పురజిత్తూ
శైభ్యుడు సాత్యకి కుంతిభోజుడు చేకితానుడుండె
ఉత్తమౌజుడూ కాశీరాజూ యుధామన్యనృపతీ
ఆహవ నిపుణులు ద్రౌపది పుత్రులు  అభిమన్యాదులునూ
ప్రముఖ వీరులూ మహా రధులునూ బలవంతులు గలరు. ॥ దే ॥

వ॥ పాండవ సేనలో వీళ్ళంతా ఉన్న విషయం ద్రోణాచార్యుల వారికి తెలియదని దుర్యోధనుడు చెబుతున్నాడా? ఏమిటి? కాదు, కాదు యుద్ధ రంగంలో జాగ్రత్త పడడానికి హెచ్చరించడం అన్నమాట. ఇంతే కాక ఇంకా ఏ మంటున్నాడంటే :

దేవ దేవ గురుదేవా రణజయభావా వినుమయ్యా...
మన సైన్యంలో ముఖ్యులు దెల్పెద నీవూ భీష్ముడు, కర్ణుడు, కృపుడు,
అశ్వత్థామా, భూరిశ్రవుడూ జయద్రదుండు వికర్ణాదులూ
నా నిమిత్తమై తమ ప్రాణాలను నాశన మొనరింప
పోరాటంలో నిలచినారయా పూజ్యులు ప్రియులంతా
యా పితామహుడు భీష్ముడు సేననెమాడ్కి గాంచువాడు.

వ॥ అని ఒకమారు భీష్ముని వైపు జూచి వెంటనే
రాజ రాజ మహరాజా కౌరవ రాజా వినుమయ్యా
కురు వృద్ధుండగు భీష్ముడు ముదముతో పొంగి పొరలినాడూ
దుర్యోధనుడు సంతసించుటకు భుం భుం భుమ్మనుచు
శంఖ నాదమును చేసినాడు నిశ్శంకమయ్యె సేనా
కౌరవసేనలు భేరీ రవములు క్రమ్ముకున్నవండీ
పణవానకములు భూమ్యాకాశము బ్రద్దలు చేశాయి. ॥ రా ॥

వ॥ అప్పుడేం జరిగిందంటే :

తెల్లగుఱ్ఱముల రథమును త్రోలే నల్లనయ్య చూచీ
పాంచజన్యమును మ్రోగించగనే పార్థుడు తలనెత్తి
దేవదత్తమను శంఖము నూదెను దిక్కులెల్ల మ్రోయ ॥ దే ॥

వ॥ అంతే గాక :

అనంత విజయము యుధిష్టరుండు
పౌండ్ర శంఖమును భీమసేనుడు
సుఘోష శంఖము నకులుడు యూదే
మణిపుష్పకము సహదేవుండు
కాశీరాజు దృష్టద్యుమ్నుడు
తమ తమ శంఖాలన్నిటి నొకటె దాటిగ నూదారూ
ప్రపంచమంతా నిండి యా ధ్వనుల్ ప్రతిధ్వనించాయి ॥ విన ॥

వ॥ అప్పుడు యుద్ధానికి తయారుగా నున్న కౌరవ సేవను అర్జునుడు చూచి విల్లు ఎక్కుపెట్టి శ్రీకృష్ణునితో ఇలా అన్నాడు.

చిత్తగించుమా నాదు మనవిని శ్రీనివాస శౌరి

రెండు సేనల మధ్యన రథమును యుండనిమ్ము కృష్ణా
దుర్యోధనునకు ప్రియము కోరిన దొర లెవరున్నారో

వారల చూచెద కన్నుల నిండా వరుసగాను నేను

ఎవరెవరులతో పోర వలయునో ఎరుగవలను ముందే ॥ చి ॥

వ॥ ఆ తెల్ల గుఱ్ఱాల రథమును రెండు సేనల మధ్య నిలిపిన వాడై యుద్ధానికి ఏ తెంచిన కౌరవ యోధుల చూపింప

కౌరవ సేనను పార్థుడు లేచి కలయ చూచినాడు ॥ చి ॥

వ॥ ఆ కౌరవ సేనలో ఎవరెవర్ని చూచాడంటే :

పఠన శీల గీతామృతలోలా పావనగుణ జాలా

తాతల తండ్రుల గురువుల మామల తమ్ముల నన్నలనూ
పుత్రుల మిత్రుల పౌత్రుల చూచీ భోరున ఏడ్చాడు ॥ ప ॥

వ॥ ఎందుకంటే :

చిత్తగించుమా నాదగు మనవిని శ్రీనివాస శౌరి
బావా కృష్ణా నిలువలేను ఈ భండనమున నేను
సర్వావయవములు గజగజ వణకుచు చమటలు పోశాయి.
ఎండెను నాలుక చేతి నుండి నాగాండీవము జారే,
శకటముపై కూర్చొనుటకు గూడ శక్తి జాలదయ్యా ॥ చి ॥

వ॥ ఎందుకంటే .....

బంధుల గురువుల చంపుకొనుటకా భండనంబు కృష్ణా
చేతులార నా ఆప్తుల జంపి ప్రీతి చెందగలనా
కులపు పెద్దలు లేని కుటుంబము కలుషితంబు గాదా
ఆయనర్థములన్నిటికీ నేనంకురాన్ని గాదా
పాపము చేసిన నాకు నరకము ప్రాప్తించుట నిజము
ఎంత ఘోరమున కొడిగట్టితినే నేనెంత చెడ్డవాడా
యుద్ధము సేయను బాణము పట్టను యూరకుందు బావా
ఆయుధ హీనుని శత్రులు చంపిన అదియు మంచిదనుచు
శరచాపాలను వదలి రథముపై చతికిల బడ్డాడూ ॥ రా॥

* * *

## 2. అధ్యాయము

## సాంఖ్య యోగము

వ॥ ఓ ధృతరాష్ట్ర మహారాజా! అలాంటి దుఃఖంతో కన్నీరు కార్చే అర్జునుని చూచి శ్రీకృష్ణు డేమన్నాడంటే :

వినరా భారత వీరా గీతను వీనుల విందుగను ॥

ఇట్టి సమయమున నీకీ మోహము ఎట్లు కలిగెనోయీ
పిరికిపందవని పారుబోతువని పిలువబడుదవోయీ
భీష్మాదులను ఎటుల ద్రుంతునను భీతి చెందకోయీ
గాండీవము చేబట్టి యుద్ధమునకు కదలిలెమ్ము పార్థా ॥ వి ॥

వ॥ అది విని అర్జునుడే మంటున్నాడంటే :

పూజ్యులను హతమార్చ వచ్చే భోగములు నా కెందుకూ
పచ్చి నెత్తుటి కూటి కంటె భిక్ష మెత్తెద కేశవా

వ॥ అనేసరికి శ్రీకృష్ణుడు డేమంటున్నాడంటే :

క్షత్రియున కపకీర్తి గద బిక్షాటనముచే అర్జునా
ధర్మమును యోచించి నడచుట తగిన పని యని తలచుమా

వ॥ ఇది విని అర్జునుడేమన్నాడంటే :

యుద్ధమా భిక్షాన్నమా నా పద్ధతికి యనుకూలము,
ధర్మమేది యధర్మ మేదియో త్వరగ తెల్పుము కేశావా!

వ॥ అని అడిగేసరికి శ్రీకృష్ణుడేమన్నాడంటే :

భగవద్గీతా గానమూ - పావన గంగా పానము

ఏడువతగని వారికై .............. సై
ఏడ్చుచుంటివి బేలవై.............. సై
దేహ దేహముల భేదమూ.............. సై
తెలిసిన పండితు లెపుడూ.............. సై
చచ్చిన బ్రతికిన వారికై జాలి దుఃఖములు పొందరూ ॥ భ ॥

వినరా భారతవీరా గీతను వీనుల విందుగనూ
నేనూ నీవు భీష్ముడు ద్రోణుడు నిలచి యుందు మెపుడూ
ఈ దేహాలను పొందక పూర్వము ఇటు పిమ్మటగాని

మన శరీరములు నశించిపోయిన యునికి శాశ్వతంబే
జీవులకీ దేహమున బాల్యము, యౌవనము జరయూ

వరుసగ వచ్చిన యటులే మరణము వచ్చు నొక్క రోజూ
దీని తెలుసుకొని మోహము చెందరు ధీరులు, పండితులు

అయితే వీళ్లందర్నీ చూచి నీవు దుఃఖ పడడానికి కారణం ఏమిటంటే:

నీవు నేనూ తేడా ఏడ్వను మానుక మొదలో యీ
ఇంద్రియాలలో ఆ మమకారము విషయాదుల జొచ్చి
సంయోగాలను వియోగాలను సంతస ఖేదముల
కలుగజేయును వాటిని బొందక గనుము ముక్తి త్రోవ ॥ వి ॥

వ॥ ఇంద్రియాలంటే ఏమిటో? విషయాలంటే ఏమిటో వివరంగా చేప్తా విను. భగవద్గీత వేదాంత శాస్త్రం. ప్రతీ శాస్త్రానికి పరిభాషా అంటూ ఉంటుంది. ఆ పదాలు కొన్ని తెలిసి ఉంటే కాని ఆ శాస్త్రం తేలిగ్గా బోధ కాదు చెప్తా విను.

కన్ను, ముక్కు, నాలుక, చెవులు, కాయము అను ఐదు
ఇంద్రియములు అవి గ్రహించు వాటిని విషయాలంటారూ

వ॥ సుఖాన్ని దుఃఖాన్ని సమానంగా తలచే ధీరుడు మోక్షం పొందడానికి తగి యుంటాడు. అంతేగాక ఎప్పుడూ ఉండే ఆత్మకు లేకపోవడం లేదని అనిత్యమైన శరీరానికి నిత్యం ఉండదనీ ఈ సదసత్తులైన ఆత్మ దేహముల యొక్క విచారణ చేస్తాడు శ్రీకృష్ణుడు ఏమంటున్నాడంటే :

ఆత్మ అంతటా నిండి యుంటచే అంతరించబోదూ కుంతీ కుమారా...
ఆత్మను చంపేవాడు ఎచ్చటా అగుపించక బోడూ ॥ కుం ॥
చంపబోదు అది చావబోదని శ్రద్ధగ వినుమయ్యా ॥ కుం ॥
చచ్చేటప్పుడు దేహమేను యీ సంగతి వినుమయ్యా ॥ కుం ॥
చినిగిన గుడ్డల విడిచి ఎట్లు నవచేలావ్‌గట్టెదమో ॥ కుం ॥

అటులే చినిగిన శరీరాలను ఆత్మ వదలి వేసి ॥ కుం ॥
క్రొత్త క్రొత్త దేహాల ధరించుట క్రొత్త దేమిగాదు ॥ కుం ॥

వ॥ ఇంకా ఈ ఆత్మ :

శస్త్రాల భేదింప బడదయా
అగ్నిచే దహింప బడదయా
నీటిచే తడుప గా బడదయా
గాలిలో ఆరగా బోదయా
పంచభూతాలచే బాధింపబడదయా
పంచేంద్రియాల కగుపించదయా

వ॥ ఇంతేగాక అర్జునా :
పుట్టిన వాడు గిట్టుట సత్యము
గిట్టినవాడు పుట్టుట సత్యము
పుట్టుట గిట్టుట ఆపరానిది
గిట్టిన పిదప ఎట్టులుండెనో
పుట్టక పూర్వము ఎట్టులుండెనో
అట్టి యాత్మ యీ ఇంద్రియాలకు అంతు చిక్కదయ్యా
అనుభవ మాత్రముచేత తెలియునది ఆత్మ తత్వమయ్యా

వ॥ అలాంటి ఆత్మానుభవానికి నీవు ప్రయత్నించినా యుద్ధము చేయను అనడానికి వీలు లేదు. ఎందుకంటే

క్షత్రియ జాతికి ధర్మము యుద్ధము చక్కగ వినుమోయి

యీ సమరములోన చచ్చిన రాజు స్వర్గవాసి యగును
బ్రతికి యున్నచో జయమును రాజ్యము ప్రాప్తించునుగా ...

వ॥ అందుకని :

సుఖదుఃఖాలను లాభ నష్టముల సమముగ నెంచీ ॥ కుం ॥
ఫలమాశింపక యుద్ధము చేసిన పాపమంటదోయీ ॥ కుం ॥

జ్ఞానయోగము కర్మయోగము కనుక రెండు నొకటే ॥ కుం ॥
వేరు వేరుగ నుండవు వాటిలో భేదమెంచలేము ॥ కుం ॥

ఫలితము కోరక పనులు చేయుమతి నిలచి కుదురుకొనుము
పనిని చేయుటలో గల పెత్తనము ఫలితమందు లేదు ॥ కుం ॥
ఫలము కలిగినా కలుగ కున్న సమభావముతో నుంటే ॥ కుం ॥
చావు, పుట్టుకా సంసారాదుల సంకెలలూ వీడూ ॥ కుం ॥
మాయబోయి వైరాగ్యము కలిగి సమాధి నందెదవు ॥ కుం ॥

వ॥ కాబట్టి :

యోగాభ్యాసముచే నీ మనసును బాగుచేసుకొమ్ము
మనసుకు నిలకడ లేనిచో నాశము గనుట నిశ్చయమ్ము

వ॥ అది ఎలాగంటే :

విషయ చింతచే విషయాసక్తి
విషయాశక్తిచే కోరిక కల్గును
కోరిక వలనే క్రోధము కల్గును
క్రోధము వలనే మోహము కలుగును
మోహము చేతనే విస్మృతి కలుగును
విస్మృతి చేతనే బుద్ధి నాశము
బుద్ధి నాశమే సర్వనాశమని శ్రద్ధగ వినుమోయీ
విషయ చింతయే చెడుకు మూలమని వినుమోయి పార్థా

వ॥ కాబట్టి మనస్సుకు నిలకడ కలిగిన :

శాంత నిష్టుడగు స్థిత ప్రజ్ఞుడీ సరణి నుండునయ్యా
అహంకారమమ కారాలాతని ననుసరించ లేవూ
ఇట్టి దానినే బ్రహ్మిస్థితియని ఎరుగుమోయి పార్థా
బ్రహ్మి స్థితిని పొందిన నరునకు ప్రాప్తియే మోక్షంబు
అనుచు సాంఖ్యయోగమును కృష్ణుడు అర్జునునకు చెప్పే ॥ రా ॥

* * *

3. అధ్యాయము

## కర్మ యోగము

వ॥ ఓ ధృతరాష్ట్రభూపతీ ! అపుడు అర్జునుడు శ్రీకృష్ణునితో ఏమని అడుగుచున్నాడంటే? హే! కృష్ణా!

కర్మము కంటే జ్ఞానము గొప్పని కర్మ చేయుమనుచు

మడత మాటలతో బుద్ధిని యూపి మాయచేతు వేల
కర్మమో జ్ఞానమో ఏదోయొకటి గట్టిగ చెప్పుమయ్యా.

వ॥ అపుడు శ్రీకృష్ణ పరమాత్మ ఏమంటున్నాడయ్యా అంటే :
కర్మము చేయక జ్ఞానము అసలే కలుగదోయి పార్థా
ప్రకృతి సహజముగ పనులు చేయును ప్రతివాడును బాబు
జ్ఞానియు మూఢుడు సమమేయౌదురు కర్మలు చేయుటలో
ఉద్దేశాలలో తారతమ్యము ఉండు నయ్య చాలా ॥ వి ॥

వ॥ అది ఎలా గంటే :
పనులు చేసెడి అవయవాలను బలముగ కట్టేసి ॥ కుం ॥
కోరిక లెన్నో తనలో ఉబుకుచు కుతకుత లాడంగ ॥ కుం ॥
కర్మల విడచిన మిథ్యాచారి కర్మబద్ధుడేనూ ॥ కుం ॥

వ॥ ఇక జ్ఞాని ఎలా ఉంటాడంటే :

జ్ఞానేంద్రియములు మనసు చేతనే గట్టిగ నరికట్టి
కర్మేంద్రియములచేత కోర్కెల విడచి కర్మ చేయువాడు
జ్ఞానియతండే మోక్షము కర్హుడు కర్మము చేయుటచే
జనకాదులు నిష్కామ కర్మముచే చెందిరి మోక్షంబు
ప్రజల బాగుకై కర్మము చేయుట పరమ ధర్మమయ్యా.

వ॥ ఎందుకంటే జ్ఞాని చాలా స్వతంత్ర్యముగా ఉంటాడు. అందులోకి శ్రేష్టుడు గూడానూ. కాబట్టి :

పెద్దవారు ఎటు లేది చేయునో పిన్నవారు నట్టులే
నడచుచుందురు, అదే ధర్మమని నమ్మియుందురయ్యా.

వ॥ కాబట్టి :

రణరంగములో శత్రుల చంపుట రాజ ధర్మమోయి ॥ కుం ॥
నీ ధర్మము నీవాచరించుటయే నీకు ముఖ్యమోయీ ॥ కుం ॥

వ॥ అపుడు అర్జునుడు కృష్ణా! ఫలము కోరకుండా కర్మలు చేయాలని ఎంత ప్రయత్నించినా నాలో ఏదో ఉండి నాకు ఇష్టం లేని పాపాలను నాచే బలవంతంగా చేయిస్తూన్నది. అదేమిటో చెప్పమని యడుగగా శ్రీపరమాత్మ ఏమంటున్నాడంటే :

కోరిక దీనికి తృప్తి లేమిచే క్రోధముగా మారు
మోక్షమార్గముకు ముఖ్య శత్రువనిది ముందే మేలు కొమ్ము

పొగచే నిప్పు పొరచే పిండం భూజుచేతి అద్దం
కప్పబడ్డ విధి కోరికచేతను జ్ఞానమావృతంబు

కామము జ్ఞానికి ముఖ్య శత్రువని గ్రహింపుము పార్థా.
కావున కోరికయనెడి శత్రువును కాల్చి వేయవయ్య
అనుచు కృష్ణుడు కర్మయోగమును అర్జునునకు చెప్పె.

* * *

## 4. అధ్యాయము

## జ్ఞాన యోగము

వ॥ ఓ ధృతరాష్ట్రా! అపుడు అర్జునుడు ఏమంటున్నాడంటే స్వామీ! ~~ఈ~~ యోగ విద్యను ప్రత్యేకంగా సృష్టించి నాకు ఉపదేశించిరా? లోగడ మరెవరికైనా బోధించారా! అని అడుగగా పరమాత్ముడు ఏమంటున్నా డంటే :

సూర్యున కిది నే మొదట తెల్పితిని సూర్యుడు మనువునకు
తెలిపి నాడతడు ఇక్ష్వాకునకు తేట తెల్లముగను
ఈ విధాన వరుసగ రాజర్షులు నెరిగినారు పార్థా
చాలాకాలము క్రింద చెప్పుటచే సడలెను ఈ విద్యా
భక్తుడవు నా సఖుడవగుటచే పదిలముగా దాచీ
ఆ రహస్యపు యోగవిద్యను అందించితి నీకు ॥ వి ॥

వ॥ అనే వరకు అర్జునుడు ఏమంటున్నాడయ్యా అంటే :
మొన్న మొన్ననే పుట్టినావు నీకున్న వెన్ని ఏండ్లు ॥ గోపాలబాల ॥
తండ్రి పుట్టుకకు బాలసారను తానొనర్చినటుల ॥ గో ॥
సూర్యున కెట్టుల చెప్పినావు కడు చోద్యంబీ మాట ॥ గో ॥

వ॥ అపుడు శ్రీకృష్ణుడు ఏమంటున్నాడంటే :
నీవూ నేనూ ఎన్నో జన్మల నెత్తినాము పార్థా
నీవు మాత్ర మెరుగవు ఆ జన్మల నే నెరుంగ గలనూ

వ॥ ఎందువల్లనంటే :
మాయకు లోబడి పుట్టుచుందువు మామూలుగ నీవు
అవతరింతునే మాయను నావశమందజేసికొనుచు
ధర్మము తరిగి అధర్మము పెరిగే తరుణాలలో నేనూ
సాధు రక్షణకు దుష్ట శిక్షణకు జన్మలెత్తుచుందూ
నేను చేసెడి పనులలో జన్మలలోని తత్వమెరిగి
తిరిగి జన్మమును ఎత్తబోడు ఏ నరుడైననుమ పార్థా.
ఎవరు కోరినది వారికి తప్పక ఇచ్చుచుందు నేనూ ॥ వి ॥

వ॥ ఇంకా ఏమిటంటే :
కులముల నాల్గిటి కల్పించితిని గుణ కర్మల బట్టి
బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులై పలుకబడుదురయ్యా

న్యాయమూర్తివలె తప్పుకు శిక్షణ వేయువాడగానీ
ఆ తేడాలకు నేను కర్తను అసలే కానయ్యా
ఫలితము కోరక కర్మ చేతను పార్థ నేను ఎపుడూ ॥ వి ॥

వ॥ కాబట్టి నీవు గూడా :

ఆశను ద్రుంచి మనసును నిలిపి
దొరికిన దానితో తృప్తి చెందుచు
లాభనష్టములు సమముగ నెంచుచు
శరీర స్థితికి ఉపయోగులగు
కర్మలు చేస్తే పాపం అసలే కలుగదోయి పార్థా

వ॥ ఇలాంటి కర్మలు చేయడం కంటే యజ్ఞం చేయడం గొప్పదనుకుంటావేమో!
అన్నిటిలోకి ముఖ్యమైన యజ్ఞం ఎలా చెయ్యాలో చెబుతా విను :

బయటి గుండములతోటి దీనికి పనియే లేదయ్యా
గుండెకాయలో వెలుగు అగ్నియే నిందు బ్రహ్మమయ్యా
దానిలో వేసే వాసనాదులు ద్రవ్యము బ్రహ్మంబే
యజ్ఞము చేసేవాడు బ్రహ్మయే ఫలము బ్రహ్మయేను

వ॥ ఈ యాగాలు చేసే వారిలో కూడా భేదాలు ఉన్నాయి.
కొందరు ఫలమును కోరి దేవతల కొరకై చేస్తారూ
బ్రహ్మాగ్నిలో ఆత్మాహుతి చేసే ప్రాజ్ఞులు ఉన్నారు.
జ్ఞానేంద్రియములు నిగ్రహాగ్నిలో కాల్చువారు కలరు.
దాన ధర్మములు చేయు వారలు
పుణ్యతీర్థముల కేగు వారలు
చాంద్రాయణములు చేయువారలు
జప తపాదులు జరుపువారలు
ప్రాణాయామము చేయువారలు
పారాయణము చేయువారలు

వీరందరు పాపము లంటని వారు యజ్ఞ నిధులు
యజ్ఞములో మిగిలిన అమృతమునా విజ్ఞులు భుజియించి
ఆనందంబౌ శాశ్వత బ్రహ్మము నందు తారు పార్థా ॥ వి ॥

వ॥ కాబట్టి

జ్ఞానము, యోగము రెండునూ ............ సై
కర్మలకు శక్తి నిచ్చునూ ............ సై
ద్రవ్యయాగమున కన్ననూ ............ సై
జ్ఞాన యోగమే గొప్పది ............ సై
కర్మ వాహినులు అన్నియూ జ్ఞాన వర్ణములోకలియును ॥ భ ॥

వ॥ ఈ లోకంలో జ్ఞానము కంటే ఏదీ మిన్నగాదు. కావున ఈ జ్ఞానము సాధించుటకై గురువును వెదకి,

వారికి సాష్టాంగముగా క్రమముగ వందనంబు జేసి
తెలియని విషయాలన్నిటి నడిగి తెలిసికొమ్ము పార్థా
అగ్నికట్టెదలను బూడిద చేసినయట్లు జ్ఞానవహ్ని
సర్వకర్మములు భస్మము చేయును సంశయింపకోయీ
సందేహించిన ఇహ పర సుఖముల నంద లేవు నీవూ
సంశయాలను జ్ఞాన ఖడ్గముతో చెరచెరతెగవేసి
ఆత్మజ్ఞానము కలిగి యుద్ధముకు అర్జున లేవోయీ
అనుచు జ్ఞానయోగమును కృష్ణుడు అర్జునునకు తెల్పె.

* * *

## 5. అధ్యాయము

## కర్మ సన్యాస యోగము

వ॥ హే మహా ప్రభూ! అపుడు అర్జునుడు పరమాత్ముని చూచి కృష్ణా నీ వొకసారి కర్మల వదలమనియును మరియొకసారి చేయుమనియు చెప్పు

చున్నావు. ఈ రెంటింటిలో ఏది ముఖ్యమో తెల్పుమని యడుగగా శ్రీకృష్ణుడేమంటున్నాడంటే :

కర్మయోగము సన్యాసంబు కనుక రెండు నొకటే
కర్మయోగులూ ఫలమాసింపక కర్మ చేతురయ్యా
చూచుట వినుటయు తాకుట వాసన చూచుట వినుటయు
నడచుట నిద్రించుట నిట్టూర్పును విడుచుట పలుకుటయు
కన్నులు తెరచుట మూయుట మొదలగు కర్మ లన్నిటినీ
చేయు జ్ఞాని అజ్ఞానియు నటులే చేయు నయ్య పార్థా!

వ॥ కాని :

సర్వభారమును నాపై వేసి సంబంధము వదలి,
దేహ ధర్మముల కర్మల టంచు ధీవిశాలుడెంచు
తామరాకు పై నీటి చుక్కబడి తడుప జాలనట్లు
జ్ఞాని కర్మలను చేసి పాపముతో కలుషితుండుగాడు

వ॥ దేహేంద్రియాలచే చేయబడే పనులు ఆత్మనంటవుగదా! అలాగయితే ఈ పని చేయవచ్చు ఇది చేయకూడదనే విధి నిషేధాలెందుకయ్యా? అయ్యో! నాయనా!

పావనంబగు వేదాంతానికి పాడు అర్థమేలా ॥ కుం ॥

ఆత్మానందము పొందువారు విషయానందము వదలి ॥ కుం ॥
ఆత్మతత్వమును ఎరిగి తప్పులను అసలు చేయరయ్యా ॥ కుం ॥
ఆత్మకు చేయుట అనుభవించుట అసలే లేదయ్యా ॥ కుం ॥
పాపపు పనులచే మోహము కలిగిపాడైపోతారూ ॥ కుం ॥
పుణ్యపు పనుల వివేకము కలిగి పొందెదరూ ముక్తి ॥ కుం ॥
అజ్ఞానముచే పాపకార్యముల నాచరించుతారూ ॥ కుం ॥
జ్ఞానముచేతను పాపపుబుద్ధి కాలి కూలిపోవు ॥ కుం ॥
ఆత్మయందు మతి నిల్పి ఎప్పుడూ ఆలోచన సలుప ॥ కుం ॥
స్వస్వరూప సాక్షాత్కారములను జ్ఞానులు పొందెదరు ॥ కుం ॥

వ॥ అట్టి జ్ఞాని ఎలా ఉండాలంటే :
పండితుడైన బాపనియందున
గోవు ఏనుగు కుక్కల యందున
మాంసము తిను చెండాలుని యందున
నిర్వికారుడై పరబ్రహ్మనే నిరతము దర్శించు
బ్రతికి యుండగనే మోక్షం పొంది బ్రహ్మవేత్తయగును

వ॥ అలాంటి మహనీయుడు :
పాపకార్యముల చేయడు .............. సై
నిర్మల మతితో నుండు రా.............. సై
జగమునంతా ప్రేమించురా .............. సై
కామ క్రోధముల ద్రుంచురా.............. సై
అంతశ్శుద్ధిని బొందురా.............. సై
అన్ని లోకముల ప్రభువుగా నన్ను జూచి ధ్యానించురా
భగవద్గీతా గానమూ - పావన గంగాపానము.

* * *

### 6. అధ్యాయము

## ఆత్మ సంయమ యోగము

వ॥ ఓ రాజాధి రాజా! అపుడు అర్జునుడు ఏమంటున్నాడంటే : కృష్ణా! మీరు సన్యాసాన్ని, యోగాన్ని వేరువేరుగా చెప్పారు. నాకు సన్యాసమే బాగు అనిపిస్తున్నది. నేను కాషాయాంబరాలు కట్టుకొని యోగాభ్యాసం చేస్తాను. కానీ యుద్ధం మాత్రం చేయను అన్నాడు. అనే వరకు శ్రీకృష్ణుడు ఏమన్నాడంటే :

స్వార్థ రహితమౌ కోరికతోడుత జరుపవలెను కర్మ
సర్వజీవులకు మేలు చేయగా సమకట్టాలయ్యా
తిండిపోతువై సోమరియగుచు బండగ కూర్చుంటే

అట్టి మానవుని జీవితమంతా మట్టి పాలే సుమ్మ
అన్యులహింసించేటి వాడు సన్యాసిగాడు పార్థా.

వ॥ ఇంకా సన్యాసి ఎలా ఉండాలంటే :

పరుల కష్టము బాధలు చూచి కరుగవలెను మనసు
సానుభూతిని చూపించాలీశక్తి కొలదియతడు ॥ కుంతీ ॥

మ॥ ఇక ఆత్మ జ్ఞానమే కలిగి కోరిక లేకుండా కర్మచేస్తే :
వాని మనసు కోరలు తీసిన పామువోలెనుండు
వాని మనస్సు ఎల్లవేళల స్వాధీనంబగును
రాగము ద్వేషము కామము క్రోధము రాలిపోవునయ్యా

వ॥ కాబట్టి అన్నిటికీ మనస్సు ముఖ్యం :
తన మనసే తన యుద్ధారికము
తన మనసే తన చుట్టముయౌను
తన మనసే తన శత్రు వౌనయా
మనసు జయించిన వాడు సుఖములననుభవించునయ్యా

వ॥ అతడు :
సారధి గుఱ్ఱాల్ నడుపునట్లుగ
ఇంద్రియాలను వంచినడుపును
రాగాదులకు లొంగకుండును
మమతను పూర్తిగ విడిచి పెట్టును
స్వాధీనమనస్కుడే నాటికి చలింపబోడోయి ॥ వి ॥

వ॥ అలాంటి స్వాధీన మనస్కుడు :
చల్లదనంలో వెచ్చదనం
సుఖం కల్గినా దుఃఖం కల్గినా
గౌరవించినా అవమానించినా
ఆత్మలో గట్టి నిలకడ కల్గి
మన్నురాయి బంగారము సమముగ మదినెంచును పార్థా

వ॥ ఇంతేగాక మహనీయుడు :
ఉపకారులను అపకారులను
మిత్రులనైనా శత్రులనైనా
సాధు జనులను పాపపు నరులను
సమమగు బుద్ధితో చూచుచుండును సత్పురుషుడు పార్థా

వ॥ కాబట్టి అలాంటి యోగికావాలంటే :
యోగాభ్యాస క్రమమును తెల్పెద
ఏకాంతముగ సమమగు స్థలమును
దర్భాసనమును కృష్ణాజినమును
శుద్ధ వస్త్రమును శ్రద్ధతో పరచి

తమ శరీరమును శిరస్సు కంఠము సమముగ నిక్కించి
కదలక కూర్చుని దిక్కుల కటునిటు కన్నులాడ నీక
కనుబొమ ముడికి మధ్యగ జూపును జొనిపి నిలుప వలయు
ఆత్మయందు మది నిల్పియోగమును ఆరంభించాలి.
భయమును వదలి ప్రశాంతాత్ముడై బ్రహ్మచారి యగుచు
మితముగ తిండి మితమగు నడక మిత నిద్రయు కలిగి
యోగాభ్యాసము చేయ సమాధిలో యునికి కలుగునయ్యా ॥ వి ॥

వ॥ ఇలా చేస్తే :

గాలిలేనియెడ దీపము నిల్చిన కరణి మనసు నిల్చు
ఆయానందము ఇంద్రియాలకు అంతు చిక్కదయ్యా ॥ వి ॥

వ॥ ఇట్టి యోగి :

సమదృష్టి గలవాడు యగుటచే ................ భళి భళి
ఆత్మలా సర్వభూతాలను ................ భళి భళి
సర్వభూతాల యందు ఆత్మను ................ భళి భళి
చూచి యానందించు ప్రాణులను ప్రేమించు
కోరికలులేక పని చేయుచుండు ॥ గీ ॥

వ॥ అప్పుడు అర్జునుడు ఏమన్నాడంటే :

కదలుచుండు నా మనసు నిల్పుకొన కష్టమయ్య కృష్ణా
యోగసిద్ధికై మనసు నిల్పు విధి బాగుగ చెపుమయ్యా ॥ రా ॥

వ॥ అపుడు శ్రీకృష్ణుడు ఏమన్నాడంటే :

అభ్యాసముచే వైరాగ్యముచే నరికట్టగ వచ్చు
అట్లు చేసిన వారికి యోగము అతి సులభము పార్థా ॥ వి ॥

వ॥ ఒక వేళ మనసు నిలపలేక మధ్యలో యోగభ్రష్టుడైనను
యోగాభ్యాసపు ఫలితము స్వర్గము కేగి యనుభవించు
తదుపరి యోగుల ఇండ్లల్లోనో ధనికులలోనైనా
పుట్టుతాడయా యోగభ్రష్టుడు పోదు ఫలము పార్థా

వ॥ కాని :

ధనిక గృహాలలో పుట్టుట కంటె తగును యోగి గృహము
తరచి విడిచిన పూర్వ యోగమును తిరిగి అభ్యసించు ॥ కు ॥
పూర్వపాపములు లేక అప్పటి పుణ్య విశేషమున ॥ కు ॥
యోగసిద్ధిని పొందును నాయెడ బాగుగ మది నిల్పి ॥ కు ॥
యోగులందరిలో ఇతడే శ్రేష్టుడు త్యాగియుత్తముండు ॥ కు ॥
ఆత్మ సంయము యోగం బిదియని అచ్యుతుండు తెల్పె ॥ రా ॥

* * *

7. అధ్యాయము

## విజ్ఞాన యోగము

వ॥ ఓ మహా రాజా! ఇంకా శ్రీకృష్ణ భగవానుడు అర్జునునితో ఏమన్నాడంటే:

ఏ సుజ్ఞానము తెలిసిన ఇతరము లెరుగ గోరబోడో
ఆవిజ్ఞానము తేట తెల్లముగ అర్జున తెల్పెదను ॥ వి ॥

వ॥ ఇలాంటి దీనిని :

సామాన్యులు నా మాయచే తెలియగ జాలరు మోహితులై
ఆ మాయయే భూమియు నీరును అగ్ని వాయువులును
ఆకాశము మతి బుద్ధి యహంకారా భేదము లును
పొందియున్నదిది మలిన ప్రకృతి గర్వాంధకారణంబు ॥ వి ॥

వ॥ ఇంకా మరియొక ప్రకృతి కూడా కలదు. అది ఎల్లప్పుడు శుద్ధంగా ఉంటుంది. కాబట్టి దానిని శుద్ధ ప్రకృతి అంటారు.

ఈ ప్రకృతిని కారణముగచేకొని యీ ప్రపంచమంతా
పుట్టించుచునూ గిట్టించుచునూ పోషించుచునుంటీ
మణుల మధ్యదారము వలెనే నీ మహిని నిండియుంటీ ॥ వి ॥

నీటిలోన గల రసమును నేనే
సూర్యచంద్రుల ప్రకాశము నేనే
వేదముల ఓంకారమును నేనే
ఆకాశములో శబ్దము నేనే
పురుషులలోగల పౌరుషము నేనే
నేలనయున్నసుగంధము నేనే
అగ్నిలోన తేజస్సును నేనే
మునులు చేసెడి తపస్సును నేనే
సర్వభూతముల యందలి బ్రతుకులసారము నేనౌదు
బుద్ధిమంతులలో బుద్ధిని నేనే
తేజోవంతుల తేజము నేనే
బలవంతులలో రాగము లేని బలమును నేనౌదు
ఈ మహి ధర్మవిరుద్ధముగాని కామము నే నౌదు ॥ వి ॥

క॥ ఇంతే కాక :
త్రిగుణాలకు నేలోబడ నా స్వాధీనములవి పార్థా

పాపాత్ములు నా మాయకు లోబడిపాడై పోతారూ
నన్ను భజింతురు నిష్ట తోడుత నాల్గు తెగలవారూ

వ॥ ఎవరయ్యా వారంటే :
ఆర్తులు జిజ్ఞాసువులు జ్ఞానులు అర్థాదులు వారు ॥ కుం ॥
వీరందరిలో జ్ఞాని ముఖ్యుడూ వీడు నేను ఒకటే ॥ కుం ॥
ఎన్నో జన్మల సాధనాలచే ఎరుగగలరు నన్నూ ॥ కుం ॥
వాసుదేవుడే సర్వంబనియెడు వాడే జ్ఞాని పార్థా ॥ కుం ॥
చిల్లర దేవుల పూజించెదరు చిన్న చిన్న వారూ ॥ కుం ॥
ఐహిక వాంఛలతోడ గొల్తురు అజ్ఞానులు నన్నూ ॥ కుం ॥
అవ్యక్తుడనగు నన్ను వ్యక్తునిగ ఆలోచిస్తారూ ॥ కుం ॥
అక్షరుండనగు నాకు క్షరత్వము నాపాదిస్తారు ॥ కుం ॥
సర్వసాక్షియగునన్ను శూన్యునిగ సంకల్పిస్తారూ ॥ కుం ॥
మాయయనే తెరచాటున గల నను మందులెరుగ లేరూ
నను ధ్యానించేవారు బ్రహ్మము, అధ్యాత్మము, కర్మ ॥ కుం ॥
అధి భూతంబు అధి దైవతము అది యజ్ఞముల నెడు
సర్వవిషయములు తెలుసుకోగల సమర్థులౌతారూ ॥ కుం ॥
మరణ కాలముననన్నే భక్తితో స్మరణ చేయునెడల ॥ కుం ॥
శరీరమును అనాయాసముగ పరిత్యజిస్తారు
అనుచు చెప్పె విజ్ఞాన యోగమును అర్జునునకు శౌరి ॥ రా ॥

* * *

8. అధ్యాయము

## అక్షరపరబ్రహ్మ యోగము

వ॥ ఓ ధృతరాష్ట్ర మహీపతీ! అప్పుడు అర్జునుడేమని యడుగుతున్నాడంటే:

కృష్ణా! చెపుమ భవ తృష్ణ నశియింప
బ్రహ్మమధ్యాత్మమను పదములను వాడావు

వాటి అర్థాలేవో వరుసగా చెపుమా ॥ కృ ॥

పార్థా వినుమ పరమార్థంబు గనుమ
అక్షరామైనట్టిదది బ్రహ్మమంటారు
అధ్యాత్మమను ప్రత్యగాత్మ భావము రా ॥ పా ॥
కర్మమంటే నేమి అధిభూతమననేమి
మర్మమూ లేకుండ మాట్లాడుమయ్యా ॥ కృ ॥
జీవుల సృష్టింపచేయు యాగమే కర్మ
అధిభూతమన నాశమయ్యే పదార్థం ॥ పా ॥
అధి దైవతంబంటే అర్థంబ దేమిటీ
అధి యజ్ఞుడని ఎవరినంటారు బుధులు ॥ కృ ॥
అధి దైవతంబంటె అర్థమూ దేవుడూ
అధి యజ్ఞుడన యజ్ఞ రూపుండు నేనే ॥ పా ॥
మరణకాలము నందు స్మరియింప నేమౌను
స్మరణకూ ముక్తి కీ సంబందమేమీ ॥ కృ ॥
చచ్చేటప్పుడు నన్ను స్మరియింపననుబొందు
ఏ రీతి తలచి నా ఆ రీతి బొందు ॥ పా ॥

వ॥ ఆ మరణం ఎప్పుడు వస్తుందో తెలియదు.
కాబట్టి సర్వకాలముల ప్రయత్నించుమా స్మరియింపగ నన్ను
బుద్ధిని నాపై చక్కగ నిలిపి యుద్ధము సేయుమయ్య ॥ వి ॥

వ॥ ఇంకా నా తత్వం ఎలాంటిదంటే :

సర్వజ్ఞుండను సనాతనుండను
జగానికంతకు నియామకుండను
సూక్ష్మరూపుడను కర్మఫలదుడను
మనో బుద్ధులకతీతుండనయ్యా
సూర్యునివలె చైతన్యకాంతితో శోభిల్లెడివాడా
అజ్ఞానమనే అంధకారముకు ఆవల వెలిగెదను ॥ వి ॥

వ॥ ఇలాంటి నా స్థానాన్ని నీకు క్లుప్తంగా చెబుతా విను :
నవ ద్వారముల నియమించుకొని
మనసును హృదయము నందు చేర్చుచు
ప్రాణాన్ని సహస్రారమందు నిలిపి
యోగము నందు గట్టి ప్రజ్ఞతో
పరబ్రహ్మమౌ ప్రణవము పల్కుచు
శాశ్వత ధామము పొందెడి వాడె సర్వోత్తముడయ్యా
బ్రహ్మాదుల కొక నాటికి ప్రళయము ప్రాప్తించును గాని
నాకు నాశనము లేదు సర్వమూ నాశమౌను పార్థా
ఇట్టి నేను ధృడభక్తికి లోనై కట్టు బడెదనయ్యా
అనుచు అక్షరపర బ్రహ్మయోగమును దెల్పె శౌరి ॥ రా ॥

* * *

9. అధ్యాయము

## రాజవిద్యా రాజగుహ్య యోగము

వ॥ ఓ రాజా ! అప్పుడు అర్జునుడు పరమాత్మునితో కృష్ణా! ఇంతవరకు నీవు ఉపదేశించిన జ్ఞానము విని ఆచరింపదగినదేదో యోచించుచున్నాను. ఇంకా వినదగినది యున్నచో తెలుపుమన శ్రీ కృష్ణుడు :

పార్థా యోచింపనేల! పరమార్థము తెల్పెద ! ॥ పా ॥

పవిత్రమైనది రహస్యమైనది
ప్రత్యక్షముగా ఫలము నొసగునది
అభ్యసించుటకు, అతి సులభమగు
బ్రహ్మవిద్య యిది. పరమ ధర్మము ॥ పా ॥

నాచే జగము నిండి యున్నది
నేనింద్రియముల కగోచరుండను

సృష్టిస్థితిలయ కారణుండనై
సంగములేకయె కర్మమొనర్తును ॥ పా ॥

నాస్తికవాదులు నా మాయంబడి
తిరిగి పుట్టుచు చచ్చుచు నుందురు
సాత్వికులైన మహానుభావులు
అవ్యయుండునని భజించుచుందురు ॥ పా ॥

నేనే యజ్ఞము నేనే స్వధను
నేనౌషదము నేనే మంత్రము
నేనే ఆజ్యము నేనే అగ్నిని
హోమ కర్మమును నేనై యుంటిని ॥ పా ॥

నేనే జగముకు తల్లిని తండ్రిని
తాతను నేనే దాతను నేనే
వేదాలను ఓంకారము నేనే
అన్నిటి చేసే ప్రభువును నేనే ॥ పా ॥

యధాశక్తితో పత్రమో, పుష్పమో
ఫలమో, జలమో సమర్పించుచో
భక్తిని చూచి ప్రేమతో వాటిని
తీసుకొందును తేలికగానే ॥ పా ॥

చేసే పనిని భుజించే దానిని
చేసే హోమం ఇచ్చేదానం
తపాదులను నాకర్పింపుము
పిమ్మట నీవే యనుభవింపుము ॥ పా ॥

స్త్రీలు, పురుషులు, వైశ్యులు, శూద్రులు
చండాలురును సమమే నాకు

రోగికి ఔషధ సేవ ఎట్టులో
భవరోగికి నా భజనయగత్యము ॥ పా ॥
నాపై నీ మతి నిల్పియుంచుము
నిశ్చలభక్తిని నను పూజింపుము
నాకు ప్రణామము జేసి శరణుయన్న
నన్ను బొందెదవు నిక్కము సుమ్మ ॥ పా ॥
అనుచు కృష్ణుడు చెప్పి నాడయా అర్జునునితో యపుడు ॥ రా ॥

* * *

## 10. అధ్యాయము

## విభూతి యోగము

వ॥ ఓ ధృతరాష్ట్ర మహారాజా! ఇంకా అర్జునినితో శ్రీకృష్ణుడు ఏమంటున్నా డయ్యా అంటే :

పరమ భక్త ఓ యర్జున నేను మరల బోధ చేతు
నాకవాసులు మునులు ఎరుగరు నా ప్రభావమయ్యా ॥ వి ॥

వ॥ కాని :

నన్ను కొలచిన వారికి ఇత్తును అన్ని సద్గుణములు

వ॥ ఏమిటా సుగుణా లంటే :

జ్ఞానము బుద్ధి నిర్మోహత్వము క్షమయు సత్యనిరతి
అభయము శమము దమమును సుఖమును అహింస భవములను
తపము సమత్వము సంతుష్టియును దానము కీర్తియును

వ ॥ ఇలాంటి మంచిగుణాలు :

నన్ను భజింపని వారికి ఇయ్యవిసున్న పార్థ వినుమ
అజ్ఞా నాదులు దుర్గుణాలనే యందగలరువారు.

వ॥ కాబట్టి :

పండితులందరు గూడి తత్వమును బాగుగ యోచించి
నను పూజించుటచేత ఇత్తును నా యనుగ్రహమును ॥ వి ॥

వ॥ అనేవరకు అర్జునుడేమంటున్నాడంటే :

వాసుదేవ నీ కరుణను నేను వర్ణింపగ జాల
పరబ్రహ్మవు పరంధాముడవు పరమ పావనుడవు
ఆదిదేవుడవు స్వప్రకాశుడవు అజుడవు విభుడవని
దేవ మౌనియగు నారదుడసితుడు దేవల వ్యాసులును
నీ మహాత్మ్యమును దెలిపినట్లుగ నీవు దెల్పినావు
భూత భావనా దేవ దేవ ఓ భూతేశా ఈశా
దివ్య మహిమలను వినుటచే తృప్తితీరలేదు కృష్ణా
ఆత్మ విభూతి మరల చెప్పుమా అమృత వాక్యములచే

వ॥ అపుడు శ్రీకృష్ణుడు అర్జునినితో :
ద్వాదశాదిత్యులలో విష్ణువును నేనయా
జ్యోతిస్వరూపాలలో సూర్యుడనయా
ఏడు గాలులలోన నేనే మరీచినీ
నక్షత్రములలోన చంద్రుడనయా
వేదములలో సామవేదాన్నినేనౌదు
దేవతలలో ఇంద్ర దేవుడనయా
ఇంద్రియాలలో మనో ఇంద్రియాన్ని నేను
భూతాలలోన చైతన్యానయా
పదకొండు రుద్రులలో శంకరుడు నేను
యక్ష రాక్షసుల విత్తేశుడనయా
పౌరోహితులలో బృహస్పతిని నేనౌదు
సేనాపతులలో కుమారుడనయా

నదులలో గంగను ఋషులలో భృగువును
మాటలలో ఓంకారమును నేనయా
చెట్లలోన రావిచెట్టును నే నౌదు
దేవ ఋషులలో నారదుడ నేనయా
ఆవులలో కామధేనువును నే నౌదు
రాక్షసులలోన ప్రహ్లాదుడనయా
విద్యలలో యీ ఆత్మవిద్యను నేనౌదు
సర్వహరణము చేయు చావును నేనే
కీర్తి లక్ష్మి వాక్కు స్మృతి బుద్ధి ధైర్యాలు
ఓర్పు అనునవి నాదు రూపాలయా
మాసాలలో మార్గశిర మాసమును నేను
మోసాలలో జూదమును నేనయా

వ॥ అనే వరకు అర్జునుడు ఏమంటున్నాడంటే :

కీర్తన

జూదము గూడ నీదే రూపమే యాదవకుల దీప దామోదర ॥ యా ॥
జూదమాడుటయె గొప్ప దోషమని
నాదు హృదయమున నమ్మితి లోగడ
ఏ దోషము లేని మాదువెంటబడి
జూదము నాడించి జుట్టుకుంటివదేమి ॥ జూ ॥

నాదగువారను ప్రేమను వదలుచు
నానా కష్టములందజేసితివి
నీ దాసుల మము అడవుల ద్రిప్పుట
నీ కారణమని నిజము గ్రహించితి ॥ జూ ॥

వ॥ అనే వరకు కృష్ణుడు అయ్యో! పిచ్చివాడా! మీ కర్మానుసారం జూదమాడి కష్టాల్లో పడ్డారు. అందులో నా దోషం ఏమీ లేదు అంతే గాక :

యాదవులలో వాసుదేవుడను నే నౌదు
పాండవులలోన నేఫల్గుణుండ

వ॥ ఆగు ఆగు నేనున్నా నీ వేనా? నేను నీవు వేరుగా ఉన్నాముగా అనే వరకు శ్రీకృష్ణుడు ఏమంటున్నాడంటే :

వేయిమాటలతో కారణమేలేదోయి పార్థ వినుమ
నేనీ లోకమున నొక్క పాదమున నిలువబెట్టి నానూ
మన ఉపాధులను విడచిన ఇర్వుర మొకటే గాదా
నీలో నాలో ఆత్మ ఏకమై నిలచియుండు గాదా
నావిభూతి యోగము నీ విధముగా నమ్మమోయి పార్థా!
అనుచు కృష్ణుడు తెల్పినాడయా అర్జునునితో యపుడు. ॥ రా ॥

* * *

## 11. అధ్యాయము

## విశ్వరూప సందర్శన యోగము

వ॥ ఓ ధృతరాష్ట్ర మహారాజా! అపుడు అర్జునుడేమంటున్నాడంటే :

ఆహా ఎంత దృష్టము నాయది ఆనందం బాయే
మదిలో పుట్టిన సంశయంబులు మాయమాయె కృష్ణా!
చెప్పబోవు నా కోరిక వినియది తప్పనియెంచకుమా
నీ స్వరూపమును చూడదలచితిని నీరజాక్ష శౌరీ!

వ॥ అప్పుడు శ్రీకృష్ణుడు :

ఈ కన్నుల ననుజూడ లేవయా ఇత్తు దివ్య దృష్టి
అనుచు ప్రేమతో అర్జును నేత్రముల చుత్త్యుండుతుడచి ॥ రా ॥

వ॥ అపుడు ఎలాంటి రూపం గోచరించిందంటే

దివ్యాభరణాల్ దివ్యాయుధములు
దివ్యహారములు దివ్య వస్త్రములు
దివ్య గంధములు దివ్యకాంతులు
దివ్యాకృతితో తేజరిల్లెడు
విశ్వరూపమును చూచినాడయా వీరుడు అర్జునుడు
అనేక ముఖములు అనేక నేత్రము
లనేక బాహువులనేక పాదము
లనేక ఉదరములనేక ఊరువు
లెన్నో కోరలు ఎన్నో గదలు
ఎన్నో చక్రాలెందరో ఋషులు
రుద్రాదిత్యులు వసువులు సాధ్యులు
విశ్వదేవతలశ్విని దేవత లందరు యక్షులు రాక్షస సిద్ధులు
గంధర్వులు పితృదేవత లందరి కన్నుల జూచాడు
శిరము వంచి అందరికి ప్రణతులను జేసి కృష్ణజూచి
దోసిలొగ్గి కడు భక్తి భావముతో వాసవ సుతుడనియె
ఆహా హా ఏమీ అఖండ మహిమ ॥ ॥ గోపాలబాలా గోపికలోలా ॥

సూర్యచంద్రులే నీ నేత్రములు ॥ గో ॥
బ్రహ్మాండంగా భయంకరంగా ॥ గో ॥
నీ స్వరూపము నిలచి యున్నది ॥ గో ॥
దిక్కులన్నిటిలొ పిక్కటిల్లినది ॥ గో ॥
గిజగిజలాడుచు గజగజవణుకుచు ॥ గో ॥
మూడులోకములు భయపడుచున్నవి ॥ గో ॥
మొదలు మధ్య తుది గనలేకున్నవి ॥ గో ॥
నీ నేత్రములు భుగభుగమంటూ నిప్పుగ్రుక్కుచుండె ॥ గో ॥
అయెయొవక్త్రాల్ పెళ పెళమంటూ ఆవులించుచుండె ॥ గో ॥

పటపటయంటూ పదను చూపుతూ పండ్లు కొరకుచుండె ॥ గో ॥
తళతళమెరిసే కోరల సందులు దారులపడి యుండే ॥ గో ॥
సరసర వెళ్లి శత్రు సేనలాసంధులలో జొచ్చి ॥ గో ॥
చిందుల పరువుల నదులు సాగరము నందు జేరినటులా ॥ గో ॥
దుర్యోధన దుశ్శాసనాధులు ద్రోణ భీష్మకృపుల ॥ గో ॥
కర్ణాదులను సమస్త సైన్యంగాంచు చుంటి నందు ॥ గో ॥
అదిగదిగో నీ ముఖాగ్నిలో ఆహుతియైనారు ॥ గో ॥
అగ్ని లోపల మిడుతల మాదిరి యంతరించినారు ॥ గో ॥
నీ దంతలలో సందులలోపల నీల్గి నల్గినారు ॥ గో ॥

వ॥ హే మహానుభావా!

నీదు మహిమ నేనిప్పుడు గంటిని నీరజాక్ష కృష్ణా!
విశ్వవేత్తవు ముక్తి దాతవు శాశ్వతుండ వయ్యా
వాయుడవునీవే యముడవునీవే వరుణుడవీవయ్యా
అగ్నివి నీవే చంద్రుడవు జగదాధారుడ వయ్యా
అంతట నిండిన నీ రూపమ్ముకు అనంత వందనము
చూడ జాల నీ రూపమ్మునుచూడ జాలనయ్యా
చక్రము గదయు కిరీట ధారివై శాంత రూపవగుచు
దర్శన మివ్వుమా దేవదేవ నేధన్యుడనన్నాడు

వ॥ అపుడు కృష్ణ పరమాత్మ తన విశ్వరూపమును ఉపసంహరించుకొని అర్జునునితో ఇలా ఓదార్చాడు :

ఇతరులెవరూ చూడలేరు నన్నిటులనో కిరీటి
పూర్వపుణ్యమున నీకు కల్గెనీ భూరి భాగ్యమయ్యా
భీష్మాదులనే చంపజాలనని పిరికి పడకుమయ్యా
నాచే అందరు ఇదివర కెపుడో నాశనమయ్యారూ

కారణభూతుడు నేనే కాని కావు నీవు పార్థా
కావున యుద్ధము జేయుము కీర్తిని గాంచగలవు యనుచు
దామోదరుడు విశ్వరూప సందర్శనయోగంబు
పల్గుణునకు చూపించి తెల్పిన పద్ధతి చెప్పితిని ॥ రా ॥

*   *   *

## 12. అధ్యాయము

## భక్తి యోగము

వ॥ హే! మహా ప్రభూ! అప్పుడు శ్రీకృష్ణుడు ఇంకా ఏమన్నాడంటే
పార్థా వినుమా! ఈ భక్తి యోగమునూ !
నా రూపము భక్తితోడ నిరతము ధ్యానించువారు
సాకారోపాసకులొక జాతికి చెందెదరు వీరు ॥ పా ॥
కనులబడని పరంధాము మననంజేసెడివారు
నిరాకారోపాసకులు రెండవ జాతి వీరిది ॥ పా ॥

వ॥ ఇంకా భక్తులకు ఉండవలసిన లక్షణాలు చెబుతా విను
సర్వభూతములయందు సమభావం ఉండాలి
సుఖమైన దుఃఖమైన చూడాలి సమంగానే ॥ పా ॥
అసూయను వదలి ఓర్పు అలవరుచుకోవాలి
మనస్సును కాయమును స్వవశం చేసుకోవాలి ॥ పా ॥
భక్తుడైన వాడు పరుల భయపెట్టుబోరాదు
పరుల జూచి సుంతయినా భయము చెందగరాదు
కోరికలనూ ఆశలనూ దూరంగా విడవాలి
నిందించిన పొగడిననూ చెందగూడ దయ్యామార్పు ॥ పా ॥
పగవాడూ తనవాడను భావాలు పనికి రావు
అంతటను తనను జూచి ఆనందిస్తుండాలి ॥ పా ॥

పరమాత్ముని యాజ్ఞలకు బద్ధులుగా నడచువారు
పరమ భక్తులు వారికి భవ భయ మిసుమంత లేదు ॥ పా ॥
అనుచు కృష్ణుడు భక్తియోగమును అర్జునునకు తెల్పె ॥ రా ॥

* * *

## 13. అధ్యాయము

## క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగము

వ॥ అప్పుడు పార్థుడు ఏమన్నాడంటే కృష్ణా! క్షేత్రమంటే ఏది? క్షేత్రజ్ఞుడంటే ఎవరు అని అడుగగా పరమాత్మ ఏమంటున్నాడంటే :

భక్తితో అడిగేటి పార్థన్నా నీకు ముక్తి ఇచ్చే త్రోవ ఇదరన్నా
క్షేత్రమంటే తనువు క్షేత్రజ్ఞుడను నేను
అన్ని క్షేత్రాలలో ఆత్మనై యుందును ॥ భ ॥
క్షేత్రాన్ని క్షేత్రజ్ఞుని విడదీసి వేరు వేరుగ తెలియవోయ్
అతి రహస్యాలైన అమ్నాయభావాలు
బ్రహ్మసూత్రాలందు బాగుగా చెప్పారు
ధీమంతులైనట్టి ఋషులంతా తేలికగ విపులంగా వ్రాశారోయ్ ॥ భ ॥

వ॥ అవేమిటంటే :

భూమి నీరు నిప్పు గాలి ఆకాశము
మాయ బుద్ధి అహంకారాలు ఇంద్రియాల్
మనసు విషయాల్ కోరికలు ద్వేష ధైర్యాలు
దేహేంద్రీయాదుల సమూహమునోవృత్తి
సుఖదుఃఖములు ఆ వికారములతో గూడు
కొనియున్నదిది క్షేత్రమని ఎరుగు మోయి
నిర్వికారుడే క్షేత్రజ్ఞు డౌతాడు ॥ భ ॥

వ॥ ఇంకా క్షేత్రజ్ఞుణ్ణి తెలుసుకొనేందుకు కావలసిన జ్ఞానంగములు చెబుతా విను :

తనను తానై పొగడు కొనుట మానెయ్యాలి
కపటాన్ని పూర్తిగ కాల్చిపారెయ్యాలి
ఓర్పును స్థైర్యమును ఉండాలి ఎప్పుడు
గురుసేవ శుశ్రూషాలు మరచిపోకుండాలి
ఇంద్రియార్థాలను మరువాలోయ్
అహంకారాన్ని పూర్తిగా వదలాలోయ్ ॥ భ ॥

వ॥ విషయాలలో విరాగం కలిగి యుండాలి. ఎందుకంటే :
పుట్టుట గిట్టుట ముసలితనము వ్యాధి
దుఃఖాలు అని యేడు దోషాలు గలవందు
తిరిగి తిరిగి చింత చేయాలోయ్
విరుగ గొట్టగ ప్రయత్నించాలోయ్ ॥ భ ॥

వ॥ ఈ విధంగా మంచి గుణాలను సంపాదించుకొని నా యందే మనస్సు నిలిపి ఆత్మ తత్త్వం తెలుసుకొని నన్ను బొందుతారు. ఆత్మ తత్వం అంటే ఏమిటో చెప్పుతా విను :

వేరు వేరుగ నున్న భూతాలలో గల
ఆత్మ ఒక్కటియనే అర్థాన్ని తెలియుటే
నానాత్వంబనిన ఏకత్వంబని
దీనినే అంటారు వినుమయ్య ॥ భ ॥
సర్వభూతము లందు సమముగా వెలిగేటి
సూర్యుని బోల్చుకొని చూడాలి ఆత్మను
అన్నింటిలో ఆత్మ వెలుగొందోయ్ దీన్ని
అందుచే క్షేత్రజ్ఞుడంటారోయ్ ॥ భ ॥
క్షేత్ర క్షేత్రజ్ఞుల నిటు తెల్పెను శ్రీహరి పార్థునకు ॥ రా ॥

* * *

## 14. అధ్యాయము

## గుణత్రయ విభాగ యోగము

వ॥ ఓ దృతరాష్ట్ర మహారాజా! ఇంకా కృష్ణపరమాత్మ ఏమంటున్నాడంటే, ఓ పార్థా! ఇంకా జ్ఞానమును గూర్చి నీకు తెల్పవలసిన విషయాలు చెబుతా విను :

గుణత్రయ విభాగ యోగము. ఇది గుర్తించి తే భవ వియోగము
గుణత్రయత్మిక మాయ యీ
జగానికే మాతగాయైనయా
బీజం వేసే పితను నేను యీ
తీరుగభూతోత్పత్తిచేతునూ ॥ గు ॥

వ॥ సర్వభూతాలనూ సమానంగా సృష్టి చేస్తే యే తేడాలకు కారణమేమి అని అడుగుతావేమో చెప్తా విను :

ప్రకృతిచే బుట్టిన మూడు గుణాలే
బంధన చేయును శరీరినీ
అతి నిర్మలమై హాయి నిచ్చుచూ
అనంతజ్ఞానం కలుగజేయునది
అంత్యమందున బ్రహ్మ పదమును
అందజేయునదె సత్వగుణంబు ॥ గు ॥

వ॥ ఇంకా :

రాగాత్మకమై యుండునదేదో
రజోగుణంబని తెలియుమయా
లోభము కోరిక ఇంద్రియాలపై
లోలత్వము కర్మలయదిష్టము
దీని రూపమిది హెచ్చయి చచ్చిన
నరలోకంలోనరుడై పుట్టును ॥ గు ॥

వ॥ మరియొకటి :

సోమరితనము తెలివి తక్కువ
మాంద్యం మోహం కలిగినచో
తమోగుణంబది హెచ్చయిచచ్చిన
ధరణిలో బుట్టును నీచ జన్మలలో
నికృష్ట కర్మల చేసినందుచే
కుక్కల పశువుల కులాల పుట్టును ॥ గు ॥

వ॥ కాబట్టి :

మూడు గుణాలకు అతీతుడైతే
మోక్షము నిపుడే పొందునయా
ఉదాసీనుడై యుండును అన్నిట
సుఖమును దుఃఖము సమముగ జూచును
మట్టిని రాతిని బంగారమును
సమానముగానే తలచివదలును ॥ గు ॥
గుణముల భేదాలిట్లని దెల్పెను కృష్ణుడు పార్థునకు ॥ రా ॥

## 15. అధ్యాయము

## పురుషోత్తమప్రాప్తి యోగము

వ॥ సంసారమును రావి చెట్టుతో పోల్చుకొని
భేదించినన్నెరుగుమోయి పార్థా
పైకి మొదలు క్రిందికిని కొమ్మలు గల్గు
గట్టి వేరుల రావి చెట్టు బాబూ
ఆకులే వేదాలు మూలమే బ్రహ్మము
శాఖలే మహదహంకారాలయా
ఆ చెట్టు కొమ్మలు పైకి క్రిందికి ప్రాకు
పై క్రింది లోకాలు ఇవియేనయా

వినికిడీ మొదలైన విషయాలు చిగురుటా
కులంచు మది నీవు తలచుమయ్యా
కర్మఫలములు కల్గురాగము ద్వేషము
దీని హేతువునంచు తెలియుమయ్యా ॥ గు ॥
దీని రూపంబసలు తెలియనేబోదోయి
మొదలు మధ్య చివర కనుపించదు
వైరాగ్యమను గొప్ప ఆయుధముచేబట్టి
చెట్టు పూర్తిగ కూలగొట్టుమయ్యా
తరువాత కనుపించు పరమపదము నీకు
తిరిగి రా నవుసరంబు కలుగదోయి
సూర్యుడు చంద్రుడు అగ్నిహోత్రుడుగూడ
దాని ప్రకాశింప చేయలేరు
అట్టి ధామము నాది అందుచేతనె
పరంధాముడను నేనైతి పార్థ వినుమ

వ॥ ఈ శరీరము కర్మవలననే వచ్చింది కదా! ఈ శరీరం నశించేటప్పుడు కర్మ కూడా నశించిపోతుంది కదా! కర్మ నివృత్తి కొరకు మన ప్రయత్న మెందుకు అంటావేమో? అలా గాదు :

ప్రతివాడు చేసేటి ప్రతి కర్మవాసనలు
సూక్ష్మదేహమునంటి యుంటాయయా
దేహధారణయందు తనువు వదలుటయందు
సూక్ష్మదేహమువెంటనుంటు దయా

వ॥ అది ఎలాగంటే :

పూలవాసననెట్లు గాలిగొంపోవునో
అటులే జీవుడు తీసికెళతాడయా
తిరిగి శరీరాన్ని ధరియించి జీవుడు
పూర్వ వాసన ఫలం పొందు తాడూ

వ॥ కాబట్టి ఈ కర్మాచరణ విషయం జ్ఞాన దృష్టి గల వారు తెలుసుకొంటారు. ఇంతేకాక

నిప్పులో సూర్యునిలో చంద్రునిలో నున్నటి
కాంతి నాదే నంచుగాంచుమయ్యా
భూమిలోపల జొచ్చి భూతాలధరియించి
ఓషధుల కాపాడుచున్నానయా
భూతాల కడుపుల్లో దూరి జఠరాగ్నినై
తిండి నాల్గు విధాల వండుచుంటి
పాపమే లేనట్టి ఫల్గుణా తెల్పితిని
చాటుమాటల తేట తెల్లముగను
అని పురుషోత్తమ ప్రాప్తియోగమును అర్జునునకు తెల్పె ॥ రాజ ॥

* * *

## 16. అధ్యాయము

## దైవాసుర సంపద్విభాగ యోగము

వ॥ ఓ కౌరవ మహీపతీ! ఇంకా కృష్ణుడు అర్జునునితో ఏమంటున్నాడంటే:
మానవులంతా సమానంగా యీ మహిని పుట్టుతారు
సుగుణము గలిగిన వారిని మాత్రమే సురలని తెలియుమయ్యా

వ॥ ఆ సుగుణా లేమిటయ్యా అంటే :

ధైర్యం సాత్విక బుద్ధి జ్ఞానం
దానం ఇంద్రియ నిగ్రహత్వము
యజ్ఞం వేదాధ్యయనం తపము
కపటం లేమి అహింసయు సత్యం
క్రోధం వదలుట శాంతం త్యాగం

పిసినిగొట్టుతనముండకుండుట
అన్ని భూతములయందున దయయు
అతి నిలకడయు మెత్తదనమును
గట్టి పట్టుదల సిగ్గు ఓర్పు
గర్వంబొందక యుండుట శౌచం
తేజం ధైర్యం ద్రోహం వదలుట
దైవాంశలో జన్మించిన వారికి తప్పక ఉంటాయి.

వ॥ ఇంకా రాక్షసులు ఎలా ఉంటారంటే :
బడాయికోర్లు పొగరుబోతులు
మంచి చెడ్డ తెలియనివారు
గొప్ప తామేయను అభిమానస్తులు
రాళ్ళనుబోలిన గుండెలవారు
తుస్సున కోపం వచ్చేవారు
పిశాచాంశలో పుట్టిన వారీ విధిగ నుందురయ్యా!

వ॥ వీరు :

దేముడు లేడని అందరితోటీ ధీటుగ పలికెదరు
లేనితప్పులను మోపి పరుల నవమానిస్తారయ్యా
బూటకాలతో తమ తమ కీర్తిని చాటుకొనెదరయ్య
ధనవంతులమని తమలో తామె తలచుతారు వారు
వారి సమానులు ధరలో లేరని పలుకుచుందురయ్యా

వ॥ ఇలాంటి వారు జననమరణ ప్రవాహంలో కొట్టుకుపోతూ ఉంటారు.
కాబట్టి :

ఎవడు శాస్త్రమును వదలి స్వేచ్ఛగా భవిని తిరుగుతాడో
వానికి సిద్ధియు సుఖము లేదని పార్థ తెలియుమయ్య
అని దైవాసుర విభేదాలను అచ్యుతుండు చెప్పె ॥ రా ॥

* * *

## 17. అధ్యాయము

# శ్రద్ధా త్రయ విభాగ యోగము

వ॥ ఓయీ! కురు రాజా ఇంకా అర్జునినుతో శ్రీకృష్ణుడు ఏమంటున్నాడయ్యా అంటే :

శాస్త్రజ్ఞానము లేకున్నను తగు శ్రద్ధయున్న యెడల
ఫలములందెదరు వారికి గలిగిన భక్తి వలన బాబూ

వ॥ ఈ శ్రద్ధగూడా సాత్వికం రాజసం తామసం అనే మూడు విధాలుగా ఉంటుంది.

పూర్వజన్మమును అనుసరించియే పుట్టునయ్య శ్రద్ధ
శ్రద్ధ తోడ దేవతల కొలుతురు సాత్విక జనులంతా

వ॥ ఇంకా రెండవ జాతివారంతా :

రాజసులూ పూజింతురు శ్రద్ధతో రాక్ష సమక్షులను

వ॥ ఇక మిగిలిన వారు :

భూతప్రేత పిశాచ సేవను చేతురు తామసులూ

వ॥ ఇంతే కాక యీ మూడు తెగల వారుభుజించె ఆహారం గూడా తేడా ఉంటుంది. అది ఎలాగంటే :

ఆయువు సత్యము బలమును ................ సై
వృద్ధి చేసెడీ తిండి నీ ................ సై
రసము గలిగిన తిండినీ ................ సై
చమురు గలిగిన తిండినీ ................ సై
బలము నిచ్చెడు తిండినీ ................ సై
సాత్వికులుపయోగింతురూ
చక్కగాను భుజియింపగా ॥ భ ॥

వ॥ ఇంకా రాజసులు ఎలాంటి ఆహారం తీసుకొంటారంటే :

కటిక చేదుగల తిండినీ ................ సై
రొడ్డు పులుపు గల తిండినీ ................ సై
ఉప్పు కసాయపు తిండినీ ................ సై
గాటు కారకపు తిండినీ ................ సై
దప్పిక గలిగే తిండినీ ................ సై
శోకము కలిగే తిండినీ ................ సై
రోగము వచ్చే తిండినీ ................ సై
నియమము లేక భుజించుటె
ప్రియమని తిందురు రాజసుల్ ॥ భ ॥

వ॥ ఇంకా తామసులు :

చల్లారినదీ చద్దియైనదీ
కుళ్లు వాసనతో గుప్పుమనెడిదీ
అపరిశుద్ధముగ నున్న తిండినీ
రసము లేనిదీ ఎంగిలియైనది
తామసులాహారముగా గొందురు తథ్యమోయి పార్థా

వ॥ ఇక సాత్వికులు చేసే తపస్సు కూడా క్రియలో భాషలో భావనలో ఇలా ఉంటుంది :

దేవ బ్రహ్మణ గురువులా ................ సై
జ్ఞానులు పూజలు చేయుట ................ సై
నిష్కాపట్యము శౌచము ................ సై
బ్రహ్మచర్యము అహింసయు ................ సై
శరీరకమగు తపమయా ................ ఇది
సాత్వికులే చేస్తారయా ॥ భ ॥

పరులకు ముదమును గూర్చుచూ ................ సై

ప్రియమగు మాటలు పల్కుచూ ................ సై
సత్యముగా మాట్లాడుటా ................ సై
వేదము వల్లెవేయుటా ................ సై
నోటితో చేసే తపమయా ................ ఇది
సాత్వికులే చేస్తారయా ॥ భ ॥

మనసు శుద్ధిగా నుండుటా ................ సై
మౌనముగా గూర్చుండుటా ................ సై
మంచి నడవడి కలుగుటా ................ సై
మనసు కట్టబడియుండుటా ................ సై
మానసికంబగు తపమయా ................ ఇది
సాత్వికులే చేస్తారయా ॥ భ ॥

వ॥ ఇంకా రాజసులు చేసే తపస్సు ఎలా ఉంటుందంటే :

పరులపొగడ్తకు గౌరవానికై పటాటోపమునకు
చేసెడు తపమురాజసంబు అది చెడ్డవారుచేయు

వ॥ ఇంకా మూడవది :

తనకూ ప్రజలకు బాధలు గూర్చే తపము తామసంబు

వ॥ ఇక దానాలలో భేదాలు చెబుతా :

దేశము కాలము పాత్రము తెలిసి తీరుతెన్ను లెరిగి
తన కుపకారం కోరక చేసే దానం సాత్వికము
తిరిగి లాభమును కోరుచు మదిలో తీరని వేదనతో
ఇచ్చే దానం రాజసంబని ఎరుగుమోయి పార్థా
తిరస్కారంతో అవమానంతో దేశకాలములను
తను యోచింపక దుష్టుల కిచ్చేదానం తామసము ॥ వి ॥

వ॥ నేను :

ఓం తత్ సత్ అను మూడు పేర్ల తోనున్నవాడ నేను
శాస్త్రోక్తము లగు యజ్ఞదానముల జపతపాదులందు
బ్రహ్మావాదులు ఓంకారంతో ప్రారంభించాలీ
ముముక్షువులు తామొనర్చు క్రతువుల మమత్వమును వీడి
తత్తని ప్రారంభించినచో అది తగినదేను పార్థా
పరబ్రహ్మకే సర్వం వదిలే భావం గలవారు
ధ్యానముచేయు వేళల సత్తనియారంభించాలీ.

వ॥ కాబట్టి :

శ్రద్ధ లేక చేసేటి దానములు జపహోమాదులనూ
అసత్కర్మ లవి ఇహపర సుఖముల నందలేరువారూ
అనుచు శ్రద్ధాత్రయమును పార్థునిగూర్చి చక్రపాణి తెల్పె ॥ రా ॥

* * *

## 18. అధ్యాయము

## మోక్ష సన్యాస యోగము

వ॥ ఓ ధృతరాష్ట్ర మహారాజా! అప్పుడు అర్జునుడు శ్రీకృష్ణునితో మహాను భావా! సన్యాసము యొక్కయు త్యాగము యొక్కయు అర్థములను వివరంగా వేరు వేరుగా తెలుపమని కోరగా శ్రీ పరమాత్మ ఏమంటున్నా డంటే :

ఫలితంగోరే ప్రతి కర్మను వదలుట త్యాగంబు ॥
ఫలితం వదలుటే త్యాగమటంచు పల్కుతారు బుధులు ॥

వ॥ కాబట్టి :

ప్రతి మానవుడు పూర్తిగ పనులు వదలియుండలేడు
పనులన్నియు చేయుచు ఫలమును వదలుటే త్యాగంబు

వ॥ కావున అహంకారాన్ని వదలి చేసిన తన ధర్మమగు పనికి ఏ దోషములేదు. నాచే కల్పింపబడ్డ నాలుగు కులాలవారు ఏయే పనులు చెయ్యాలో వారి ధర్మము లేవో చెబుతా విను :

శమము దమము విజ్ఞానము ఓర్పు శౌచము ఆస్తిక్యం
మోసము లేమి జ్ఞానం తపము భూసుర ధర్మములు

వ॥ ఇంకా క్షత్రియ ధర్మాలేమిటంటే :

ధైర్యం తేజం ఈశ్వర భావం దానం సామర్థ్యం
శూరత్వం రణమందు వెన్నకు పారకుండుటయును

వ॥ వైశ్యుల ధర్మా లేమిటంటే :

హలముతోటి పొలములు దున్నుట
పైరుల పంటలు పండించుటయు
పశువులమందలు బ్రతికించుటయు
బేరసారములు ప్రీతియొనర్చుట
వైశ్యజాతికి కుల ధర్మములై బరగునోయి పార్థా
ప్రజాసేవయే శూద్ర జాతికి పరమధర్మమయ్యా

వ॥ కాబట్టి :

ఎవరి ధర్మమున వారికి కల్గును ఎంతయు సుకృతము
కర్మలన్నియు దోషయుక్తములే గాని విడవ రాదు
సంగము వదలి మనసు జయించి జరుపుమయ్యా కర్మ

వ॥ అర్జునా నీవు క్షత్రియడవు కాబట్టి :

నీ స్వధర్మమున నడుపుమా ............ సై
రిపుసేనల దునుమాడుమా ............. సై
మనసు నాకు అర్పింపుమా............. సై

నన్నే శరణని నమ్ము మా ................ సై
అన్ని కర్మల చేయు మా ................. సై
ఫలితము నాకే వదలుచూ............. సై
ఆనందంబగు మోక్షమూ ................ సై
అపుడు నీకు వచ్చునూ ...........॥ భ ॥
నాకే పూజలు చేయుచో ................ సై
నాకు ప్రణామము చేయుచో........... సై
నాకే భక్తుడవైనచో......................... సై
నన్ను పొందెదవు నిక్కమూ............ సై
అన్ని పాపముల నుండియూ
నిన్ను విముక్తుని చేసెద ...........॥ భ ॥

ప్రతి దిన మందీ గీతా శాస్త్రము పారాయణచేయు
అసూయ లేక శ్రద్ధతో విన్నను అంటవు పాపములు.
పుణాత్ములు జను పుణ్యాలోకము పొందుతారు వారూ ॥ వి ॥

వ॥ అనే వరకు అర్జునుడు దోసిలొగ్గి :

దీపపు వెలుగున నాశనమైన తిమిరాలకు వోలె
పరమాత్మ నీదయచే మోహము పటాపంచలయ్యె
జ్ఞానము కల్గెను తల దాల్చి నీయానతినో దేవ
అనుచు బాణమును గాండీవమునకు అర్జునుండు మోపి
తలపై బరువును దింపినట్లుగా దలచి కృష్ణుజూచీ
శిరము వంచి వందనము చేసి ఇక సెలవని అడిగాడు ॥ రా ॥

వ॥ ఎచట కృష్ణుడు అర్జునుడుందురో అచట జయము నిజము.
ఐశ్వర్యంబును నీతియు స్థిరముగానే ఉంటుంది. ॥ రా ॥

*ఓం శాంతి శాంతి శాంతి*

# 13. మంగళ హారతులు

1

1. రమణి నీకిదూగొనే రత్నాల హారతి
హారతి గైకొని అష్టైశ్వర్యాములీయవే ॥ రమణి ॥

2. నిదుర కంటికీయక నిన్నునే పూజిస్తూ ॥ ని ॥
నిన్ను ప్రస్థుతి శాయ నళినాక్షి వరమీయవే ॥ నిదుర ॥ ॥ రమణి ॥

3. మహాలక్ష్మి పూజలూ మరువక నేచేతు
మహాలక్ష్మి మా మీద మరువక కృపచూడు ॥ మహా ॥ ॥ రమణి ॥

4. ఐదో తనముకూ చాలా అతివకోరితినమ్మా
ఆలస్యమిక నేలా। ఆనతీయవే తల్లీ ॥ ఐదో ॥ ॥ రమణి ॥

* * *

2

మహాలక్ష్మియని నిన్ను చాలగ పిలిచితే
లోలక్ష్మి నీకింత జాలమేలే ! పాలసముద్రుని
పట్టి పలుమారు పిలిచితే, ఆలించవే మాట
శ్రీలక్ష్మిదేవి మంగళం, మంగళం, మహాలక్ష్మి దేవి మంగళం ॥

1. అలికి పూచిన ఇల్లు చిలుక జల్లితి నేను
మెళకువతో రావే అలుక లేక ॥ అలికి ॥
కల కల మనుచును కలియుండలేకగ
మొలక నవ్వుల ముద్దు చిలుకల కొలికీ మంగళం ॥ మంగళం ॥
మహాలక్ష్మి దేవీ మంగళం మంగళం ॥

2. బంగారు పళ్లెములో మంగళహారతి ఉంచి,
పొంగుతూ ఇచ్చేనే మంగళ హారతీ ॥ బంగారు ॥
కొంగు మూట విప్పి బంగారు మోరేసి

అంగన రమణులకు అభయమొసగిన తల్లీ మంగళం ॥ మంగళం ॥
మహాలక్ష్మిదేవీ, మంగళం మంగళం ॥
వరలక్ష్మి దేవీ మంగళం, మంగళం

* * *

3

పార్వతీ నీకిదే మంగళం ! భక్త ప్రమోదినీ .....
దుర్గనీ ... నీ కిదే మంగళం ॥ పార్వతి ॥

1. ఓంకారీ పంజర విహారిణీ శంకరార్ధ శరీరిణీ ॥ ఓం ॥
ఉల్లమున నమ్మితిని సుమ్మా
చల్లని కృప జూపవమ్మా మాపై ॥ చల్లని ॥
పార్వతి నీకిదే మంగళం । భక్త ।

2. ముజ్జేగములేలునీదు ముద్దు పాదములు నాకు
ముజ్జేగము లేలు నీదు ముద్దు పాదములు నాకు
ఘన మొసంగి కావవమ్మ । ఘన ।
గజచర్మాంబరధారుని కొమ్మా ॥ పార్వతీ ॥

* * *

4

శ్రీ లలితా శివజ్యోతి సర్వకామదా ॥
శ్రీ గిరి నిలయా నిరామయా సర్వమంగళా ॥ శ్రీ ॥

1. జగముల చిరునగవున పరిపాలించే జననీ
అనయము మము కనికరమున కాపాడే జననీ ॥ జగముల ॥
మనసే నీవశమై స్మరణే జీవనమై ॥ మనసే ॥
మాయని వరమీయవే మము బ్రోవవె మంగళ నాయకి ॥ శ్రీ ॥

2. అందరి కన్నా చక్కని తల్లికి సూర్యహారతి
అందాలేలే చల్లని తల్లికి చంద్రహారతీ ॥ అందరి ॥

రవ్వల తళుకుల కళలా జ్యోతుల కర్పూర హారతీ
సకల నిగమ వినుత చరణ, శాశ్వత మంగళ హారతి
సకల నిగమ వినుత చరణ, శాశ్వత మంగళ హారతి ॥ శ్రీ ॥

* * *

5

గాయత్రి మాతకు షోడశోపచారము లీవే
మనసా। వచసా। సకలోపచారములీవే ॥ గాయత్రి ॥

1. ఆశ్రిత వత్సల కాచమనమ్మిదె, అలపంచామృతస్నానమిదే । ఆశ్రిత ।
చక్రధారిణికి చంద న్నమ్మిదె అమూల్య సర్వాభరణమ్ము లివే ॥చ॥ ॥గాయత్రి॥

2. సురపూజితకు సుపుష్మమ్ములివే, పరిమళ దివ్యధూపమిదె ॥ సుర ॥
విశ్వరూపిణికి దీ - పమిదె, నానారసయుత నైవేద్యమిదె । విశ్వ । ॥ గాయత్రి ॥

3. కరుణాకాంతకు తాంబూలమిదె, నిత్యకర్పూర నీరాజన మిదె॥ కరు ॥
మదగజగమనకు, మంత్రపుష్పమిదె, ఆశ్రిత సాష్టాంగ ప్రదక్షణమిదె ॥ మద ॥ ॥గాయత్రి॥

* * *

6

చిన్నారి కివ్వరే చేమంతు లారతి
పొన్నారి కివ్వరే పగడాల హారతి ॥ చిన్నారి ॥

1. వృషభాను నందినికి వరహాల హారతి ॥ వృష ॥
కీర్తి కుమారికి కళ్యాణ హారతి ॥ కీర్తి ॥ ॥ చిన్నారి ॥

2. రసరమ్య సింధుకు రతనాల హారతి ॥ రస ॥
రసరాసరాణికి రంగుల హారతి ॥ రస ॥ ॥ చిన్నారి ॥

3. ముద్దుల చిన్నారికి ముత్యాల హారతి ॥ ము ॥
మాకన్న తల్లికి మల్లెల హారతి ॥ మా ॥ ॥ చిన్నారి ॥

## 7

అండగా నీవు మాకు ఉండాలని, దండ నీ మెడలో వేసానమ్మా ।
కొండంత నీ ప్రేమ కావాలని, కోటి దండాలు నీకే పెడుతున్నానమ్మా ॥అండ॥

1. రాగ ద్వేషాలు మాలో, నశించాలని రత్న సింహాసనం అమరించానమ్మా ॥రాగ॥
రాజ రాజేశ్వరి రమ్యముగా ఏతెంచి । ॥ రాజ ॥
మా పూజ లందు కొని కాపాడవమ్మా ॥ మా పూజ లందు ॥॥ అండ ॥

2. పవిత్రమగు నీ పాదము మాకు ఆధారమని
పాలాభిషేకాలు చేశానమ్మా ॥ పవి ॥
పవిత్రమగు నీ నామము మా నోట పలకాలని ॥ పవి ॥
పసుపు కుంకుమలు నీకు అమరించానమ్మా ॥ పసుపు ॥ ॥ అండ ॥

3. తామసమును పోగొట్టే తరుణీ మణి నీవని
పరిమళ తాంబూలాన్ని అర్పించానమ్మా ॥ తామ ॥
నా జీవన సర్వస్వం నీకే అంకితమని ॥ నా ॥
కర్పూర నీరాజనం ఇస్తున్నానమ్మా ॥ కర్పూర ॥ ॥ అండ ॥

4. మధురముగ మా మనసును, మంత్రపుష్పము చేసి
మహేశ్వరి నీ ముందుంచి, మైమరచానమ్మా ॥ మధు ॥
ఆత్మ ప్రదక్షిణముతో ఐక్యమై పోవాలని ॥ ఆత్మ ॥
అనుక్షణం నీదీవెన అర్థిస్తున్నానమ్మా ॥ అను ॥ ॥ అండ ॥

* * *

## 8

1. శీతాద్రి శిఖరాన పగడాలు తాపించు ।
మాతల్లి లత్తుకకు నీరాజనం ॥ శీతాద్రి ॥
కెంపైన నీరాజనం భక్తి కెంపైన నీరాజనం

2. యోగీంద్ర హృదయాన మ్రోగేటి మాతల్లి

బాగైన అందెలకు నీరాజనం ॥ యోగీంద్ర ॥
బంగారు నీరాజనం, భక్తి పొంగారు నీరాజనం

3. నెలతాల్పు డెందాన వలపు వీణలు మీటు
మా తల్లి గాజులకు నీరాజనం ॥ నెలతాల్పు ॥
రాగాల నీరాజనం, భక్తి తాళాల నీరాజనం

4. మనుజాళి హృదయాన తిమిరాలు తొలగించు
మాతల్లి నవ్వులకు నీరాజనం ॥ మనుజాళి ॥
ముత్యాల నీరాజనం భక్తి నృత్యాల నీరాజనం

5. చెక్కిళ్ళ కాంతితో క్రిక్కిరిసి అలరారు
మా తల్లి ముంగురులకు నీరాజనం ॥ చెక్కి ॥
రతనాల నీరాజనం। భక్తి రతనాల నీరాజనం

6. పసిబిడ్డలను చేసి ప్రజనెల్ల పాలించు
మాతల్లి చూపులకు నీరాజనం ॥ పసి ॥
అనురాగ నీరాజనం, భక్తి కనరాగ నీరాజనం

7. దహరాన కనిపించు ఇనబింబమనిపించు
మా తల్లి కుంకుమకు నీరాజనం ॥ దహరాన ॥
నిండైన నీరాజనం భక్తి మెండైన నీరాజనం।

8. తేటపిల్లల వోలె గాలి కలనాడు
మాతల్లి కురులకు నీరాజనం ॥ తేట ॥
నీలాల నీరాజనం భక్తి భావాల నీరాజనం ॥ నీలాల ॥

9. జగదేక మోహిని సర్వేశుగేహిని
మాతల్లి రూపునకు నీరాజనం ॥ జగ ॥
నిలువెత్తు నీరాజనం, భక్తి విలువెత్తు నీరాజనం
నిలువెత్తు నీరాజనం, భక్తి విలువెత్తు నీరాజనం

* * *

## 9

మంగళ, జయమంగళా, శుభమంగళా మనరే
మంగళ ప్రదమను, మంగళంబు పాడరే దేవికి హారతీయరే ॥

1. ముత్తయిదువులంతా మురిసి మురిసి పడుచూ
ముచ్చటైన కామేశ్వరమ్మను చూడవచ్చిరమ్మా
ఆనందముతోయీ కొలువును చూడవచ్చిరమ్మా ॥ ముత్త ॥

2. కన్నుల పండుగ యీ కొలువు ఎంతో వైభోగం
చల్లని దేవత చల్లని చూపు ఎల్లవేళలా ఉండాలి
దివినుండి సురలు మంగళ మనుచు
భువికి దిగివచ్చిరమ్మా దీవించ వచ్చిరమ్మా ॥ మంగళ ॥

*  *  *

## 10

జయహారతిదెగైకొనుమా । గోకుల బాలా
జయహారతందుకొనుమా । శ్రీరాధిక లోలా । ॥ జయ ॥

1. హే వెన్న దొంగ రారా యశోదబాలకా ॥ హే ॥
హే గోపిలోల రావదేల । జాలమిదేలా ॥ జయ ॥

2. హే నీలవర్ణ జాలమేల । జాలితలోలా ॥ హే ॥
ఆ పాలకడలి శయనా। నను పాలింపవయా ॥ ఆ ॥ ॥ జయ ॥

3. శ్రీ ఇందిర హృదయారవింద భువన మోహనా
కృష్ణా । కృష్ణా ॥ కృష్ణా । కృష్ణా॥ ॥ శ్రీ ॥
జయ హారతందు కొనుమా । శ్రీరాధికలోలా ॥ జయ ॥

*  *  *

## 11

సంగిత లోలా నందుని బాలా। మంగళ హారతీ। గొనుమీ వేళ।      ॥ సంగిత॥

1. అంగనులందరూ శృంగారమ్మున
బంగరు పళ్ళెర మునుగొనిపాడ ॥ అంగను ॥      ॥ సంగిత ॥

2. దేవేంద్రుడు మహీ। శిలవర్షంబును
దేవతలవనిపై గురియగ జేసిన ॥ దేవే ॥      ॥ సంగిత ॥

3. గోవర్ధనమును గోటితో నిల్పిన
గోపాలకు లీ బాధలు మాన్పిన ॥ గోవ ॥      ॥ సంగిత ॥

4. అవనీశులలో వంచన చేసినా
వనితా రుక్మిణి పరిణయమాడినా ॥ అవ ॥      ॥ సంగిత ॥

5. సురనారద వరప్రహ్లోదార్చిత।
వరదుడవనినే నిను నేవేడితి ॥ సుర ॥      ॥ సంగిత ॥

* * *

## 12

మా చిన్ని కృష్ణునకు మధుర మీగడ వెన్న।
మాకన్న తండ్రికి మంగళహారతులు      ॥ మా ॥

1. రేపల్లె వాడలో గోపికలఇండ్లందున్।
రేపల్లెవాడలో గోపికల ఇండ్లందున్
పాలు మీగడవెన్న ఆరగించె చిన్ని కృష్ణ      ॥ మా ॥

2. పొన్న చెట్టు మీద చిన్నారి నా కృష్ణ।
పొన్న చెట్టు మీద చిన్నారి నా కృష్ణ।
వేణువూదేటి నల్లనయ్యా చిన్ని కృష్ణ।
వేణువూదేటి నల్లనయ్యా చిన్ని కృష్ణ।      ॥ మా చిన్ని ॥

* * *

## 13

పవమానసుతుడు పట్టు పాదారవిందములకు
నీ నామరూపములకు నిత్యజయమంగళం ॥ పవ ॥

1. పంకజాక్షి నెలకొన్న అంకయుగమునకు । పంక । ॥ నీ నామ ॥
2. నలినారిగేరు చిరునగవ్వుగల మోమునకు । నలి । ॥ నీ నామ ।।
3. నవముక్తాహారములు నటియుంచు ఉరమునకు । నవ ॥। నీ నామ ।।
4. ప్రహ్లాద నారదాది భక్తులుపొగడుచుండు । ప్రహ్లాద । ॥ నీ నామ ।।
5. రాజీవనయన త్యాగరాజ వినుత మైన । రాజీ । ॥ నీనామ ॥
పవమాన సుతుడు పట్టు పాదారవిందములకు
నీనామా రూపములకు నిత్యజయమంగళం ।

* * *

## 14

సత్యనారాయణ మంగళం నిత్య జయాశుభమంగళం
శ్రీమన్నారాయణా మంగళం ॥ సత్య ॥

1. భాసమాన విలాసూడనీ దాసుల పాలిటిదైవామనీ ॥ భాస ।।
దోసిలొగ్గితిని ఈశా రక్షించు ॥ సత్య ॥
2. పంచామృతాదులభిషేకములై పంచకజ్జాయము
పాయసముల్ ॥ పంచా ॥
పంచ పంచభక్షములతో పాలారగించు ॥ సత్య ॥
3. ఈక్షితిలో జనులకిష్టుడవై సాక్షి నీదువ్రతము సల్పజేసి ॥ ఈక్షితి ॥
అక్షయసిరులొసగు లక్ష్మణ పోష ॥ సత్య ॥
4. అన్నవరము నందు భక్తులకై, వేంచేసి యున్నట్టి వేల్పుదొరా ॥ అన్న ॥
కాపాడవయ్యామమ్ము కమలాపతే ॥ సత్య ॥

## 15

శంకరాయ శంకరాయ శంకరాయ మంగళం
శాంకరీ మనోహరాయ శాశ్వతాయ మంగళం ॥ శంకర ॥

1. గురుదేవ మంగళం సద్గురుదేవ మంగళం ॥ గురు ॥
గజాననాయ మంగళం। షడాననాయ మంగళం ॥ గజాన ॥ ॥ శంకర ॥

2. రాజరామ మంగళం । శ్రీవేణు కృష్ణ మంగళం ॥ రాజ ॥
సీతారామ మంగళం । శ్రీరాధేశ్యామ మంగళం ॥ సీతా ॥ ॥ శంకర ॥

3. ఆనంద మంగళం । పరమానంద మంగళం ॥ ఆనంద ॥
సదానంద మంగళం । చిదానంద మంగళం ॥ సదా ॥ ॥ శంకర ॥

# తులసి పాట

శ్రీ తులసమ్మకు పూజలు చేయగ సుందరులందరు రారండీ ।
మల్లెలు మొల్లలు మందారమ్ములు మాలతి గులాబి చామంతులతో ॥ శ్రీ ॥

1. పంచామృతములు మంచి గంధములు ధూపదీప నైవేద్యములు ॥ పంచా ॥
అంచితముగ తాంబూలాక్షింతలు నీరాంజన పుష్పజలంబులు ॥ శ్రీ ॥

2. సర్వదేవతలు సర్వతీర్థములు సర్వవేదములు కలసిన తల్లికి ॥ సర్వ॥
భక్తితోడ మన భద్రుడు కొలిచిన తులసీ లక్ష్మిని పూజించండీ ॥ శ్రీ ॥

# తులసి స్తోత్రము

పాల సముద్రం పట్టి పడతి శ్రీలక్ష్మి
చిన్ననాడే తులసి నోము నోచిందీ
నల్లని నాగళ్ళ తులసమ్మ తెచ్చీ
బృందావనం వేసి పీని ఒప్పరచీ
అష్టదళ పద్మమ్ము అతిభక్తి పెట్టీ
వెన్నులూ, ఆకులూ, ఏపైన కొమ్మలూ
వన్నెగల బంగారు వర్ణమ్ముతో
చెన్ను మీరీనట్టి శృంగార పూలతోట
అందమైన లక్ష్మి తులసమ్మ కిపుడూ
పండుటాకులు తీసి పరగమూ వేసి
అందున్న కసవ తీసివేసినా
కొండలాదీ పాపంపు రాశు లున్నట్టియో
ఉండక ఆక్షణం ఊడిపోయే
ఒక ప్రదక్షిణమ్మున ఊడు బ్రహ్మత్యలూ
ఒక ప్రదక్షిణమ్మున బాయు పాపం
ఒక ప్రదక్షిణమ్మున ఉరవ పదిదానములు
ఒక ప్రదక్షిణమ్మున యముని ఓడింతురూ
ఒక్కనాడే తులసి వనరు ఉదకం పోసి
చక్కగా శిరస్సుపై జల్లుకొన్నా
ముక్కోటి దేవతలు మునిరాజ బాంధవులు

అక్కడ దాన ఫలం అందుకొనిరి
ముత్తైదువులు కొందరు ముత్యాల ముగ్గులు
అమృతంపు దానములు తృప్తితో వడ్డించి
చిత్తమును గొన్నట్టి శ్రీ తులసి కీ
మంగళం మహాలక్ష్మి మాయ వినోదినికి మంగళం త్రైలోక్య పావనికినీ।
మంగళం మహాలక్ష్మి తులసమ్మకిపుడు మంగళహారతులితురు
మగువలంతా॥
తులసీ బృందావన సహిత లక్ష్మీనారాయణా! పాహిమాం !!

ఉపనిషత్తులు గోవులు యుక్తరీతి
పాలు పిండెడి వాడు గోపాలమౌళి
పాలు గీతామృతము దూడ ఫల్గుణుండు
పాలు గ్రోలెడు వారలు భవ్యమతులు !!

* * *

ఉపనిషత్తుల తోటలో ఉద్భవించి
సత్యమని యెడు పూలను సంతరించి
దైవ సాన్నిధ్య మనియెడు దారములతో
కూర్చి వేర్చిన మాలయే కృష్ణ గీత!!

* * *

ఉపనిషత్తుల సారము ఉడుక పోసి
కృష్ణభగవాను ముద్దుల కూతురనగ
భువికి వేంచెసె నా తల్లి పూల వల్లి
గీతమకరంద మాధుర్యగీత యనగ !!

* * *

విశ్వమోహన గాన కోవిదుడ వీవు
కూర్మి నీవూదు పిల్లన గ్రోవి నేను
సాధు జనులును భక్తులు సంతసింప
ఉచితగతి గీత నా నోట నూదుమయ్య!!

# స్ఫూర్తిదాయకులు



ఓలేటి రమణమ్మ
(అమ్మమ్మ)



ఆకుండి శకుంతల
(అమ్మ)

**శ్రీమతి ముట్లూరు లలితపద్మజ్యోతి**